REGISTERED No. 1118.

ఆంధ్ర పత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౧౯ Vol. 19

చెన్నపట్టణము 1932-వ సం॥ మే నెల 18-వ తేదీ బుధవారము
(ఆంగీరసనామసంవత్సరము వైశాఖమాస శుద్ధ త్రయోదశి)
MADRAS WEDNESDAY 18th MAY 1932.

సంచిక ౩౯ No. 39

312585

ఆంధ్ర దినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాతగూడివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆరుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆరుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే.

వారపత్రిక

సంవత్సరచందా	4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ సంచాదు పంపబడదు

సంవత్సరాదిసంచికలు

దినపత్రిక చందాదారులకు	1 0 0
వారపత్రిక ,,	1 4 0
చందాదారులు కానివారికి	2 0 0
సంచికల నంపుటకు తపాలా ఖర్చులు ప్రతి 1-కి	0 6 0

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6 0 0
అర్ధసంవత్సర చందా	3 0 0
విడిపత్రిక	0 8 0

తేలుమందు

వెల సీసా 1 కి రు 0-8-0
వి. పి. సహా 0-13-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేష బాధ గలదు. తేలుకాటువలన విషము వెత్తుటలో ప్రవేశింపదు. బాధ నరములవెంట పెద్దేరము దగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటను బండపాదునటల చేసిన, బాధ తగ్గును. ఈ గ్రావకము నవేసులు పరిశీలించిరి. ఇది మిగుల ఘాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బడబిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కాంచేయు నందు పోసిన, బాధ మాయు మనును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,
బొంబాయి మదరాసు.

మోహినీ తైలము

5 తు॥ నూనెగల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము జేయు విద్యార్థులు, ప్లీడర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహలావణ్యములకు ప్రాపుకురులను మనోహరముగ పెంచి కాపాడును. ఈ తైలమునందుగల రమణీయమగు సువాసన చెప్పనలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తలలో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసద్రవ్యములను చేర్చి తయారు చేయించి నేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసి యున్నాము. నేయేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో
బొంబయి — మదరాసు

అమృతాంజనము

అన్ని విధములగు నొప్పులకు సంజీవివంటిది

తలనొప్పుల మాన్పును. వాయువుపోట్ల బాపును. పార్శ్వపునొప్పుల బారదోలును. పోట్ల బోగొట్టును. బెణుకుల భేదించును. వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును. దురదను తొలగించును.

ఈ మందును రుద్దగానే చెమట పట్టుట వలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించును. నొప్పుల తగ్గించును. విశేషములో గూడ వాడుచున్నారు.

గొప్పగొప్పవారిచే వేలకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది

పంచభాష చీటీ చూచి కొనిన మోసము గలుగదు.

ప్రతియింట ముఖ్యముగా నుండదగినది

అమృతాంజనం డిపో
6-7, తంబుచెట్టివీధి, మద్రాసు.
లేక
109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు - బొంబాయి.
మదరాసు రాజధానికి ఏజెంట్లు:—
ష్యాం అండు కో, 6 బందరువీధి, మద్రాసు.

సురాజ్‌మల్

వారి శ్రేష్ఠతమమైన సీమకమలములు,
313 ఎస్ప్లనేడ్, మద్రాసు.
బ్రాంచి:-రాక్‌ఫోర్టుగేట్, తిరుచునాపల్లి.

లావోరు కాంట్రాక్టులో ప్రస్తావింపబడిన మా శాస్త్రియు పంచశతసూనూకరము, రూ. 21. కు, శిక్షకునకు కిట్టును. కాని తత్తుల్యముగ పని చేయు మా లఘుపంచశతసూనూకరము రూ. 5 దే!

పండిట్ ఎ. జె. సోమయాజిశాస్త్రి (A.P.) 6
రావిపాడు.అంబాజీపేట P.O. తూర్పుగోదావరి.

చంద్రానర్సరీతోటలు-సేలం జంక్షన్

3 నెల అంటుకూపిడిచెట్లు,ఇతర ఫల అంటుచెట్లు డజన్ రు 7½. నేరు స్వదేశీ తర్కారి, పూలరత్తులు 24 దినుసులు పెట్ రు 2½, 12 దినుసులు రు. 1½. Agents Wanted.
Chandra Nursery SalemJunction P.O.

లక్షోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి సీల్లచేసి పంపిన వరుస ఇతక్కయే పూజచేసి, ఫలితములు వ్రాసి మీ సీల్ల వరును కలిపి రు. 1-5-0 వి పి. పంపుదును—ఒక్కర ఫలితం నెలలవారికి రు. 1-5-0.

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, కాకినాడ.

WANTED District Organisers on 200/- to Rs. 400/- including T. A. ... agencies for the sale of Tea ... Dust, or lubricating and ... (Price and Quality exceptional competitive). Apply with ... Hindusthan Agency Ltd., 25, ... Row Lane, Calcutta.

జాతకము

జాతకనక్రము సకలంగాని జననకాల ఘడియాల లేక ఘంటలుగాని ఉత్తరము వ్రాయు కాలమునగాని మాకు పంపినచో జాతకునియొక్క సూక్ష్మము, స్వభావము, ధనము, భూమి, విద్య, సంతానము, కళత్రము, ఆయుర్దాయము, ఉద్యోగము, జీవనము, మొదలుగాగల 28 విషయములు వ్రాసి తక్కువ 2-4-0 లకు వి. పి. గా పంపెదము. క్యాలిఫ్లవర్ రిడింగులో ఒక సంవత్సరఫలము 1-4-0.

ఆకెళ్ల వేంకటశాస్త్రి,
గోపాలపురం, కొత్తపేట పోస్టు (గోదావరిజిల్లా)

కావలెను

నెలకు రు 100-15-300 మీద జిల్లా ఆర్గనైజింగ్ ఆఫీసర్లును, రు 60-8-100 మీద తాలూకా సూపర్‌వైజర్లును, రు 35-3-60 మీద ఫీల్డ్ ఆఫీస్టంట్లును కావలెను. మరియు సిబ్బంది వగైరాలు ఖర్చులుకూడ నివ్వబడును. వ్యాపారానుభవము గలిగి, వరుసగా రు 500, రు 250, రు 52-8-0 లు, సేవింగ్సుబ్యాంకు డిపాజిట్టు సెక్యూరిటీ చెల్లించగలవారు మాత్రమే, వివరములకొరకు ఆలు అడ్రాలు స్టాంపులు పంపుతూ, వ్రాసికొనవలెను.

ది సన్‌రైజ్ బ్యాంకింగ్ కో, లిమిటెడ్,
26, చామరాజపేట ఫస్టురోడ్డు, బెంగుళూరు సిటీ.

సొగసైన వెండిసామానులు

ఉమ్మిడి రామయ్య శెట్టి గురుస్వామి శెట్టి అండు కో,
25 చైనాబజారు, మద్రాసు.

ది మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ,

ఏజెంట్లు
కా. శేషగిరిరావు, ది న్యూ స్టార్ అండ్ కో, రాజమండ్రి. (తూర్పుతీరము అండు ఆంధ్రజిల్లాలు) విశ్వనాథ్ విష్ణు అండు సన్, 3/48 బందరువీధి, మద్రాసు.
మైసూరు అండుకర్నాటక.



శారదాకంపెనీ,
59 విట్టవాఫల్, మధుర.
(మధుర, రామనాథ్, తిరుచినాపల్లి అండు తిన్నెవెల్లీ) యస్. ముత్తుస్వామి అండు సన్స్,
16, సర్ మహమ్మద్ ఉస్మాన్‌రోడ్డు, త్యాగరాయనగరు, మద్రాసు.
(తంజావూరుజిల్లా)

ది భారత్ జనరల్ స్టోర్సు
మంగుళూరు. (పశ్చిమతీరము)

ది జనరల్ సప్లయర్సు సిండికేటు,
పొల్లాచి, (కోయంబుత్తూరు, సేలం.)

కేరళ చందన సబ్బు

మిక్కిలి చల్లదనమును పరిమళమును గలది
వేసవికితగినటువంటి సబ్బు యిదియే
స్వచ్ఛమైనదని పూచీ ఇవ్వబడినది
అన్ని తావులందును దొరకును 2

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, బందరు.

మా కాకినాడ బ్రాంచిలో బంగారునగల హామీపైన అప్పులు ఇచ్చుట ప్రారంభించడమైనది. వివరములు దరఖాస్తుపైన తెలుపబడును.

రావుల సుబ్బారావు, ఏజెంటు. } దోర్బల శోభనాద్రిశాస్త్రి, ఎం. ఏ., కార్యదర్శి.

హిందీ 22 కోట్లు మాట్లాడుచున్నారు

హిందీ, హిందూదేశపు వ్యాపారికభాష. హిందీ భాషప్రకటనకుసర్వోత్తమమైనభాష. హిందీ నేర్చుకున్నందులన నీకును నీదేశమునకునుగూడ మేలు గల్గును.
స్వయముగా నేర్చుకొనుట కుపయోగపడు అయిదు పుస్తకముల సంపుటము వెల రు. 1-13-6. మాత్రమే. దొరకుచోటు:హిందీప్రచార సభ, బిగ్‌స్ట్రీటు, ట్రిప్లికేను, మద్రాసు. (2)

చికిత్సకొంకు తంటాలుపడుటకంటె
వ్యాధి రాకుండ కాపాడుకొనుటే ఉత్తమముగదా

డాక్టరు జమ్మి వెంకటరమణయ్యగారి అమోఘమైన ఔషధములు శిశువులకు గలగు అన్నివిధములైన లీవర్ & స్ప్లీన్ వ్యాధులను (కడుపులో బల్ల) రానీయకుండుటకును, చికిత్సచేయుటకును ప్రత్యేకౌషధము. ప్రముఖులను వైద్యులచే పరీక్షింపబడినది.

స్వయముగాగాని, పోస్టు లేక తంతిమూలమునగాని కనుగొనుడు.

బ్రాంచిఆఫీసు&డిస్పెన్సరీ:వ్యాసకుటీరము, విజయనగరంసిటీ, బి ఎన్ రైల్వే

వలయువారు:—డాక్టర్ జమ్మి వెంకటరమణయ్య
Regd, Trade Mark లీవర్ & స్ప్లీన్ స్పెషలిస్టు, నెం. 8 కాలైపీథి., మైలాపూరు, మద్రాసు

పేనుతీత మందుమాకరవము

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, కుక్కనట్టవు, నరములబలహీనత, చిరకాలపు తెల్లనుమము నుఖవ్యాధులు జీర్ణించుటచే కలుగు మూత్రాశయ వ్యాధులు మొదలగు మేహరోగముల నివారణచేయు రాజౌషధము.తులం 20-0-0 228 ఔషధములు గలవు. కేటలాగు ఉచితము.
వెంకటేశ్వర ఆయుర్వేదనిలయము, చింతలూరు-ఆలమూరుపోస్టు, తూర్పుగోదావ.

ట్వర్లింగ్స్ గొప్పతరగతి ఔషధోత్పత్తులు

కుందా పండ్లపేస్టు: హైందవ పండ్లపేస్టులలో అమిత్రశ్రేష్ఠ మైనది. నోటి దుర్గంధమును పోగొట్టును. చక్కనివాసన గల్గి యుండును. దంతములకు క్రొత్తబలము నిచ్చి అఱుగుదలను జబ్బును ఆపుజేయును.

మకరధ్వజ బిళ్లలు: (బంగారుతో తయారైన):— ఆయుర్వేదిక్ డాక్టరులు శరీరమందు గొప్పమార్పులు కలుగజేయుట కుపయోగించెడి "టానిక్". ఇది ధాతురోగములకును, ఊపిరితిత్తులు, గుండె, కడుపు, మూత్రపిండము మొదలగువానియందు కలుగు రోగములన్నిటికిని గొప్పగా పనిజేయును. దంభోగా సక్తిని మనుజుడ కర్మృతముగా కల్గించును.

లాక్టోస్లాక్సు బిళ్లలు: విరేచనబద్ధమైనయెడల నుఖవిరేచనసాధనముకంటె యెంతయు శ్రేష్ఠమైనది. కడుపు నొక్కదు, వికారపెట్టదు.

కాఫిన్-ఏస్పిరిన్ బిళ్లలు: నొప్పులను సులభముగ బోగొట్టును. దీనికి పాలిజ్వరాది జ్వరముల హాశముచేయు గుణములు మిక్కుటముగా గలవు. కాఫీకు చురుకుపుట్టించుగుణము మిక్కుటమై యున్నది. గుండెకు దీనివలన నెట్టిప్రమాదమును లేదు.

ఉత్తరసర్కారులకు సోల్ ఏజెంటు:—పి. నరసింగరావు. బి.ఏ.,బి.ఎల్., కాకినాడ.
Sterling Pharmaceutical Products Co., 72/2, Sambhunath Pandit St., Calcutta.

కంఠాలు, పచ్చలు, వజ్రాలతో పొదిగిన నగలకు

శ్రీలక్ష్మీ జ్యూయెలరీ కంపెనీ

ఎన్నెని, లక్ష్మీనారాయణచౌదరి 1
ప్రొప్రైటరు, విజయవాడ.

మహాసూర్యావర్తి 3

ప్రతివారికిని అవసరమైనది.తిలతిరుగుట,నోట నీరూరుట, కాళ్లుచేతుల మంటలు, నోటిపూత, గుండెలలో మంట, మొదలగుపైత్యవికారములకు వజ్రాయుధము. రు 1 కి రు 5/-

ఆర్షరసాయనశాల, ముక్త్యాల (కృష్ణా జిల్లా)

ప్రతాపకస్తూరిమాత్రలు

మిక్కిలి ఘాటును పరిమళము గలవి. అజీర్ణము, వాయువు, జలుబు, దగ్గు, జ్వరము మొదలగువాటికి మంచివి. 800 మా సీసా 1 కి రు. 0—4—0. డజన్ సీసాలు రు. 2—8—0. పోస్టేజి వేఱు.
పి.సి.ఏ. అండు కో., ఆయుర్వేదసమాజం,
పెరిగే సి—నెల్లూరుజిల్లా. 6

ఫోటో క్యామరా

ఈ ఫోటో క్యామరాలు సీమలో తయారుచేయబడినవి



ఈ క్యామరాలో ఒకరి సహాయము లేక ఎంత మందికైనను ఫోటోలు తీయవచ్చును. కావలసిన వారికి ఫోటోతీసి ద్రవ్యము సంపాదింపవచ్చును. పోస్టుకార్డు సయిజులో ఫోటోలను ఎత్తవచ్చును. ఫోటో యెత్తుటకు నీరు కొనవలసిన అక్కరలేదు. క్యామరాతోనే, ఫోటో ఎత్తవలసిన క్రమము పంపబడును. ఈ క్యామరాను తీయువారికి మూడు సంవత్సరాల గ్యారంటీ గల ఒక టైంపీస్ ఇనాముగా యివ్వబడును. క్రయము 1-కి రూ. 4-8-0.

THE CITY MART,
168, China Bazaar, Madras.

లోకప్రసిద్ధి పొందిన

మదరాసు ముక్కుపొడి

గాటు కమ్మదనం సువాసన అన్నిటిలో ఈడుకానిది.
ధర నెం 1. పిల్ 1-కి 4-0-0
నెం2. 8-4-0. (120 తులములు)
ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి
బాటిల్సు డజన్ 1-కి 2-4-0 } రైలుచార్జి
34 తులం టిన్ను 1-కి 1-12-0 } పోస్టేజి
విలాసము:— ప్రత్యేకము.
పి. వి. రాజు కో, అండ్ కో,
44, గోవిందప్పనాయక్కన్ వీధి, మద్రాసు.

దోమలను చంపును ఈగలను సంహరించును చేపలను హతమొనర్చును



కాని దుర్గంధమును పుట్టించదు.

దాని రెట్టింపుబలము

Flyosan

REGISTERED TRADE MARK

ప్రతినిధులు:—ముల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా), లిమిటెడ్. 8030

నీవు ఉపయోగించిన సబ్బు దేనితో తయారైనదో

తెలిసికొనుము . . .

20,000 మంది పైగా విలాస పురుష శ్రేష్ఠులు, ముఖసౌందర్యమునకు పామ్‌ఆలివ్ సబ్బునే ఉపయోగించ మందురు. ఎందుచేత ననగా, పామ్‌ఆలివ్ సబ్బు "ఆలివ్ అండ్ పామ్" నూనెలతో తయారుగా బడ్డది. ఎవ్విధమైన జంతువుల క్రొవ్వును దీనియందు కలియలేదు.

శృంగారమునకు దీని వాడుడు

ఉదయము రాత్రి 2 నిమిషములసేపు ఈ పామ్‌ఆలివ్ సబ్బుతో, మీగడవంటి నురుగును తీసి, దానితో మెల్లగా ముఖమును, కంఠమును రుద్ది నీళ్లనుజల్లి పూర్తిగా కడుగవలెను. తరువాత మెల్లగా, తుడుచుకొనవలెను. అప్పుడు ముఖము, తేటగాను, ప్రకాశముగాను, చక్కగానుండి యౌవనత్వము వహించును.

నీవు కొను పామ్‌ఆలివ్ సబ్బునకు నల్లని వారును, ఆకుపచ్చని రేపరు, ఎఱుపు రంగు సీలు, ఉన్నటులు చూచుకొనవలెను. మఱియు దానిమీద బంగారు అక్షరములతో 'పామ్‌ఆలివ్' అన్నమాటయున్నటుల కనిపెట్టవలెను.

పామ్ ఆలివ్ సబ్బువలన గదా సాపుఅయినట్టిదీ, చక్కనైనట్టియు ముఖవర్చస్సు గల్గుచున్నది. నిజముగా దానికంతటి మహిమ గలదు.

* * *

పామ్ ఆలివ్ సోపు పూర్తిగా యంత్రములవలననే తయారుకాబడ్డది. మీరు రేపరును చింపువరకు మానవహస్తములతో తాకబడలేదు.

పాఠశాలకుపోయెడి కన్యవర్చస్సును కాపాడును.

పామాలీవు యుత్పత్తులు యు. యస్. ఏ లో చేయబడినది.

ఓరికల్

అమూల్యమగు సహజమైన మెత్తని సెంద్రుకలు నరయుటను మాన్పి మామూలు రంగులోనికి మార్పగలిగిన నవీనమార్గము. అన్నిమందులషాపులలోను, స్టోర్సులందును దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

ఇంటర్ నేషనల్ ప్రొడ్యూసు కంపెనీ,
15, పాంథియన్ రోడ్డు, ఎగ్మూరు, మద్రాసు.

స్వదేశీ బట్టలవర్తకము

మధుర శ్రీ మీనాక్షిమిల్లు, మహాలక్ష్మిమిల్లు అందు హార్విమిల్లులలో సెం 20 మొదలు సెం 60 రు వరకు తయారయిన నూలువల్ల చేతిమగ్గములపై పలువిధములైన పూలు, తీగఅంచులున్ను సదరు సెం కారునూలులో అత్తకోడలంచు రుద్రాక్షపేట్లు అంచులతో పచ్చ, కెంపు, బ్లు సెం 64 రు డయిమన్ పట్టు పెట్టి తయారయిన ఇం 44, 46, 48, 50, 52 వెడల్పుగల 2,2½ గజం కోరా అందు చలవచేసిన కండువాలున్ను గ ర½, 6,7,8,9 కోరా అందు చలవచేసిన చీరలున్ను పలువిధములైన లైటుకలర్ చీరలున్ను గజం 4,5,6,7,8 తయారయిన కోరాచాపులు చలవచేసిన చాపులున్ను ఉన్నవి. సదరురకం పెండిజరీ నూలతుజల్తారు వేసిన 2,2½ గజ॥ కోరా అందు చలవచేవ కండువాలున్ను సదరురకం 6,7,8,9 కోరా అందు చలవ అందు లైట్‌కలర్ చీరలున్ను తయారుఅవుచున్నది. కావలసిన వారు ఆర్డరువ్రాయించిన వెంటనే వి.పి.ద్వార పంపబడును. ఇతరసంగతులకు వ్రాయించిన, వెంటనే జవాబు వ్రాయబడును.

సోమలింగా బా. కృష్ణస్వామిఅయ్యర్ అండు కంపెని.
నెం. 20 రు తూర్పువెలివీథి, మధుర., S. I. R.

వైణికశిఖామణి ములుగు శివానందశాస్త్రి గారు

జననము-విద్యాభ్యాసము

వీరు హేవిళంబి నామసంవత్సర మాఘ శు 9 సోమవారమునాడుజన్మించిరి. తండ్రి నందనామాధ్యులవారు. సోదరులు దక్షిణామూర్తి, విద్వాన్ చంద్రమౌళిశాస్త్రిగారు. వీరి పదియవయేట దండ్రిగారును నందనామాధ్యుల వారియొద్ద సంగీతము నేర్చిరి. ద్వితీయ సోదరులను విద్వాన్ చంద్రమౌళిశాస్త్రులవారి దగ్గఱ కవిత్వమును, వీరి పినతండ్రి గారను శ్రీపులిపాక మహానందిశాస్త్రుల వారియొద్ద సంస్కృతమును, నభ్యసించిరి.

గ్రంథరచనము

వీరప్పడపుడు పద్మముల నల్లుటయేగాక కమల యను నవలా రాజమును గూడ రచియించిరి. ఆయ్యది తెనాలియందలి సుబోధినీ గ్రంథమాల యందు ప్రకటింపబడినది.

సమ్మానములు

1921 వ సంవత్సరము జనవరినెల యొకటవ తేదీని నికింద్రాబాదులోని యిండియన్ బాయిస్కౌటు మేజస్ట్రీటుగారు వీరి వీణాగానమును విని 'వీణాధర' బిరుదమొసంగి బంగారు పతకమును నూటపదారు రూప్యములను నిచ్చి సత్కరించిరి. 1921 వ సంవత్సరము అక్టోబరు నెలలో మైసూరునకు బోయి తదాస్థాన విద్వాంసులగు శ్రీ వీణ శేషన్నగారియొద్ద వీణాగాన మభివృద్ధి గావించి లలితమును హృద్యమును నగు ప్రజ్ఞను బడసి యిప్పటి వీణాగాన యశోవిశాలురలో నొకరుగ ప్రసిద్ధి వడయుచున్నారు. ఉర్లామునందు శైవమహాసభ జరిగినపుడు వీరి వీణాగానమును విని తత్సంస్థానాధీశులు ఏబది రూప్యము లిచ్చి బహూకరించిరి. వీరి పదేనవయేట దిరువాంకూరు సంస్థానమునకు బోయి మహాశివరాత్రినాడు దర్బారున వీణాగానము వినిపించి శ్రీ మహారాజులం గారిచే బహూకరింపబడిరి. వరంగల్లునందు శ్రీ శ కరాధ్యులవారు చనిపోయిన సందర్భమున శ్రీ రామలింగేశ్వరాలయమున సరసకవితాధిపతులు నగు ముదిగొండ రామలింగశాస్త్రులవారి యధ్యక్షతను జరిగిన సానుభూతి సభయందు శ్రీ శంకరారాధ్యులవారి జీవిత రహస్యములను బద్యరూపమున వెలిబుచ్చి వీణాగాన మొనర్చి నందులకు వీరికి 'బాలకవి' యను బిరుదమును సభవారు గ్రహించి గౌరవించిరి. 1924 వ సంవత్సరమునను 1925-వ సంవత్సరమునను హైదరాబాదునందు శ్రీ విరూపాక్షస్వాములవారి యొద్ద చాతుర్మాస్యసందర్భమున వీరు తమ వీణాగానప్రాశస్త్యమును లూపి యందు నమకచమకములను స్ఫుటముగ బలికింపగా శ్రీ విరూపాక్షస్వాములవారు సంతసించి నూటపదారు రూప్యములను దుశ్శాలువను నొసంగి సమ్మానించిరి.

1926 వ సంవత్సరము ఫిబ్రవరినెల 7 వ తేదీని ఒంగోలునందు జరిగిన గుంటూరు మండల సంగీత పరిషత్తునకు సారథ్యము వహించి చక్కని యుపన్యాస మొసంగిరి చెన్నపురియందు జరిగిన యఖిల భారత గానసభయందు కర్ణాటక హిందూస్థాన సంగీత సమ్మేళన మను నుపన్యాస మొసంగి సభ్యుల మె ప్పొందిరి. 1928 వ సంవత్సరమున శ్రీ శ్రీ దర్భాంగమహారాజులంగారు బెజవాడకు విచ్చేసినపుడు వారి యనుమతిని వారి సమక్షమున లలితమును హృద్యమును నగు వీణాగానామృతమును దన్విదీఅ గ్రోలింపగా గడు నలరి శాలువయు నూటపదారు రూప్యములను నొసంగి సత్కరించుటయు కాక తమ దర్బారునకు గూడ రావలసినదని యాహ్వానించిరి. 1929 వ సంవత్సరమున దేవరకోట ఎస్టేటు జమీందారు శివరామ్ ప్రసాద్ బహద్దరువారి పట్టాభిషేక మహోత్సవ సందర్భమున వీరి గానామృతమును గ్రోలి సంతసించి నూటపదారు రూప్యములను వలలేని వస్త్రములను నొసంగి సమ్మానించిరి.

"వైణికశిఖామణి" బిరుదము

1929వ సంవత్సరము మేనెల 29, 30 తేదులందు విజయనగరమున జరిగిన ప్రథమాంధ్ర సంగీతపరిషద్వార్షిక సభయందు వీరికి వీణాగానమునం గల ప్రజ్ఞాప్రాశస్త్యములకు సభ్యులచ్చెరువంది "వైణికశిఖామణి" బిరుద మొసంగి యాంధ్ర రాష్ట్రమునం గల వీణాగాన యశోవిశాలురలో నగ్రగణ్యులని యుగ్గడించిరి. ఇవ్వార్త తెనాలి వాసులు విని గోవిందరాయ నాట్యమండలి యందు శ్రీ ములుకుట్ల వేంకటకృష్ణశాస్త్రులవారి యధ్యక్షతను సభ గావించి పురజనుల పక్షమున శ్రీ పిల్లలమర్రి ఆంజనేయులు బి. ఏ. గారిచే సన్మానపత్రము నొసగి వీరిని గౌరవించిరి.

ఏలూరులో విద్వత్ప్రభువతంసులగు శ్రీరాజామంత్రిప్రెగడ భుజంగరాయ బహద్దరువారి యింట జరగిన వివాహ సందర్భమున వీరి వీణాగానము నాలకించి బహూకరించిరి. ఆ సమయమునను శ్రీ మెాతే నరసింహరాయ, కృష్ణరాయ జమీందారులు వీరివీణాగానప్రాశస్త్యమును విని పిలిపించి తద్గానామృతమును గ్రోలి బహూకరించిరి. ఇది కాక కాకినాడ, గుంటూరు, చెన్నపట్టణము, విశాఖపట్టణము, బాపట్ల, మచిలీపట్టణము, బెజవాడలోనగు ప్రదేశముల వీరు తమ ప్రజ్ఞను జూపి మెప్పువడసిరి. వీరికి బరమేశ్వరు డితోధికాయురారోగ్యైశ్వర్యంబుల నొసంగి సర్వకాలము మనుచుగాక!

కో. వేం. శర్మ.

కవిశేఖర బ్ర॥ శ్రీ॥ వడ్డాది సుబ్బారాయఁడుగారు

జననము-విద్యాభ్యాసము

వీరు 1854-వ సంవత్సరము జూలయినెల 30 వ తేదికి పరియగు నానందనామ సంవత్సర శ్రావణ శు 5 ఆదివారమునాడు ఇప్పటినగరము తాలూకాలో నేలేశ్వర పాశర్లపూడి లంకయనెడి గ్రామంబున జన్మించిరి. 6 వేల నియోగివంశ్యులు. హరితసగోత్రులు. తండ్రిగారు సూరపరాజుగారు. తల్లి లక్ష్మీనరసాంబగారు. ఆదంపతుల కీకవిరత్నజుడు జ్యేష్ఠపుత్రుండు. 1865 వ సంవత్సరమున దల్లిగారును 1861 వ సంవత్సరమున దండ్రిగారును జనిపోయిరి. నాటినుండియు దొడ్డనుసేబ జమీందారిణీవారగు శ్రీ వాడలేవు రంగనాయకమ్మగారి యవ్యాజకరుణాకటాక్షమున విద్యాబుద్ధుల నేరిచి ప్రసిద్ధివడసిరి. వీరి గురువు తములు శ్రీభాగవతుల వాసుదేవ దీక్షితులవారు. వీరికి జిన్నవాటనె వివాహము జరిగినది.

ఉద్యోగము

పందొమ్మిదవయేట ననగా భావసంవత్సరమున రాణ్మహేంద్రవర కళాశాలయం దుపాధ్యాయులుగా బ్రవేశించిరి. బాల్య ప్రభృతి దైవభక్తి మెండగుట వీరు భాగవతాద్యుద్గ్రంథపఠనమున గడనమల్ల నేర్చిరి. తమ యౌవనావస్థయందు గొప్ప వర్తకులయి రూపకముల ప్రదర్శించుటయం దుత్సాహమును జూపుచుండిరి.

గ్రంథరచనము

1 వేణీసంహారము 2 శాకుంతల 3 విక్రమోర్వశీయము 4 ప్రబోధచంద్రోదయము 5 చండకౌశికము 6 మల్లికామారుత ప్రకరణము 7 భామినీ విలాసము 8 మేఘసందేశము 9 సూర్యశతకము 10 నందనందన శతకము 11 భక్తచింతామణి 12 అపదుద్ధారక శతకము 13 సూక్తిరత్నప్రకాశము 14 సతీస్మృతి 15 సుతస్మృతి 16 సుమనోమనోజ్ఞము 17 చామాక్తి ముక్తావళి లోననవని వీరి గ్రంథములలో తెక్కలు విద్వాన్మన్నన ప్రాప్తవిద్యాపరీక్షలకును బట్టపరీక్షా ద్యుత్తమ పరీక్షలకును బఠనీయగ్రంథములయి యాంధ్రప్రాంతీయమున వన్నెయు వాసియు గాంచినవి. అందును వేణీసంహార మను రూపకమును భక్తచింతామణియు నాంధ్రదేశీయుల హస్తపల్లవములందు నడయాడుచున్న వనుటయం దతిశయోక్తి యేమాత్రమును లేదు. ఇక్కవిరత్నులు విద్యార్థిగణమునకు సుబోధనమునట్లు బోధించుటయందు అసమానుండను గీర్తివడసిరి.

"కవిశేఖర" బిరుదము

విజయనగరమున 1929-వ సంవత్సరము మే నెల 29, 30 తేదులందు మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ॥ తాతా సుబ్బరాయ శాస్త్రులవారి యధ్యక్షతను జరిగిన పదియవ యాంధ్రసారస్వత పరిషద్వార్షిక సభయందు వీరి సరసకవితాధిపతనను బాండితీవయిభవమును గమనించి పారమదులు. కవిశేఖర బిరుదమొసంగి వీరి సత్యధికముగ బ్రశంసించిరి.

విద్యాప్రదానము

వీరి శిష్యులిప్పు డనేకులు పదవియందును గీర్తియందును వన్నెకెక్కి కుండితకవి బిరుదాంకితులయి వాసిగాంచి యలరారుచున్నారు. జరాభారవివశులయి యున్న ఈ తరుణమునగూడ మండమాలను దెలిగించియు, భారతిలోనగు పత్రికామతల్లులకు వ్యాసముల బద్యముల వ్రాసియు, నాంధ్రభాషకు సెనలేని సేవచేయుచునే యున్నారు. జగన్నియంతయు సర్వశక్తిమంతుడును నగు పరమాత్మ వీరికితోధికాయురారోగ్యైశ్వర్యంబుల నొసంగి చాలకాలము మనుచుగాక యని కోరుచున్నారము.

కో. వేం. శర్మ.

"ROHTAS CEMENT"

SONE VALLEY PORTLAND CEMENT CO. LTD. ROHTAS BRAND JAPLA E.I.R.

"రొహొటాసు" మార్కు సిమెంటు మూటలు ఉపయోగించి చూడుడు. ఈ సిమెంటు గట్టితనములోను, నాణ్యములోను, ఇంగ్లండునుండి వీపాలతో వచ్చుచున్న మంచిరకం సిమెంటుతో సమానముగా నుండును. వేగనువరకు పూర్తిగా కొనువారికి మిక్కిలి చవుకగా ఇవ్వబడును.

Apply to Sub-Agents:—
CHITTOORY RANGIAH,
Cocanada,
or Sripada Narasimham Bros.,
Cocanapa.

శుక్లబందు

ఎంత దుర్బలమైన వీర్యమునైనను గట్టిపరచి ఒకగంటలోనే అద్భుతమైన ప్రభావము చూపును. శుక్లస్రవమును కట్టుటలో పేరుపొంది, స్త్రీ పురుషులకు నిరతిశయప్రేమను కలిగించుటకు దీనిని మించిన ఔషధములేదు. 25 మా. 2-8-0 కట్లాను ఉచితము.

త్రిపురసుందరీ వైద్యశాల, నరసింహేంద్రవాడ-రామచంద్రపురం పోస్టు, గోదావరిజిల్లా.

బ్రహ్మాండపురాణము

(4)

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరు లొక్కతీరునియు ముగ్గురును సమానశక్తి గలిగి వేరువేరు పనులం చేయుచుందురనియు యీగ్రంథములో పలుచోట్ల బోధింపబడుచున్నను, శివుడు లింగముగా అవతరించినపుడు బ్రహ్మ విష్ణువులం జేయి సంవత్సరములు దాని తుది మొదళ్లను తెలిసికొనుటకు పోయి తుదకు తెలిసికొనజాలక వేసారి యొప్పటి చోటికి వచ్చి శివుని ప్రార్థించవలసి వచ్చినదట. ఇట్లే ఒకరినొకరిని తెలిసికొనజాలక మాయలో పడుచుండినట్లు యీ పురాణములో కనుపడుచున్నది. దీనిని సమర్థించుటెట్లు? నాకెంతయూ తోచుట బోధపడలేదు. యుగధర్మములను వివరించుటలో యీప్రపంచములోని మానవులు క్రమక్రమముగా అన్నివిధములను చెడిపోయి జరిగిపోయిన యుగములే ఒకదానికంటె ఒకటి మంచిదని గ్రంథకర్త వర్ణించెను ఇదియంతయు ప్రకృతి పరిణామమునకు విరుద్ధము మన పూర్వచరిత్రలను ప్రత్యక్ష ప్రమాణముగ తీసికొన్నయెడల మానవుడు మెత్తముమీద అనేక విషయిక జ్ఞానములో యెక్కువడభివృద్ధి నొందెను. గాని వెనుకబడలేదు. దుర్మార్గముకూడ నూతనమార్గముల పెచ్చుపెరిగియుండవచ్చును. కాని సన్మార్గముకూడ దానితో పెరిగి దానిని అనేకవిధములగ అడ్డుపెట్టుటకు వివిధమార్గముల నన్వేషించుచునే యున్నది. పూర్వపు మత కట్టుబాటులు పడలుట మాత్రము నిశ్చయముగ సంభవించుచున్నది. భౌతికశాస్త్రము లన్నిటిలో మన తాతలజ్ఞానముతో పోల్చుట మనము తృప్తినొందజాలమో ఆలాగుననే వారి మతసాంప్రదాయములతో మనమెట్లు యేల తృప్తినొందుదుము? వీనిలోమాత్రము వికాసము బయలుదేరకుండునా? కాబట్టి ప్రపంచము చెడిపోవుచున్నదని యీ మతాచార్యుల యూహ కెట్టి విలువ నీయనక్కరలేదు. వీరికి ఎంత పూర్వపు మతసాంప్రదాయమైతే ప్రాత చింతకాయ పచ్చడివలె అంత ఉత్కృష్టమైనది. నవీనమైన దేదియు వీరికి రుచించదు. భవిష్యత్కాలములో యింకను ఈ ప్రపంచస్థితి మరియు అధ్వాన్నమగునట! పూర్వ మొకకాలమందు తిండి, బట్ట, గృహములేక ఒకరినొకరు పీకుకొనితినుచు తిరుగుచుండు అడవిజాతులనుండియే ప్రకృతిలోని యనేకరహస్యములను గ్రహించి, సారస్వత శాస్త్ర కళాభివృద్ధిని పెంపుచేసికొన్న యాధునిక మానవులు బయలుదేరెనని, మన మతశాస్త్రములు, ఈ పురాణగ్రంథకర్తలు నమ్ముదురు. వీరు పరిణామశాస్త్రము బొత్తిగా యెఱగరు. ప్రకృతిపరిణామములో యెల్లపుడు నూతనసమస్యలు అన్నియు ద్యుములలోను బయలుదేరుచునే యుండునని యు, నానినిపరిష్కరించుటకు మానవుడు సదా ప్రయత్నము చేయవలసియుండు ననియు, వీరికి తోచదు. వీరు పూర్వపుస్మశానవాటికలలో నుంటూ, అభూతకల్పనలతో నిండిన మతములతో ప్రొద్దుపుచ్చుకొనవలసినవారే. ఈపురాణములలో, ప్రతికథకు చివరను దీనిని చదివినవారును విన్నవారును సకలైశ్వర్యవంతులై యిహలోకములో నుంటూ జీవితాంతమున పరలోకములో పుణ్యమూర్తులై యుందురని వ్రాయబడుచుండును.

వేమడనురాజు దుర్మార్గుడగుటచేత మునులు, అతనిని చంపి, అతని దక్షిణహస్తమును మథింపపృథుచక్రవర్తి పుట్టెనట! ఈచక్రవర్తికి భయపడి భూదేవి పారిపోవుచుండగా దానిని పట్టుకొని దానిప్రార్థన నంగీకరించి, దానిని గోవుగా చేసి పస్యపయస్సును పిండి దానిమూలమున యీ చరాచరసృష్టిని నిలపినాడట! కాబట్టి అంతకు పూర్వములేని పస్యజాలములు, ధేనురక్షణ; కృషికర్మము, వణిక్పథము, వైవస్వతమన్వంతరమున వెలసినవట! చంద్రుడు అయాయుసు దూడయైనాడట! అప్పుడు ప్రజ లాగోపుహాలను త్రాగి సుఖించిరట! ఇట్లే యింద్రుని దూడగచేసి యముడు పితికెనట! తిక్కునిదూడగచేసి వానికి పితికెనట! ఇట్టి పిచ్చికథలను తిరిగి నేను వ్రాయుటకు నాకే సిగ్గగుచున్నది.

బ్రహ్మ పూర్వమన్వంతరములయం దుండిన సప్తర్షులనే వైవస్వతమన్వంతరంబునకూడ పుట్టించెనట! పూర్వము శంకరుడు వీరిని శపించుటచేత వీరు భూమిమీద తిరిగి పుట్టవలసివచ్చెనట! అప్పుడు బ్రహ్మ తానొకయజ్ఞముచేసి దానినిచూచుటకు అమరాంగనలు మొదలగువారు రాగా వారిని చూడగానే అతనికుక్రము జారెనట! దానిని మంత్రములతో అగ్నిహోత్రములోవేల్చగా మొట్ట మొదట భృగువుపుట్టెనట! శివుడు తనకు పిల్లలు లేరని ప్రాధేయపడగా బ్రహ్మగారు అతనిని ఆయనకు దత్తుగాయిచ్చివేసెనట! అంగీరసుడు పుట్టగా అగ్నిదేవుడు ప్రార్థించి అతనిని తన పుత్రునిగా యేర్పరుచుకొన్నాడట! ఈ విధముగానే తక్కిన బ్రహ్మలుదయించిరట! ఈబ్రహ్మలవలన పితరులు, దేవగణములు, వాలఖిల్యులు, ఆశ్వినీదేవతలు మొదలగువారు పుట్టిరట! కొందఱు రాజులు, వైవారి చెవులనుండియు, చంద్రుడల కుడుల్లనుండియు, స్వేదమలములనుండియు పుట్టిరట! అయనములు, ఋతువులు, పక్షములు, అహోరాత్రములు, పిత్తము, జ్యోతిస్సు మొదలగునవి ఉదయించెనట! ఈ సృష్టికథలకు ఆద్యంతములే లేవు. వీనిని చదివినయెడల "ఆయుష్మంతులును పుణ్యశీలురును, శాశ్వతసుఖవంతులును" అగుదురో కారో గాని, యిప్పుడు పిచ్చివారై పోవుట కెట్టి సందేహమును లేదు.

ఈ గ్రంథములో పితృపూజను గురించియు, పరశురామావతారకథను గురించియు, అనేకచిత్రవిచిత్రములగ వ్రాయబడియున్నది. పరశురామునికి, చాలాకాలము తరువాత అవతరించిన కృష్ణుడు శివుని ఆజ్ఞచేత, పరశురాముని కనుపడెను. దేవుని యవతారమే యని యొంచబడు పరశురాముడప్పుడు శివుని, కృష్ణుని ప్రార్థించెనట! కృష్ణుడు, తాను ముందు శ్రీరామావతార మెత్తి యవతరించువరకు తనయంశసంకలితుడవై యొప్పుచుండుమని, పరశురాముని దీవించెనట! రాధయు కృష్ణుడును పరశురాముడు గణేశుని దంతభగ్నము చేసినాడని, అతని తల్లియగు పార్వతి దుఃఖించుచుండగా ఆమెను ఊరడించిరట! అట్లు వారు భక్తయుల బోధనల కూరడిల్లి ఆమె పరశురాముని కొగలించుకొని, అతని కనేకవరములు నొసగెనట! రాధ గణేశుని కొగలించుకొని అతనిబాధ మాన్పెనట!

ఇంక నొక్కకథను వ్రాసి, యీగ్రంథవిమర్శను ముగించుచున్నాను. బృహస్పతి, జ్ఞానియైన ఒక గొప్పఋషి యైనను, గర్భిణిగా నున్న తన యన్న భార్యను, ఆమెకుడుపని యెంతవలదన్నను, బలాత్కారముగ తనశుక్రమును ఆమె గర్భములో ప్రవేశపెట్టి, అదిరకుండ కడుపులోనున్న శిశువు దానిని వారించ ప్రయత్నించినందుకు ఆశిశువును కూడ తమోదీర్ఘమసమని శపించినాడట. తనకు పుట్టిన పుత్రుడు బృహస్పతీర్తి యను వానితో కలసి, తన యన్న దగ్గరనే తాను కూడకుండెనట! ఇట్లుండగా, వారందిరు పెంచుచున్న సారభేయమును వృషభము అయావాస్యాప్రయుక్త కర్మంబు కొఱకు పరదేశియించిన దర్భలయందు తియసుచుండగా దీర్ఘతముడు దానికొమ్ములను పట్టుకొని వదలకుండెను ఆ వృషభము తాను చేసినపాపము కాదనియు తన జాతిస్వభావమే యనియు యితరుల యాస్తిని తాను అనుభవించినను దానిరలవ తన కెట్టి పాతకము లేదనియు చెప్పగా దానిని విడచి ఆ గోధర్మంబునే తాను ఆవలంబించి తన సోదరుని భార్యను సంభోగమునకు రమ్మని బలవంత పెట్టెనట! అప్పుడామె యార్పులు విని, శబ్దవంతుడను ఋషి ఆ దీర్ఘతముని పృథుడవై గ్రుడ్డివాడవగుమని శపించి, గంగలో త్రోసివేసెనట! అచ్చట నాచుతో కొట్టుకొని పోవుచు, బ్రహ్మను ప్రార్థించుచుండగా బలిచక్రవర్తి అతనిని రక్షించి తన భార్యను అతనికి ఇచ్చి చెప్పి, కొడుకులను సంపాదించుకొన్నాడట! తరువాత వెనుకచెప్పబడిన పొరభేయమును వృషభము, పూనికతో తనధర్మార్థము నీయతనవలంబించినాడు గనుక, అతనికి బృహస్పతి యిచ్చిన శాపమునుండి విమోచనము చేసి యాతనమును, దృష్టిని, అతనికి తిరిగివచ్చునట్లు చేసినవటట!!

ఇట్టి కథలతో నిండిన యీబ్రహ్మాండ పురాణములో, మనుష్యులు ఒండొరుల యొడల, యెట్టి ధర్మముల నాచరించవలెనో, మనశ్రేయమునకు యెట్లు నడచుకొనవలెనో, ఒక్క ముక్కయైనను నాకగుపడలేదు, సరికదా, తిరిగి రామాయణ భారతకథలు తారాశశాంక విజయమువంటి రంకు పురాణములు, ఋషుల, రాజుల వంశములు మొదలగునవి మాత్రమే కనుపడును. సృష్ట్యుత్పత్తి గాథలు వానినాశనములనుగురించి, అభూతకల్పనలను ఊహాప్రపంచమునుమీదనే ఆధారపరచి, సృష్టించబడినవి జ్ఞానాభివృద్ధికి యీ గ్రంథ మెంతమాత్రము ఉపయోగకారి కాదు. దీనిని చదువుటవలన పుణ్యము లేదు. పురుషార్థము లేదు. ఇహపరముల కెంతమాత్రము ఉపయోగపడదు సరికదా! పసిపిల్లలకుకూడా దీనిలోని పిట్టకథలను చెప్పుట మహాపాపమని నాయభిప్రాయము.

వల్లూరి సూర్యనారాయణరావు.

కోల్పోయిన ధనరాసుల తిరిగి పొందుడు

అత్తరువ్యాపారులకు ఇదే సమయము

గృహపరిక్రమలకు మాచే ఆమ్మబడుచున్న సుగంధపు నూనెలు, ద్రవములు, సెంట్లు; రంగులు; వీనిచేత పండ్లపొడి, తైలనూనెలు, అంజనములు, అత్తరులు, సెంట్లు, సబ్బులు, చుట్టలు, బీడీలు, సిగరెట్లు, నస్యములు, పన్నీరు, క్రీములు, ఫేసుపౌడర్లు, పొమేడులు, వ్యాసిలెయినులు, మొదలయినవి తయారుచేయగలరు. చేయువిధానము, వానిరహస్యములు, క్యాటలాగుతో సహా వర్తకులకుగాని, గృహపరిక్రమోపకారులకుగాని పంపగలవు. మాయొక్క అత్తరులు, సెంట్లు శుద్ధస్వదేశీ "Horse Brand" గుర్తుము చూచి మార్కును గమనింపుడు.

D. G. Gore
31, Mangaldas Rd
Bombay, No. 2. బొంబాయి నెం 2.

మరా:-ఈ తైలములు, ఇంగ్లీషువగాని, హిందుస్థానిభాషలో గాని వ్రాయుడు.

రత్నపురుషవేదనం

ఏకారణమువల్ల వచ్చిన శుక్లస్రవమైనను తగ్గించుటయేగాక 20 మేహములు కాట్లు నడుచుట లాగుట శీఘ్రస్కలనము నణచివైచి పలచబడిన వీర్యమును గట్టిపరచి ఆనందమును బలమును కలుగజేయును. ఏకాలమందైనను సేవింపవచ్చును. నెలరోజులు మందు ఖరీదు పోస్టేజిసహితము 8-4-0.

శ్రీ పట్టాభిరామ వైద్యశాల,
రాయవరం, తూర్పుగోదావరిజిల్లా.

మోహిని తైలము

నువాసనగలిగియుండి వేడినిపోగొట్టి మెదడుకు చల్లబరచును. వెంట్రుకలను కాటుకవలె నల్లగను మృదువుగను పెంచును. చిన్నలు, పెద్దలు. అందరును ఉపయోగింపవచ్చును. ధర అతిస్వల్పము.

[illegible] కొండనలడిపో, మద్రాసు.

20,000 టన్నుల ఫ్రాన్సుదేశపు స్టీమరు నడిసముద్రమున తగులబడుట

600 మంది ప్రయాణికులతో చీనానుండి మార్సేల్సుకు వెళ్లుచుండుట

ఇతరస్టీమరులు చాలమంది ప్రయాణికుల ప్రాణములను కాపాడుట- వివరములు

తలిదండ్రులును, బిడ్డలును భార్యలును భర్తలును విడిపోవుట - హతశేషులు కట్టుబట్టలతో మిగులుట

అగ్నిప్రమాదమునకు కారణము: పెక్కు పదంతులు

16-వ తేదీ రాత్రి 2 గంటలపుడు స్టీమరులో మంటలు కనబడుట

మొదటితరగతి కాబినులో ఎలెక్ట్రికు తీగెలు రాపాడుటవలన స్టీమరు తగులబడెనని తెలియుట

ఏడెను, మే 17:—

నిన్నరాత్రి 2 గంటలకు జార్జిసు ఫిల్లిప్పరు స్టీమరులో మంటలు కనబడెను. ఒక ఫస్టుక్లాసు కాబినులో ఎలెక్ట్రికుతీగెలు రాపాడుటవలననే మంటలు లేచెనని తెలిసినది.

ఈస్టీమరుకు సహాయము చేసిన 'కంట్రాక్టరు' స్టీమరు మధ్యాహ్నము మూడుగంటలకు ఇచటికి వచ్చినది. ఈస్టీమరు 66 మంది ప్రయాణికులను 15 మంది సైనికులను, 22 మంది యుద్ధనౌకలవారిని ఫిలిప్పరుస్టీమరు పనివారిలో 25 మందిని కాపాడి యిటకు తీసికొనివచ్చినది.

"ఫస్టుక్లాసు కాబినులలో ప్రయాణము చేయుచున్న వారిలో 80-100 మందిని ఆపివేసిరి. వారిలో కొందరు మృతి నొందిరి ఎడమతట్టుననుండి మంటలు కడుశీఘ్రముగా కుడితట్టునకు వ్యాపించినవి. అందువలన ప్రయాణికులందరును కుడితట్టుకు పరుగిడ సాగిరి. చాలమంది ప్రయాణికులు పడవలలోనికి దిగుటకు వీలులేకపోయినది. ప్రయాణికులలో చాలమంది దారుణమరణములకు పాల్పడిరి. గాని భయవిహ్వలతవలన ప్రయాణికులలో ప్రమాదకరమగు తొడతొక్కిడి యేమియును కలుగలేదు. మంటలు వాయువార్తాస్థానములో ప్రవేశించుటచే వాయువార్తలను పంపుటకుగూడ నవకాశములేకపోయినది. రాత్రిసమయ మగుటచే నందరును రాత్రిదుస్తులతో నుండిరి. రక్షింపబడిన వారి ప్రాణములు మాత్రమే దక్కెను. వారిసామగ్రి లన్నియును పూర్తిగా తగులబడెను. పడవలలోనికి దిగలేకపోయినవారు మంటలకు భయపడి గాఢాంధకారమున మొసళ్లతో నిండిన సముద్రములో నురికిరి. భర్తలును భార్యలును విడిపోయిరి. తలిదండ్రులును బిడ్డలును విడిపోయిరి. ఎవరు జీవించియున్నారో ఎవరు మృతి నొందిరో ఒకరికొకరు సమాచార మింకొకరికి తెలియకుండపోయినది. స్టీమరులోనున్నవారిని కాపాడుటకు వెళ్లినవారిస్థితి మిక్కిలి సంతాపకరముగా నుండెను. ఒక పసిబిడ్డయును 2½ ఏండ్ల వయసు గల బాలుడొకడును కంట్రాక్టరు స్టీమరులో నుండిరి. వారితలిదండ్రులజాడ తెలియలేదు.

39 మంది ఫ్రెంచి ప్రయాణికులను 16 మంది బిడ్డలను 5 గురు దేశీయులను 11 మంది యుద్ధనౌకలవారిని తగులబడిన స్టీమరుకు చేరిన ఆఫీసరులను 8 మందిని పనివాండ్రను 57 మందిని మహాసుడు స్టీమరు కాపాడెను. ఈ స్టీమరు సాయంకాలము 5 గంటల కిచటికి రాగలదని తెలియుచున్నది.

సోవియట్సు కెయినెప్టు స్టీమరు 420 మందిని కాపాడెను. దానిని అందుకొనుటకు ఆండ్రీలేబను అను పరాను స్టీమరు రాత్రి 12 గంటలకు ఇటనుండి బయలుదేరెను.

దౌర్జన్యపక్షమువారే తగులబెట్టిరని పదంతులు

రాజకీయపక్షమునకు చేరిన దౌర్జన్యపరులే స్టీమరును తగులబెట్టిరను పదంతులు నేడు పారిసు నగరమున విస్తారముగా బయలుదేరినవి ఈ స్టీమరులో జపానుదేశమునకు ఆయుధసామగ్రిను పంపుచున్నారను కారణమున దీనిని నూయుజుకాల్వలో తగులబెట్టవలెనని ఆరాజకవర్గములవారు కుట్ట పన్నిరని మరియొక పదంతి బయలుదేరినది. గాని యీవార్తలను ప్రజలు విశ్వసించుటలేదు. "ఈ స్టీమరు పారిసునుండి బయలుదేరుటకు ముందు దీనిలో అనుమానాస్పదులెవరయిన కలరేమో అని చూచుటకు స్టీమరు నంతను బాగుగా పరీక్షించితిమి." అని పారిసు పోలీసుశాఖవారు తెలిపిరి.

స్టీమరు కంపెనీవారిదగ్గ ప్రయాణికుల పట్టిక లేదు. స్టీమరులో పనిచేయు ఉద్యోగులు 26 మంది డెక్కుపనివారు 85 మంది, ఇంజనుయాము పనివారు 21 మంది స్టోర్సు 79 మంది, కమీషరేటు మంది, చీనాదేశీయులను పనివారు 184 మంది మొత్తము 347 మంది పనివారు స్టీమరులోనుండిరని యజమానుల లెక్కలవలన తేలినది.

"మంటలు పూర్తిగా లేచువరకును స్టీమరు తగులబడుచున్నదని యెవరికిని తెలియలేదు. మంటల నార్పివేయుటకు అమర్చబడిన యంత్రములు చాలకొద్దిగా నుండును. పాలిసుచేయబడిన కర్రమీద పూతబడినరంగును అలంకారములను బాగుగాను చురుకుగాను తగులబడెను. తగులబడుచున్న స్టీమరులోనుండి వాయువార్తలను పంపుటకు వీలు కలుగనేలేదు. గాని అపుడు రెండు బ్రిటిషు స్టీమరులను ఒక రష్యా స్టీమరును కొంతదూరములో నుండుటచే యీ మంటలను చూచి ఆ మూడు స్టీమరులవారును వాయువార్తలను పంపిరి. ప్రయాణికులు నిద్రపోవుచుండిరి. వారిని లేపి ముందు వంకకు పరుగిడుడని తెలుపగా వారిలో తొట్రుపాటును ప్రాణభీతియును చాల అధికమయ్యెను. అందుస్థితిని శమింపచేయ అసాధ్యము.

స్టీమరుశిరోభాగము గాలివాటుప్రక్కనుండుటచే భాగయిను మంటలచిదురులను త్వరగా వ్యాపించినవి. స్టీమరులోని పడవలలో చాల పడవలుగూడ తగులబడినవి. పడవలను సక్రమముగా దింపుటకు గూడ నవకాశము లేకుండపోయినది. లైఫుబెల్టులను తెప్పను (కాష్ఠను) మిక్కిలి విస్తారముగా నుండెను. వాటి సహాయమున చాలమంది నీటిలో తేలుచుండగా యితర స్టీమరులవారు వారిని కాపాడగలిగిరి. సముద్రము ప్రశాంతముగానే యుండెను. గాని అచట మెసట్లు విస్తారముగా నున్నవి.

కంట్రాక్టరు స్టీమరు ఏడెనుకు వచ్చినప్పిమ్మట మరి 3 గంటలకు మహానుడు అను బ్రిటిషుస్టీమరు యేడెనుకు వచ్చినది. ఈ స్టీమరు 125 మందిని కాపాడి తీసికొనివచ్చెను. వీరిలో 15మంది బిడ్డలును 37 మంది ప్రయాణీకులును 51 మంది చీనాదేశీయులగు స్టీమరు పనివారు నుండిరి.

వీరు స్టీమరులోనుండి దిగిన పిమ్మట అంతకు పూర్వము కంట్రాక్టరు స్టీమరులో వచ్చినవారును వీరును కలుసుకొనిరి. స్టీమరులో మృతినొందియుందురని భావించిన ఆప్తబంధువులచుట వారిలో కొందరికి కనబడుటచే వారికి అపరిమితానందము కలిగినది. ఒకస్త్రీ తనయిద్దరు కుమార్తెలును మృతినొందిరని చాల విచారించుచుండెను. వారిద్దరును ఏడెను రేవులో నామెకొరకు నిరీక్షించుచుండుటచే ఆమెకు పట్టరానిసంతోషము కలిగెను. ఇండో చీనాలో ప్రధాన న్యాయయూర్తిగానున్న లూయిసు ఆల్బర్టుగారును ఆయన భార్యయును స్టీమరులో గదిలో నుండగా మంటలు చుట్టుకొనెను. అతడు కష్టపడి డెక్కుమీదకు వచ్చి పోర్టుహోలునుండా తన పెద్దకోటును క్రిందకు వదలి తనభార్యనుగూడ పైకి తీయ గలిగెను. వారి కూతురును అల్లుడును కనబడలేదు. 9 మంది కి గాయములు కలిగినవి గాని వారిలో యిద్దరుమాత్రమే వైద్యశాలలో అపాయస్థితిలో నున్నారు. (రాయిటరు)

బ్రిటిషు పత్రికలు

లండను, మే 17:—

తగులబడిన ఫ్రెంచి పొగయోడనుగూర్చి బ్రిటిష్ పత్రికలు విస్తారముగ ప్రాముఖ్యము నిచ్చుచున్నవి.

ఈ ఓడఖరీదు 1000000 పౌనులకుపైగా ఉన్నదట. ఏడెనుకు 250 మైళ్లదూరములో నుండగా ఇండియను సముద్రమున ఈ నౌకను విడనాడవలసివచ్చెనట. ప్రయాణికులు సిబ్బంది ప్రాణములను గాపాడుకొనుటకు నౌకనుండి వెడలిపోయిరట. ఆసమయమున ఈ నౌకలో 500 గురు ప్రయాణికులుండిరట. ఈ నౌకాప్రమాదము ఆకస్మికముగ ఏర్పడెనా లేక ఎవరైనను కావలెనని తగులబెట్టిరా యని శంకలు పొడముచున్నవి. నిజముగ ఎవరో కావలెనని తగులబెట్టిరనే ఫ్రెంచి యధికారులు తలపుచున్నారు. చీనాకమ్యూనిస్టులు ఒకప్పుడు గావించిన బెదరింపులు ఇటుల పరిణమించి యుండవచ్చునను చున్నారు. ఫిబ్రవరిలో ఈ నౌక ఫ్రాంసునుండి బయలుదేరినపుడు ఈ నౌకను చీనా విప్లవకారులు అవకాశమును చూచుకొని ఈనౌక ఫ్రాంసునుండి జపానుమందు గుండు సామగ్రిని గొంపోవుచుండుటచే దానిని తగులబెట్టుటకు సంసిద్ధులై యున్నటుల తెలియవచ్చెనని ప్యారిసులో నున్న రాజకీయశాఖను సంబంధించిన పోలీసు ముందుగనే తెలియచేసి హెచ్చరించిరని ఫ్రెంచి యధికారులు తెలుపుచున్నారు. (బీము సర్వీసు. ప్రత్యేక. తంతి.)

ప్రాణాపాయమునుండి తప్పించుకొనిన వారిని లీబను నౌక గొంపోవుట

ఆండ్రిలీబను అను నౌక త్వరితముగ నడిమధ్య సముద్రమున కేగి రష్యా నౌకకంటె ముందుగేగి తగులడిన ఫ్రెంచి పొగయోడలో మిగిలిన 24 గురిని సురక్షితముగ గొంపోయెను.

జపాను సైన్యపు అంత్యసందేశము-హత్య

జాతీయ ప్రభుత్వ మేర్పడవలెను

టోకియో, మే 17:—

"మీరు జాతీయప్రభుత్వము నేర్పాటు చేయవలెను. మీరు పార్టీగవర్నమెంటును యేర్పాటు చేసినచో యుద్ధమంత్రి పదవికి మే మెవరిని నియమింపము" అని జపాను సైనికదళనాయకులు దొరతనమువారికి అల్టిమేటమును పంపిరి. జపాను దేశపు రాజ్యాంగవిధానము ననుసరించి యుద్ధమంత్రిపదవికి జనరలు ఆఫీసరునే నియమింపవలెనను నిర్బంధము కలదు. సైనికదళమువా రామోదింపకున్నచో మంత్రివర్గము నేర్పరుచుట కవకాశము లేదు. కావున జాతీయపక్ష మంత్రివర్గము నేర్పరుపవలెనని ఆరాకీగారు రాజ్యాంగపత్రములలో పెద్దయగు పయోనయీగారిని కోరెదరని తెలియుచున్నది. తాత్కాలికముగా పెయూకాయిపార్టీకి అగ్రస్థానముగా నుండుటకు సజూకీగా రంగీకరించిరి. (రాయిటరు)

జపానులో ఇటీవలజరిగిన ఘోరములు

తత్కారణము

టోకియో, మే 17:—

ఇటీవల జపానులో జరిగిన ఘోరములకు కారకులనువారు ఆధునికనాగరకము సౌఖ్యమునే యఖిలషించుటచే భౌతికదృష్టిలో మునిగియుండుటచే ఏబగించుకొనుచున్న వారై ధనార్జనమే స్వలాభమనే జీవితమున ప్రధానతత్వముగ జేసికొనించి అసహ్యించుకొన్నవారై రాచకీయవేత్తలపట్లను తదితరులపట్లను విరోధమును పూనిరట. దేశక్షేమమును సరకుచేయక స్వలాభమునే చూచుకొనువారిపట్ల కినకపహించిరి. దానివలన రాజకీయజీవనమును లంచగొండితనము నీతిబాహ్యత ఏర్పడెనని వీరు ప్రకటించుచున్నారు. (రూటరు)

బొంబాయి అల్లరుల గూర్చి బ్రిటిషుపత్రికల వ్యాఖ్యానము

న్యూసుక్రానికలు డెయిలీటెలిగ్రాఫు పత్రికల కుటిలవాదము

లండను, మే 17:—

బొంబాయి అల్లరులకు సంబంధించినవార్తలను బ్రిటనుదేశపుపత్రికలు విపులముగా ప్రకటించుచున్నవి.

"భారతదేశము దేశస్థులపై స్వపరిపాలనమును కలిగియుండవలెనని కోరువారి కీవార్త లధికమగు ఆశాభంగమును కలిగింపకమానవు. కాని వీటివలన యిండియాలో నిరంకుశప్రభుత్వ ముండవలెనని యెవరును భావింపగూడదుగాని అచట బలయుతమగుప్రభుత్వ ముండవలెను. బలయుతమగు ప్రభుత్వమునకును నిరంకుశప్రభుత్వమునకును చాలభేదము కలదు." అని న్యూసుక్రానికలలో ముఖ్యవ్యాసమున వ్రాయబడెను.

"ఇండియాలో మతసమస్యలకు రాజకీయములతో నెట్టిసంబంధమును లేదని యీదారుణములను అల్లరులవలన బ్రిటిషువారు మరియొకసారి బాగుగా గ్రహింపగలుగుదురు. రాజకీయసమస్యలను పరిష్కరించుట కెవ రెట్టివిధానమును సూచించినను గూడ అందువలన మతకలహము లంతరింపననుగూడ స్పష్టమగుచున్నది. ఇండియాలోని ప్రజలలో అత్యధికసంఖ్యాకులు నాగరకతను గ్రహింపగలుగువరకును మతకలహములు తొలగ పనిగూడ గ్రహింపవలసియుండును" అని డెయిలీటెలిగ్రాఫుపత్రికలో ముఖ్యవ్యాసమున వ్రాయబడెను.

రాంశే మగ్డొనాల్డుగారు

లాసీమత్తునకు పోయి విశ్రాంతిని బడయుటకు పోగల ఆరోగ్యపరిస్థితులను గాంచిరట.

(బీముసర్వీసు ప్ర. తం.)

న్యూ సవుత్వేల్సు మంత్రివర్గము

స్టీవెన్సుగా రేర్పాటు చేయుట

సిడ్నీ, మే 17:—

ల్యాంగుగారిని బర్తరఫు చేసినప్పిమ్మట న్యూ సవుత్వేల్సు గవర్నరు స్టీవెన్సుగారికి కబురంపి మంత్రివర్గము నేర్పాటు చేయుగోరెను. అతడా ప్రకారము గావించెను. క్రొత్తగా ఏర్పడిన మంత్రివర్గమున నలుగురు యునైటెడ్ కాంట్రాక్టరులకు చెందినవారు గలరట. అప్పటికిని స్టీవెన్సుగారికి 35 గురే అండగ నుండుదురట. ప్రతిపక్షుల బలము 55 గురుండుదురట. వీరికి నాయకుడుగ ల్యాంగుగా రుండుదురట. అందుచే స్టీవెన్సుగారి ప్రభుత్వము ల్యాంగుగారి పక్షములో రాబోవు ఎన్నికలయందు 11 స్థానములను గెలుచుకొనవలె ననుచున్నారు. అధికారములో నుండుట స్వల్పకాలమే అయినను దానికైనను ప్రతిపక్షుల కంటె ప్రభుత్వపక్ష బలము కొంచెమైనను ఎక్కువగా నుండవలె ననుచున్నారు.

(బీముసర్వీసు ప్ర. తం.)

బ్రిటిషువారు సద్భావమును వెల్లడింపవలెను

డాక్టరు రవీంద్రనాథ టాగూరుగారి సందేశము

యార్కు- ఆర్చి బిషపుగారు బలపరచుట

విశ్వభారతి శాంతినికేతనము-బెంగాలు

1932 మార్చి 22

ప్రస్తుతము కార్యక్షేత్రముతోకూడిన రాజకీయములవలనను కుయుక్తులవలనను ప్రపంచమునందు వివిధ జాతులవారిలో సోదరభావమును పరస్పర విశ్వాసమును తొలగిపోవుచున్నవి. ఇపుడు ప్రపంచమంతయును దుర్భర విపత్పరంపరలలో మునిగియున్నది. గాన మరల సామరస్యమును నెలకొల్పవలెనను ఆక్రందనము పంతొమ్మిదవ శతాబ్దపు హృదయములనుండి వెలువడుచున్నవి. భగవదిచ్ఛవలన మాకు చాల సన్నిహితులుగా నుండుటకు పాల్పడిన జాతివారితో అధికమగు సామరస్యమును, సద్భావమును కలిగియుండుటకు అవసరములగు గొప్పమార్పులను చేయుటకు భారతీయులమగు మేము సంసిద్ధులముగా నున్నాము. ఉభయపక్షములవారును సద్భావ సూచనలను చేయవలెను. వాటికొరకే మే మెదురు చూచుచున్నాము. అది మనఃపూర్వకమును ఔదార్యయుతమునై యుండవలెను. సమస్త మానవసంఘమునకును లాభకరములగు పనులను చేయుటకు వీలగునట్లు నైతిక విశ్వసోదరత్వ (బెరలు ఫెడరేషనును) మేర్పడవలెను.

ఇంగ్లాండు ఇండియా దేశములవారికి ఆంతరంగికముగా శాంతి సామరస్యము లేర్పడవలెను.

ఇంగ్లాండునుండి మామిత్రులిపుడు యిండియాకు వచ్చియుండుటచే సత్యమగు పరస్పరసంబంధమును గాఢ సోదరభావమును వెంటనే నెలకొనగలవను నమ్మకము మరింతప్రబలమగుచున్నది. కావున మానవసంఘాభివృద్ధిని మనఃపూర్వకముగాకోరుచున్నవారందరును యీవిషమ సమయమున ముందడుగవేసినైతికమగుతమ జాత్యతను నెరవేర్పగడంగవలెనని నేనువిన్నవించుచున్నాను. ఔదార్యము, తమ, సత్యనిరతి మున్నగువానితో ఒండొరుల లోకములను విస్మరించి విశ్వాసమను పునాదిపైని విశ్వసోదరత్వమును నెలకొల్పవలెను.

జరిగిపోయినవిషయము లెంతసంతాపకరముగా నుండినను గూడ సమగ్రస్వరూపము నవి యెన్నడునుగూడ మరుగుపరచగూడదు. భావిస్థితిని నిర్మింపవలసిన భారము మనపై నున్నది.

అవిశ్వాసమును ద్వేషమును అనర్థకములని అనుభవమువలన మన మిద్దరికి గ్రహింపగలిగియున్నాము. కాన మానసికసౌందర్యమును నిత్యసత్యముపై మనకు విశ్వాసము మరింత స్థిరపడవలెను. ఇటుల పరస్పరప్రేమతో కూడియుండుటవలన కలుగునట్టి ప్రోత్సాహమువలన వ్యక్తులకును జాతులకునుగూడ అపారమగు సద్భావముతోగూడిన నిర్మాణశక్తి కలుగగలదను విషయమును మన మెన్నటికిని మరువగూడదు." అని డాక్టరు రవీంద్రనాథుగారు ప్రపంచమునకు సందేశము నొసగిరి. ఇది లండను పైత్రికలలో ప్రకటింపబడెను.

దీని నాధారముగా చేసుకొని యార్కు ఆర్చిబిషపుగారు మున్నగువారు చేసిన ప్రకటన నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడెను.

మోటారు ప్రమాదము

మద్రాసు, మే 17:—

నేటి యుదయమున పూనమల్లి హైరోడ్డుమీద నొక రెండెడ్లుబండి నడుచుచుండగా దానివెనుక నుండి వచ్చుచుండిన యొక మోటారుబండి దానితో డీకొనెను. మోటారుబండియొక్క పెట్రోలు టాంకునకు నిప్పంటుకొనినందున మోటారుబండిలో నున్న యిద్దరు కాలిపోయి జనరలు ఆస్పత్రికి తీసికొనిపోబడిరి. బండిని లాగుచున్న రెండుఎద్దులలో నొకటి గాయములను పొంది పెటరినరీ ఆస్పత్రికి తీసుకొని పోబడెను. బండివానికి స్వల్పగాయములు తగిలెను. పోలీసు విచారణ జరుగుచున్నది. (ఆ. ప్రె.)

ఐర్లాండులో యింగ్లీషు దినవార్తాపత్రికల పన్ను రాయితీ చేయబడుట

లండన్ మే 17.—

ఐరిష్ ఫ్రీస్టేటులోని యింగ్లీషు దినవార్తాపత్రికల పన్నురాయితీ చేయబడినట్లు ప్రభుత్వపు ఆర్థికపత్రమున సూచింపబడినదని నమ్మకముగా తెలియవచ్చుచున్నది. ఆదివారమునాడు ప్రచురింపబడు పత్రికల పన్నుమాత్రము రాయితీకాబడ లేదనియు రాయితీ జరిగిన పట్ల 1½ పెన్నీలనుంచి 1 పెన్నీ వరకు తగ్గింపబడినదనియు, అభిమానముచూపబడిన ప్రదేశములలో పన్ను 1 పెన్నీనుంచి 8 పాత్రింగులవరకు తగ్గింపబడినదనియు తెలియున్నది. (రూటర్ ప్రత్యేక తంతి.)

బెల్జియం ప్రభుత్వ రాజీనామా

బ్రుసెల్సు, మే 17:—

భాషాసమస్యను పరిష్కరించ లేనందున బెల్జియము ప్రభుత్వము రాజీనామా నిచ్చెను.

ఈ ప్రభుత్వము గత జూనుమాసమునుండి పని చేయుచున్నది. ఇందులో క్యాథలికులు లిబరల్సు చేరియున్నారు. (రూటరు)



ఇప్పుడే దీనిని సేవింపుడు

స్కాట్సు ఎమల్షన్ మీకు ఆరోగ్యము నిచ్చి మిమ్ము కుశలముగా కాపాడును!

వాతావరణస్థితి విషమముగా నున్నపుడును, లేక మీరు దుర్బలులైనపుడును లేక వ్యాధినుండి స్వస్థులగుచున్నపుడును, స్కాట్సు ఎమల్షన్ SCOTT'S Emulsion అద్వితీయమైన ఔషధాహార టానిక్‌గా నుపయోగించును. అందు అమూల్యమైన పోషకపదార్థములును ఆరోగ్యమునకు ముఖ్యమైన సాల్టులును క్రమముగా మిళితమైయున్నవి. అందువలన స్కాట్సు ఎమల్షన్ SCOTT'S Emulsion సులభముగా జీర్ణించును. బలమునొసగి పోషించును. నరములకు పటుత్వమునిచ్చి, ఊపిరితిత్తులను కాపాడును. స్కాట్సు ఎమల్షన్ SCOTT'S Emulsion పిన్నలకును వృద్ధులకును గూడ నొకేవిధమైనది. దుర్బలులకు అమృతమువంటిది.

SCOTT'S EMULSION

శుద్ధమైన స్కాట్సు ఎమల్షన్ తీసికొనుడు. 4

ప్రాణమును కాపాడును, ప్రపంచమెల్లెడలను వైద్యులమన్నలు బొందినది. లక్షలకొలది గృహములం దనుదినమును సేవింపబడుచున్నది.

గ్లిసరైన్ సబ్బులకు రాజువంటిది

ఆరోగ్యము, అందము, సువాసనలు గలిగి దీర్ఘకాలము మన్నును.

మానవకోటికి ఒక వరప్రసాదము

జె. యస్. డగ్లస్

హనీ మూన్ గ్లిసరైన్ సబ్బు

మార్కెటులో దీనితో పోటీచేయదగిన సబ్బు వేరొకటి లేదు. ఈనాణ్యమైన సబ్బును ప్రపంచములో 100 సంవత్సరములైనా సబ్బుల తయారు చేయుటలో పేరెన్నికగాంచిన జె. యస్. డగ్లస్ అండ్ కంపెనీ వారిచే తయారు చేయబడియున్నది. దీని సొగసు, సువాసన, దీర్ఘకాలము మన్నుట మొదలైనవి మిమ్ము సంపూర్ణముగ నచ్చజేయగలవు. ఒక పర్యాయము మీ రుపయోగించిన, వేరొక సబ్బున కెన్నడును పోజాలరు. నిజముగ, అందరిపాలిట వర మనదగియున్నది.

అన్నిచోట్ల అమ్మబడును

సోల్ ఏజెంట్లు:— లక్ష్మాన్ అండు కో.,

సబ్బులు, సుగంధద్రవ్యముల వర్తకులు,

302, లింగిచెట్టి వీధి, మద్రాసు.

డబ్బీ 1-కి 0-6-0. తామరతైలము 12-కి 3-8-0.

తామర ఒకవిధమైన పురుగులవలన చర్మము మీదగాని, వెంట్రుకలలోగాని, లోచర్మములోగాని, గోళ్లలోగాని పుట్టవచ్చును. పురుగులలోని భేదములబట్టి తామరలోను రెండు మూడుభేదములు గలవు.

గుర్తులు:—గురద, ఉంగరములవంటి చుట్లు, పొక్కులు, రసి కాఱుట, వెంట్రుకలు ఊడిపోవుట మొదలగునవి, కొంచెముగా తేచి శరీరమం దంతట వ్యాపించి నిద్రపట్టని జిలయేర్పడును. ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

మోహినీతైలము

5 తు॥ నూనె గల సీసా 1-కి రూ. 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది

ఇది మనఃపరిశ్రమము జేయు విద్యార్థులు, క్లీడర్లు, ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. ఈ తైలమునందు గల కమనీయమగు సువాసన చెప్పనలవిగాదు. తలలో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయించి కేలకొలది సీసాల విక్రయించియున్నాము. వేయేల, ఒకసారి పరిశీలించిన, నిజము తెలియగలదు.

డబ్బీ 1-కి వెల రు. 0-2-0 దంతచూర్ణము 2-కి రు. 1-4-0

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లు గట్టిపడును. చిగుళ్లనుండి రక్తము కాఱకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును. సర్వసామాన్యముగ వాడుటకు దగియున్నది.

బొంబాయి, అమృతాంజనం డిపో, మదరాసు.

ఐరిషు రాజభక్తి ప్రమాణపుచట్టము

గతి ఏమికానున్నది?

ఐరిషు ఫ్రీస్టేటు బ్రిటిషు కామన్వెల్తునుండి విడిపోవు విషయము

ఐరిషుప్రజలు నిర్ణయించవలసిన సంగతి

కాన ప్రస్తుత మా విషయమును డివేలారాగారు తలపెట్టరాదనుట

డబ్లిను, మే 17:—

ఐరిషు రాజభక్తి ప్రమాణపుచట్టమును రద్దు చేయవిషయమును కడసారి 19, 20 తేదీలను డెయిలు పార్లమెంటులో ఆలోచించెదరు. అపుడీచట్టము గతి ఏమగునని అందరును శంకించుచున్నారు. రాజభక్తి ప్రమాణమును రద్దుచేయుచట్టమును రెండవసారి ఆమోదించినపుడు డివేలరాగారి తరపున ఎక్కువగా 6 గురే ఓటుచేసిరి. ఐరిషు కార్మికపక్షములో 7 గురే సభ్యులున్నారు. జయాపజయములు పిరి వాస్తవగతమై యున్నది. త్రానుములు బలవలె పీ లేవైపు మెజ్జిన అవైపు జయించును. వీరు రెండవసారి చట్టమును అందరును ఆమోదించిరి. పెరిసంఖ్య చిన్నదిగా నున్నను డివేలరా కాన్గ్రేసు పక్షముల జయాపజయములకు వీరే ముఖ్యులు. రాజభక్తి ప్రమాణమును తొలగించుటకే ఐరిషు కార్మికపక్షమువారు బహిరంగముగ పూనుకొనిరి. రాజభక్తి ప్రమాణమును తొలగించు విషయమై కార్మికపక్షమువారెంత మాత్రము వెనుదీయక డివేలరాగారి తరపునసే ఓటు చేసెదరు. కాని ఐరిషు రాజ్యాంగ విధానమునుండి ప్రమాణపుచట్టమును తొలగించు విషయమునకును ఆ రాజ్యాంగ విధానమున ఆంగ్లో ఐరిషు ఒడంబడికకు సంబంధించిన విషయములను పూర్తిగా తొలగించుటకును న్యాయ్యమును కల్పించుటకు తొందరను ప్రయత్నించుచున్నారు. ప్రమాణపు చట్టమును తొలగించుటకు నిర్ణయించుటకు వాక్కుకల ఏ ఆందరును అంగీకరించుచున్నారు. కాని ఆంగ్లో ఐరిషు ఒడంబడిక విషయమును ఐరిషు రాజ్యాంగ విధానమున సూచించుటకు డివేలరాగారు తరపునసే ఓటు చేసెదరు. కాని ఐరిషు రాజ్యాంగ విధానమునుండి ప్రమాణపుచట్టమును తొలగించు విషయమునకు ఆ రాజ్యాంగ విధానమున ఆంగ్లో ఐరిషు ఒడంబడికకు సంబంధించిన విషయములను పూర్తిగా తొలగించుటకును న్యాయ్యమును కల్పించుటకు తొందరను ప్రయత్నించుచున్నారు. ప్రమాణపు చట్టమును తొలగించుటకు నిర్ణయించుటకు వాక్కుకల ఏ ఆందరును అంగీకరించుచున్నారు. కాని ఆంగ్లో ఐరిషు ఒడంబడిక విషయమును ఐరిషు రాజ్యాంగ విధానమున సూచించుటకు డివేలరాగారి

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 18-వ తేదీని సాయం. 6-59 గం.
19-వ తేదీని సాయం. 6-59 గం.

మద్రాసు కార్పొరేషను రేడియో సంగీతకార్యక్రమము

రేపు 19 వ తేదీని ఏ. ఇ. లైట్‌గారు దక్షిణ దేశపుసంగీతము. (ఫీడేలు)

రాత్రి 8-30 గం॥నుండి 10 గం॥వరకు శ్రీమతి హాన్నమ్మాల్ గారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము)

20 వ తేదీని శ్రీమతి సత్యగారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

సానుభూతిసభ:— మద్రాసు అరుంధతీయ మహాసభ యాజమాన్యమున అరుంధతీయులు గత ఆదివారము 15 వ తేదీని సాయం. 5 గం. ఒకసభచేసి డి. బ. టి. ఐదరాజులు వాయుదుగారి మరణముపట్ల తమ సానుభూతిని తెలుపుతీర్మానము గావించిరి.

రాకపోకలు:— మ్యా॥ డి. బ. కే. సుందరంచెట్టియార్‌గారు నిన్నరాత్రి బెంగ్లూరునకు వెళ్లిరి.

ఓ. పుల్లారెడ్డి ఐ. సి. యస్. గారు జయపూరుదివాన జయపూరునుండి నేడుదయమున చెన్నపురికివచ్చిరి. వీరు నేటిరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

11 వ అఖిలభారత శ్రీమద్వీరశైవ మహాసభ-ధార్వారు:— ఈ మహాసభ ఆహ్వానసంఘమువారు గత 13 వ తేదీని సభచేసి మే నెల కడపటివారములో వెనుక అనుకొనిన విధమున పై సభ జరుగుటకు కొంత అనానుకూలముగ నుండుటచేతను యీ సమయమున మహిళా సభ విద్యాసభలుకూడా జరుగుట చేతను పైసభ డిసెంబరునకు వాయిదా వేయులాసున తీర్మానించిరి.

ఆరోగ్యప్రచార ఉపన్యాసములు:— చెన్నపురికార్పొరేషను ఆరోగ్యశాఖాధికారులు యాజకులంతరు సహాయ్యమతోయ్ యీ క్రిందికార్యక్రమ మనుసరించి ఆరోగ్యప్రచార ఉపన్యాసములు సాగెదరు.

ఉత్తరరేంజి 19 వ తేదిని సాయం. 6-30 గం. "మురేరియా" పిళ్లయార్‌కోయిలువీధి 15 వ డివిజను "స్ఫోటకము" దాదాసాము హట్టింగు గ్రౌండు 16 వ డివిజను.

దక్షిణరేంజి:-"స్ఫోటకము" కున్నిచేరి వేపేరి "స్ఫోటకము" కుప్పం, తిరువల్లిక్కేణి.

అతివృష్టిచే కలిగిన నష్టము

కొలోన్, మే 17:—

రైన్‌లాండులో అతివృష్టిచే ద్రాక్షతోటలకు మితిమీరిన నష్టము కలిగెను. శ్మశానములో పాతిపెట్టబడిన శవములుకూడ బయటపడి కొట్టుకొని పోయినట్లు దెలియుచున్నది. గూయెల్ గ్రామములో వర్షపునీరు వరదలుగా వచ్చుటచే యిండ్లలోనికి నీరు చొరబడెను. 5 గురు మరణించిరి. చర్చిలో ప్రార్థనలు పలుపుచున్న 25 మంది వరదల ప్రమాదమునుంచి రక్షింపబడిరని దెలియుచున్నది. (రూటరు ప్ర. తం.)

ఎలెక్షను నోటీసు

1. తిరువల్లిక్కేణి శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానములో (1) బోర్డు ఆఫ్ సూపర్విషన్ మెంబర్ల స్థానములో ఒకటియు (2) ఒక ధర్మకర్త (బ్రాహ్మణ) స్థానము మరియొకటియును ఖాళీగా నుండుటవలన పై చెప్పిన స్థానములను పూర్తి చేయుటకుగాను 1932-వ సం॥ జూలైనెల 10-వ తేది ఆదివారమునాడు ఎన్నికలు (ఎలెక్షను) జరుగును. పై చెప్పిన ఎలెక్షను తిరువల్లిక్కేణి వెంకటరంగం పిళ్లైవీధి కార్పరేషన్ స్కూలులో జరుపబడును.

2. పై ఖాళీస్థానములకు అపేక్షకుల కుండవలసిన యోగ్యతాంశములను ఇప్పుడు అపేక్షించువారలు ఎట్లు పొందియున్నారని నిరూపించుచు, సదరు అపేక్షించువారల నామమాలిని వ్రాతమూలముగా తెలుపుచూ రిజిస్టర్డు పోటర్లలో యిద్దరి చేవ్రాలుతో నామినేషన్ కాగితములు పై దేవస్థానము సూపర్విషన్ బోర్డువారి ఆఫీసులో 1932-వ సం॥ జూలైనెల 9-వ తారీఖు గురువారమునాడు ఉదయం 7 ఘంటలు మొదలు సాయం. 5 ఘంటలలోగా దాఖలు చేయబడవలయును.

3. నామినేషన్ ఫారములు సదరు ఆఫీసులో వ్రాతమూలముగ దరఖాస్తు చేసుకొనువారికి వెలలేక నివ్వబడును. సదరు నామినేషన్ కాగితములను క్రమముగా పూర్తిచేసి ఖాళీస్థానములకు అపేక్షించువారిచేగాని లేక నామినేషన్ కాగితమునందు చేవ్రాలు చేసిన ఉభయ పోటర్లచేగాని నియగా పై ఆఫీసులో దాఖలు చేయబడవలెను.

తిరువల్లిక్కేణి 14-5-32 } వి. వరదాచార్యులు, సెక్రటరీ, బోర్డు ఆఫ్ సూపర్విషన్.

వాతావరణస్థితి

1932 సం॥ మేనెల 18-వ తేది బుధవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యుష్ణోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	ఏప్రిల్ 1-వ తేదినుండి వర్షపుకొలత	సామాన్యమైన వర్షము, లేకుండుట
గోపాలపూర్	88	80	—	—	— 1.8
విశాఖపట్టణము	89	74	0.4	0.6	— 1.0
కాకినాడ	86	75	0.9	0.1	— 0.4
మచిలీపట్టణము	85	77	0.7	0.8	— 0.4
కర్నూలు	93	77	0.3	—	— 0.8
బళ్లారి	95	75	—	1.0	— 0.6
కడప	83	76	0.5	0.5	— 0.7
నెల్లూరు	80	76	2.5	4.2	+ 3.4
కడలూరు	90	76	—	5.2	+ 4.8
వెల్లూరు	85	75	1.1	2.1	— 0.3
సేలము	92	76	0.1	4.8	+ 0.1
కోయంబుత్తూరు	88	74	0.6	6.6	+ 3.9
తిరుచునాపల్లి	95	75	6.0	8.3	+ 5.1
నాగపట్టణము	87	78	4.0	—	+ 2.6
మధుర	93	79	5.4	—	+ 1.5
పాంబన్	88	82	—	5.1	+ 3.0
పాలంకోట			3.9	—	+ 0.3
తిరువేంద్రము	84	78	1.4	9.9	+ 2.4
కొచ్చిన్	88	75	3.4	8.3	— 0.5
మంగళూరు	87	74	0.3	3.5	+ 0.6
మెర్‌కారా	74	65	3.1	8.4	+ 3.6
మద్రాసు	87	76	0.1	1.0	—
బెంగళూరు	85	7	0.2	1.7	— 1.7
కూనూరు	69	61	—	6.9	—
కొడైకెనాల్	64	55	0.3	1.3	+ 2.5
కాలికట్టు	88	74	1.2	4.0	+ 0.9
కొలంబో	87	77	1.8	12.7	+16.8

పూనా, మే 18:—

కాశ్మీరములోను నార్తువెస్టు ఫ్రాంటీయర్ రాష్ట్రమునందు, తూర్పు, ఉత్తర పంజాబులలోను, బెలూచిస్థానములోను, తూర్పుగాజపుత్రస్థానములోను కొద్దివర్షము కురిసెనని దెలియుచున్నది. మలబార్, మైసూర్, ఉత్తరమద్రాసు తీరములందు వర్షము బాగుగకురిసెనియు, మద్రాసులో ఆగ్నేయ భాగమందు మద్రాసు 'దక్కన్' బొంబాయిలలోను కొద్దివర్షము కురిసెనియు దెలియుచున్నది. మరియు లోయర్ బర్మాలోను, అస్సామ్, ఛోటనాగ్‌పూర్‌లలోను, పడమట మధ్యపరగణాలలోను కొద్దివర్షము కురిసెను.

వర్షపాతము:—అంహారెస్టులో 2 అంగుళములు, టావాయ్‌హాఫ్, షిల్లాంగులలో ¾ అంగుళము వరకు జబల్‌పూర్, పచ్‌మార్హిలలో ¼ అంగుళము చొప్పున, మిరాన్‌షాన్‌లో ¾ అంగుళము సొనామార్గ్‌లో ½ అంగుళము, ఉదయపూర్‌లో ¼ అంగుళము, తిరుచునాపల్లిలో 6 అంగుళములు, కొచ్చిన్ మెర్కారాలలో 8 అంగుళములు, నెల్లూరులో 2 అంగుళములు, త్రివేంద్రంలో 1½ అంగుళములు, కాలికట్ వెల్లూరు కాకినాడలలో 1 అంగుళము, మైసూరు మచిలీపట్నంలలో ¾ అంగుళము చొప్పున, కడపలో ½ అంగుళము పూనా, మహాబలేశ్వరము, మంగ్లూరు, విశాఖపట్నం, కొడైకెనాల్‌లలో ¼ అంగుళము చొప్పున కన్నించెనని దెలియుచున్నది.

సూచన:—మలబారులో వర్షము కురియుననియు, మైసూరు మద్రాసు రాజధానులలో కూడ కొద్దివర్షము కురియవచ్చుననియు సూచింపబడుచున్నది. దక్కన్, మధ్యరాష్ట్రములు, బెంగాల్, అస్సామ్, లోయర్ బర్మా కాశ్మీరములలోకూడ కొద్దివర్షము కురియవచ్చును.

హెచ్చరిక:—కూర్గు, మలబార్‌లలోను మద్రాసులో ఆగ్నేయ భాగమందున్నూ రాబోవు 36 గంటలలో అతివృష్టి గలుగవచ్చునని సూచింపబడుచున్నది. 500 మైళ్ల దూరములో మంగళవారమునాడు 7-25 నిమిషములకు కొద్ది భూకంపము కలుగవచ్చుననికూడ శాస్త్రజ్ఞులచే సూచింపబడినది.

కలక్టరుల సభ

(స్వకీయవిలేఖిని)

ఉదకమండలం, మే 17:-

నేడు కలక్టరుల సభకు గవర్నరుగారు గూడ విచ్చేసిరి. స్థానిక సంఘముల ఎన్నికలు ఓటింగు హక్కు మున్నగు ముఖ్య విషయములు చర్చింపబడెను. వారు గావించిన నిర్ణయములు రహస్యముగ నుంచబడినవి. మోటారు పన్నుల చట్టము అమలు జరుపుటనుగూర్చి గ్రొత్త నిబంధనలు తయారు జేసిరి. రేపు వ్యవసాయము పరిశ్రమలశాఖలగూర్చి చర్చించెదరు.

బళ్లారి కరవు

బళ్లారి జిల్లాలో కరవు నివారణగూర్చి ప్రభుత్వమువారు యిప్పుడు కరవు కమిషనరు నివేదికను విచారించు చున్నారు. బళ్లారి కలక్టరు నివేదికను గూడ చూచిన పిదప యేరీతిగ సహాయము జేయుటయు నిర్ణయింతురు. (తంతి)

మహాత్ముడు మగన్‌రాట్నముపై నూలు వడుకుచుండుట

గంటకు 1500 గజములు తీయగల గ్రొత్తరకపు రాట్నము

పూనా, మే 18:—

శ్రీ॥ శ్రీ॥ మగన్‌లాల్ గాంధిగారిశేర ప్రభుదాసుగాంధిగారు నిర్మించిన గ్రొత్తరకపు రాట్నముపై ప్రస్తుతము గాంధి మహాత్ముడు నూలు వడుకుచున్నాడు. మగన్‌లాల్ గాంధిగారు అఖిల భారత చరఖా సంఘమును వృద్ధిలోనికి దెచ్చిన సంగతియు, ఆ సంఘముయొక్క టెక్నికలు శాఖకు 12 సంవత్సరములు అధ్యక్షుడుగా నుండెననియు అందరికిని తెలిసిన విషయమే.

సింగర్ కుయింగు యంత్రముపలె 'మగన్ రాట్నము' రెండు కాళ్లచేతను రెండు చేతులతోను ప్రారంభింపబడును, ఈయంత్రము ద్వారా గంటకు 10, 15 నంబరు నూలు 1500 గజములు తీయ వీలగును.

ఈ రాట్నమును గాంధిమహాత్ముని కి చూపగోరి ప్రభుదాసుగాంధి పూనా వెళ్లెను. కాని బాడ్డోలీ సత్యాగ్రహ చేరు నప్పటికి ఆయనను అరెస్టుచేసి ఆరునెలలు శిక్షవిధించి మగన్ రాట్నమును నూడవశేపరుచుకొనిరి. తరువాత ధీరేంద్రలాల్ గాంధిగారు మగన్ రాట్నమును మార్చి 5 తారీఖున గాంధిగారి కందజేసెను. అప్పటి నుండిమహాత్ముడుదానిపై నూలువడుకుచున్నాడు.

బాడ్డోలీ చర్కాయని పిలువబడు రాట్నము గాంధిగారి సలహాలప్రకారము మార్చబడినది గనుక యెర్వాడా చరఖాయని పిలువబడుచున్నది.

ప్రతి గురువారము మహాత్ముని దర్శించి మాట్లాడుటకు సెలవొసంగ బడుచున్నది.

(ఫ్రీ ప్రె.)

అలహాబాదు అరెస్టులు

అలహాబాదు, మే 18:—

మెంజరాలి సోక్తగారు, పసుపతినాథ గుప్తగారు నిన్నరాత్రి క్రి. లా. సవరణ చట్టము ప్రకారము అరెస్టు చేయబడిరి (ఆ. ప్రె.)

బెంగాల్ గవర్నరు-వైస్రాయి సంభాషణలు

సిమ్లా, మే 18:—

బెంగాలు గవర్నరుగారు ఇండియావారితో చర్చించిన ముఖ్యవిషయము, బెంగాలు ఆర్థికస్థితియు, యెట్లు సహాయము చేయుట అనునది జనపనార విషయమున బెంగాలునకు సహాయము జరుగగలదు.

అరాచకుల చర్యలను అణచివేయుటకు అవకాశముగలదనియే దలంచుచున్నారు. రాజ్యాంగ విషయములనుగూడ చర్చించిరి. ప్రభుత్వమువారి సూచనలను మెచ్చుకొనిరి. (ఆ. ప్రె.)

బందిపోటు

కళ్లికోట, మే 17:—

మూతిక్ అను ప్రదేశమందు యీ నెల 4 తేదీ రాత్రి ఒక బందిపోటు జరిగెను. స్త్రీలయొక్క మానము బలాత్కారముగా చెరచిరి. దొంగిలింపబడిన సొత్తు దొరికెను దొంగలు పట్టుబడిరి. (ఫ్రీ ప్రె.)

పోలీసులతో పోరాడి దొంగ తప్పించుకొనెను

లాహోరు, మే 17:—

ఫెరోజుపూరులో రత్నసింగు అనునొక బందిపోటుదొంగను పోలీసువారు పట్టుకొనుటకై అతనిని చుట్టుముట్టిరి. పోలీసువారిపై అతడు తుపాకి పేల్చెను. చీకటిలో అతడు తప్పించుకొని పోయెను. ఒక పోలీసు కనిస్టేబిలకు తుపాకి దెబ్బ తగిలెను. (ఆ. ప్రె.)

డగ్లసుగారి హత్యకై అరెస్టులు

25 మంది అరెస్టుచేయబడిరి

మిడ్నపూరు, మే 17:—

అడిషనలు మేజస్ట్రేటు డగ్లసుగారి హత్య సందర్భములో ప్రదయాతు భట్టాచార్య అను నతడును ఇంక 24 మందియును అరెస్టుచేయబడిరి. వీరిలో 5 గురు విడిచిపెట్టబడిరి. (ఫ్రీ ప్రె.)

కలకత్తా, మే 17:—

శైలేంద్రనాథ గుప్త మున్నగువారు ఇంక 5 గురు రాజకీయ హత్యల సందర్భములో అరెస్టు చేయబడిరి. కాని విడిచిపెట్టబడిరి. (ఫ్రీ ప్రె.)

బర్మా పితూరీ

రంగూను, 17:—

పింగై అను నొక పితూరీదారును పట్టుకొనుటకై రు 500 లు బహుమాన మిచ్చెదమని గవర్నమెంటు ప్రకటించిరి. అతడే తనంతట తాను 14 తేదీని పోలీసువారికి శరణయ్యెను.

పితూరీలో చేరుటకై పచ్చపాడిపించుకొనిన 7 గురు గ్రామవాసులు అరెస్టుచేయబడిరి.

ఆ. ప్రె.

గుంటూరుమండల వేద ప్రవర్ధక విద్వత్పరీక్షా సభలు

ఉయ్యాందనతాళ్లూరు, సత్తెనపల్లి తాలూకా

10-5-32 మొదలు 13-5-32 వరకు జరుగుట

శ్లో॥ ప్రత్యక్షేణానుమిత్యా వా
యస్తూపాయో న బుద్ధ్యతే।
ఏతం వదంతి వేదేన
తస్మా ద్వేదస్య వేదతా ॥

అని చెప్పినట్లు అతీంద్రియార్థములను సుస్థిరముగ సాధనములను వేదములు ఆహారుషేశములు అనాదులు స్వతఃప్రమాణములు నై ఆసేతుహిమాచలముబ్రాహ్మణప్రధానవిద్యగా నఖిలబ్రాహ్మణులచేత పఠింపబడి దేశీయప్రభువులచే నాదరింపబడెడుకాలము నేటికి చాలదూరస్థమగుటచే మన దేశమందును తత్రాపి గుంటూరుమండలమందు ప్రక్షీణప్రాయ మై యున్న వేదములను శ్రీ శ్రీ పా॥ పా॥ రాయచుద్దోర్వీర్ల సరస్వతీ స్వాములవారు అమోఘసంకల్పముతో నుద్ధరింప నెంచి సుమారు 10 సంవత్సరములక్రిందట ఈ గుంటూరుమండలములోని సంపూర్ణవేదాధ్యాపకుల పరిగణింపగా 10, 12 గురుమాత్రమే చూపట్టిరి. తదాది వేదవిద్యాధ్యయనము చేయు విద్యార్థుల ప్రోత్సాహనిమిత్తము తత్తత్పారితోషికనిమిత్తముగా చేసిన వేదప్రవర్ధక విద్వత్పరీక్షాసంస్థను బ్రహ్మశ్రీ పిళుపాటి వేంకట్రాయశర్మ, వేటూరి శివాపధానులు, శేతి శీతారామయ్యగార్లు అధ్యక్షకార్యనిర్వాహక కార్యదర్శులు మొదలుగాగల 16 గురు ధర్మకర్తల నేర్పాటుచేసి రు 10,000 ల మూలధనముతోను అందుపై వచ్చు వడ్డీతోను, ఇతరులిచ్చు విరాళములతోను ఈ శాఖను అభివృద్ధిపరచెడు పద్ధతులతో ఒక ట్రస్టుగా ఏర్పాటు చేసియుండిరి. తదాది శ్రీస్వామివారి సంకల్పబలముచే ధర్మకర్తల ఉదారస్వభావములచేతను కృషివలనను ఈ సంస్థ సర్వవిధముల పెంపొంది నేటికి యమ్మన వార్షిక పరీక్షా సభలో 86 గురు విద్యార్థులు గ్రంథము పూర్తిచేసి నూతనాధ్యాపకులలో చేరిరి. సభాస్థాపనము మొదలు ఇంతవరకు నితరులు సమర్పించిడివిరాళములతో రు 27,000 ల మూలధనము చేకూరియున్నది.

సభావృత్తాంతము

ఈ సంవత్సర మీ విద్వత్పరీక్షాసభ ఆంగీరస నామసంవత్సర వైశాఖ శు ౫, ౬, ౧ లన శ్రీ శంకరజయంతిమహోత్సవసందర్భమున ఉయ్యాందన తాళ్ళూరుగ్రామమందు బ్రహ్మశ్రీ వ్యాకరణం వెంకటేశ్వర్లుగారి యాహ్వానమ్రింద అత్యంతవినయ విధేయతాపూర్వకముగా జరుపబడి మద్రాసోచేత పక్వాన్న భోజనాది సౌకర్యములతో ప్రేక్షకసభా సభ్యులందరిని ఆమోదమును బడయునట్లు జయప్రదముగా నిర్వహింపబడినదని వ్రాయుటకేమాత్రమైనను వీరిచే నూతనముగానిర్మింపబడిన విశాలప్రాకారముగల శివాలయమంతయు కడు రమ్యముగా నలంకరింపబడి ప్రేక్షకానందము బ్రహ్మాండ సి శైవసహాయసంపదలను బడసి విలసిల్లెను. శ్రీ వ్యా. వెంకటేశ్వర్లుగారు శ్రీ. పా॥ పా॥ సరస్వతీస్వామి వారియనుగ్రహమునకు పాత్రులై రనుట మిగుల పంతోషజనకము.

కార్యక్రమము

వైశాఖ శు ౫ లు (అనగా 10 వ తేదీన) ఉదయమున విద్యార్థుల పరీక్షలారంభ మయ్యెను. 41 మంది విద్యార్థులు హాజరైరి. సంధ్యాకాలమున బ్రహ్మయజ్ఞాది నిత్యకర్మానుష్ఠానవిధులలో పరీక్షలు పేరువేరు స్థలములందు జరుపబడెను. 11 వ తేది సాయంత్రమువకు పరీక్షలు పూర్తియయ్యెను. 12-వ తేదీ వుదయం ప్రాచీన (నూతన) అధ్యాపకుల పరీక్షలును ధర్మకర్తల మండలిలో కొన్ని మార్పులన్నూ జరుపబడినవి. సాయంకాలము సత్కారసభ జరుపబడెను. వేదములను గురించి బ్రహ్మశ్రీ ముదిగొండ వెంకట్రామశాస్త్రులు గారిచేతను గుంటూరు పురోన్నత పాఠశాల సంస్కృతోపాధ్యాయులగు బ్రహ్మశ్రీ పల్లె పూర్ణప్రజ్ఞాచార్యులుగారిచేతను కడుహృద్యముగ నుపన్యసింపబడెను. పిమ్మట రు 1590 లు విద్యార్థులకును అధ్యాపకులకును సన్మానము లీయబడెను. గ్రంథము పూర్తి కాబడిన విద్యార్థులకు జయపత్రము లొసంగబడెను. అన్నివిధముల నుత్తమవిద్యార్థులుగా పరిగణింపబడిన బ్రహ్మశ్రీ ఆజివిల్లి సత్యనారాయణగారికి ప్రత్యేకముగా రు 10 లు పారితోషికము నొసగిరి. అగ్నికార్యాది స్వధర్మానుష్ఠానము లేని విద్యార్థులకు రావలసిన బహుమానములో సగము మాత్రమే యివ్వబడెను. ముఖ్యపరీక్షాధికారులగు బ్ర॥ పెనుమర్తి గోపాలకృష్ణావధానులుగారును సంధ్యావస్సాది ప్రకీర్ణపరీక్షాధికారులుగా శ్రీ స్వాములవారిచే తాత్కాలికముగా నియమింపబడిన బ్ర॥ ఘటం సీతారామావధానులుగారు శ్రీ ముదిగొండ వెంకట్రామశాస్త్రులుగార్లు నిష్పక్షపాతబుద్ధితో పరమేశ్వర ముఖమున సాక్షిగా చూచుచు చేసినపరీక్షలలో నుత్తీర్ణులై జయము లందుకొనిన విద్యార్థులకే రాజాస్థానము లందు తప్పక భగవదనుగ్రహమువలన విజయము చేకూరునని యభిలషించుచున్నారు.

నూతన విరాళములు

శ్రీ రామచంద్రమూర్తిపేరదాతవర్తులగు బ్రహ్మశ్రీ గోపాలని కచ్చియ్యగారు పత్తెనపల్లి సబ్‌మేజస్ట్రేటుగారగు మ-రా-శ్రీ పి. నరసయ్య పంతులుగారి పరోయమున సభ్యుల గమనాగమనములు నిర్వహించబడెను. వేదపండితుల ఉచ్చైస్థానశ్రవణముచేతను పారితోషికములు మున్నగు పత్కారసందర్శనముచేతను శ్రీ స్వాములవారి వచనామృతధారణిచేతను తాత్కాలిక సభాంగణమందు పులకితగాత్రులు, ఆనంద పూర్ణాత్ములు విస్మయావిష్టహృదయులు కానివారు లేరు. ఇట్టి సందర్భమందు తాత్కాలికవిరాళములు శాశ్వత విరాళములు అనేకము లొసంగబడెను.

ముగింపు

ఈసభనుగురించి స్వార్థత్యాగపరులై పాటుపడెడు కార్యదర్శిగారైన శ్రీయుత శేతి సీతారామయ్యగారు ప్రత్యేక ప్రశంసాపాత్రులు. అష్టమ వార్షికనివేదిక చదువబడెను. కొల్లూరునుండి గుంటూరు బ్రాడీపేటకు శ్రీ స్వాములవారిచే రు 5000/తో నూతనముగా నిర్మింపబడిన వేదభవనమునకు కార్యస్థానము మార్చబడినదని ప్రకటింపబడెను పంపన్నులను అత్యంతాభిమానులు అధ్యక్షులగు బ్ర. పిళుపాటి వెంకట్రాయశర్మగారిచే ఈ సంస్థయొక్క సమవార్షికసభను జరుపుటకు తమస్వంతగ్రామమగు కరువది కాహ్వానింపబడెను. ఈ సంస్థ శుక్లపక్ష శశికలవలె ఆచంద్రార్కస్థాయిగా పెంపొంది వేదవిద్యాప్రాశస్త్యమును ఎల్ల దేశములకు చూపెట్టుట కాదర్శభూతమై పరమేశ్వరానుగ్రహముచేనలరారుగాత. (ఒకవిలేఖరి)

అట్లాంటాసభ

ఐరిషు ప్రతినిధులు

డబ్లిను, మే 18:—

అట్లాంటాసభకు ఐరిషుప్రతినిధు లెవరో ఇంకను నిర్ణయము కాదు ముస్లిమ్‌మంత్రులతో 16 గురు ప్రతినిధులను ఐరిషుప్రభుత్వమువారు పంపదలచుకొనిరని తెలియుచున్నది. డివెలరాగారు రాయబారులవెంట పోవ నుత్సహించుచున్నాడు. కాని వెడలుటకు వీలగునో లేదో తెలియదట. ఇటటి రాజకీయముల ధోరణిని బట్టి అంతయు ఏర్పడుననుచున్నారు. (బీమాసర్వీసు)

ఐరిషు ప్రమాణపు చట్టము

సెనెటు దీనిని త్రోసివేయుచో డివెలిరాగారు సెదరటునే రద్దుచేయుట

డబ్లిన్, మే 18:—

గురువారము మూడవసారి చర్చకు ఐరిషుప్రమాణపు చట్టమును ప్రవేశపెట్టనపుడు కార్మికపక్షీయుల యభిప్రాయ మెటులుండునో ఇంకను సందియముగానే యున్నదనుచున్నారు. కార్మికవర్గమువారు ఏకమొత్తముగ చట్టమునకు అనుకూలముగ ఓటుచేతురని కార్మికప్రముఖు లనుచున్నారు. డెయిలు పార్లమెంటులో చట్టము నామోదించిన పిదప దీనిని సెనెటుసభ కంపెదరు. అయ్యది ఈనెల 26 వ తేదిని జరుగును. సెనెటువారి యభిప్రాయ మెటులుండునో యని పలువిధములుగ చెప్పకొనుచున్నారు. సెనెటులో కన్సర్వేటివు లుండుటచే ఈ చట్టమును త్రోసిపెట్టెదరేమో యని అనుకొనుచున్నారు.

సెనెటు గనుక చట్టమును త్రోసివేయుచో డివెలరాగారు పార్లమెంటును రద్దుచేసి సెనెటునే రద్దుచేయుటకు ఎన్నికవర్గమును అడిగెదరట. మరల క్రొత్త ఎన్నికలను సల్పెదరట. అట్టి పరిస్థితు లేర్పడుచో డివెలరా ప్రభుత్వమువారు మరల విజయమును గాంచెదరట. ప్రభుత్వపక్షప్రముఖులు సెనెటువారు కూడ చట్టమునకు ప్రతికూలురుగ నుండరనే అనుచున్నారు. (బీము సర్వీస్.)

మంచూరియా తగవు

జపానులు ఇలానుపట్టణమును పట్టుకొనుట

హార్బిను, మే 18:—

ఇంతవరకును మంచూరియా విప్లవకారులు ఇలాను పట్టణమునుండి పోరుచున్నారు. ఇపుడా పట్టణమును జపానులు పట్టుకొనిరి. మంచుకో ప్రభుత్వ విరోధులనుఆడంచుటలో ఇది గొప్ప సంగతి యనుకొనుచున్నారు. నిన్న 36 జపానులు వధింపబడిరట. (రూటరు)

చోరీలు

రివాల్వరు అపహరింపబడుట

కరాచీ, మే 17:—

6 తోటాల రివాల్వరును 12 తోటాలును అపహరింపబడెను. ఈ రివాల్వరు అబ్దుల్లాఖానుగారిది. ఈయన పోలీసు సబుఇనస్పెక్టరు కరాచీలో మకాముచేసియుండగా నిన్న అపహరింపబడెను. దరియాప్తు జరుగుచున్నది. (ఆ. ప్రె.)

మిడ్నపూరులో అదనపు పోలీసు

డార్జిలింగు మే 17.-

మిడ్నపూరు నగరమందు రాజకీయ హత్యలు హెచ్చుగా నున్నందున అచట త్వరలోనే అదనపు పోలీసుబలము ఏర్పాటు జేయబడును. సదరు పోలీసుబలమున కయ్యెడి ఖర్చును ప్రజలే భరింపవలయును. (ఆ. ప్రె.)

ఏడెను దగ్గరతగులడిన ఫ్రెంచిపాగయోడలో ఎంతమంది బ్రతికిరో తెలియదని ఆనౌకయజమాని తెలుపుచున్నాడు. కాని ఇపుడు తెలిపిన సంఖ్యకును ఓడలో ఎక్కిన సంఖ్యకును సరిపోయిన దనుచున్నారు. ఈ నౌకలో ప్రయాణికులుగ ఆల్బర్ట్ సీజ్, జాతిపమితి ప్రతినిధికూడ ఉండెనట. విద్యుచ్ఛక్తితీగెలు అంటుకొనుటచే నౌక తగులడెననుచున్నాడు. (బీముసర్వీసు)

(8-వ పేజీ తరువాయి)

మదరాసు విశ్వవిద్యాలయము

(౦)

గ్రూపు (3) ప్రకృతిశాస్త్రము
వృక్షశాస్త్రము
ఎవరు కృతార్థులు కాలేదు
జంతుశాస్త్రము

3 వ తరగతి:—2806 2836 3013

భూగర్భశాస్త్రము

3 వ తరగతి:—2682.

గ్రూపు (4) ఫిలాసఫీ

3 వ తరగతి:—2684 2690 2918 3017.

గ్రూపు 5 (ఏ) చరిత్ర ఆర్థికశాస్త్రములు

3 వ తరగతి:—2693 2696 2701 2705 2706 2708 2711 2712 2808 2809 2839 2858 2919 2920 2957 3020 3022.

గ్రూపు 5 (బి) చరిత్ర ఆర్థికశాస్త్రము

3 వ తరగతి:—2784 2841 2850 2871 2872 2896 2961 2962 2953 3023

గ్రూపు 6 ఆంగ్లేతరభాషలు

పరీక్షకుకూర్చొన్న ఒకే అభ్యర్థి కృతార్థుడు కాలేదు.

బి. ఏ. ఆనర్సు ప్రారంభపరీక్ష

1 2 3 5 6 7 8 12 13 16 17 18 19 20 21 24 25 26 28 29 30 31 32 33 34 35 36 37 38 40 42 43 44 45 46 48 50 54 56 64 66 68 73 74 75 78 79 80 85 87 88 89 91 92 93 94 95 96 97 98 99 100 101 103 104 105 106 108 109 111 115 117 118 119 120 121 124 125 128 129 131 132 135 137 138 139 140 141 142 143 144 145 146 147 148 149 150 152 153 154 155 156 157 159 160 161 162 163 165 166 169 170 171 172 173 174 175 176 177 178 179 180 181 182 183 184 189 190 191.

బి. ఎస్. సి (ఆనర్సు)

1 వ పార్టు

1 2 3 5 7 9 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32.

బి. ఎస్. సి

పార్టు 1 (క్రొత్తనిబంధనలు)

3 4 5 6 7 8 ౯ 17 21 23 25 30 31 32 34 37 38 39 40 41 42 44 46 47 48 50 51 54 56 57 58 59 61 67 69 70 71 75 78 79 82 83 85 86 87 88 90 92 93 94 160 161 165 166 170 173 174 191 192 193 194 197 198 200 202 205 206 207 208 210 211 212 213 214 215 216 219 220 222 223 224 225 226 227 235 236 239 241 243.

బి. ఎస్. డిగ్రీ పరీక్ష 2-వ పార్టు.

(క్రొత్తనిబంధనలు)

గణితము

2-వ తరగతి :—178

3-వ తరగతి :—97 98 99 177.

ఫిజిక్సు

1-వ తరగతి :—114 120 253.

2-వ తరగతి :—100 103 104 116 119 244 245 247 252.

3 వ తరగతి:—101 102 105 107 112 115 118 121 179 187 188 246 248 249 250 251.

కెమిస్ట్రీ

1 వ తరగతి:—274.

2 వ తరగతి:—126 257 261 264 269 271 275 277.

3 వ తరగతి:—123 125 127 129 131 132 133 135 183 186 258 265 268 270 272.

బొటనీ (వృక్షశాస్త్రము)

2 వ తరగతి:—137 154.

3 వ తరగతి:—138 139 140 142 145.

జూలలజి (జంతుశాస్త్రము)

2 వ తరగతి:—156 157

3 వ తరగతి:—95 146 155.

జియాలజి (భూగర్భశాస్త్రము)

2 వ తరగతి:—152

3 వ తరగతి:—150 151 153

బి.ఎస్.సి. డిగ్రీ పరీక్ష (ప్రాతనిబంధనలు)

1 వ పార్టు

279.

2 వ పార్టు

3 వ తరగతి:—279 380.

యం.ఏ. పరీక్షా ఫలితములు

బ్రాంచి 4. ఇంగ్లీషుకాకుండా రెండుభాషలు

మొదటి తరగతి:—107.

రెండవ తరగతి:—151.

మూడవ తరగతి:—106 108 109 150 188 189 190.

ఎకనమిక్సులో డిప్లొమా

1 2 3 6 8 9 10 11 12 13 14 15 16.

విషయసూచిక

దేశీయవార్తలు

బొంబాయి అల్లరులలో 100 మంది హతులైరి, 1001 మంది గాయపడిరి. కలకత్తాలో గూడ పోలీసులు తుపాకులు కాల్పవలసి వచ్చెను 7

కేరళ రాష్ట్ర సభాధ్యక్షులు మన్నువారికి కఠినశిక్షలు 7

వైస్రాయి సంఘమునందు మార్పులు-చౌదరి జఫరుల్లాఖానుగారు, సర్ సి. పి. రామస్వామి అయ్యరుగార్లు నియమింపబడుదురు 7

అలహాబాదు నాయకులు పెక్కండ్రు అరెస్టు 7

విదేశవార్తలు

జపాను ప్రభుత్వమునకు సైనికుల అంత్యసందేశము 3

ఫ్రెంచి నావికధ్వంసమునకు కమ్యూనిస్టులే కారణమని సూచన 3

స్థానికవార్తలు

ఆంధ్రపత్రిక

1932 సం॥ మేనెల 18-వ తేది

బుధవారము

జపానుసైన్యపు అంత్య సందేశము

—:(o):—

ఆధునిక రాజ్యాంగవిధానములలో నెక్కడను, సివిలు అధికారులపై మిలిటరీవారు అధికారము జేయుచున్న నిదర్శనము గనిపింపదు. ప్రాచీనకాలమున బాహుబలము కలవారిదే రాజ్యముగ నుండినను, ప్రజాపరిపాలన విధాన మతిశయించిన పిమ్మట, ప్రభుత్వపరిపాలనము సివిలు అధికారుల చేతులలో నుండగ, మిలిటరీవారు సివిలు అధికారులకు లోబడియుండిరి. యుద్ధ మెప్పుడు జరుగవలెనో నిర్ణయించుటకుగాని, సంధి ఎప్పుడు జేసికొనవలయునో నిర్ణయించుటకుగాని, సివిలు అధికారులే బాధ్యత వహించుచుండిరి. కాని, జపానులో భిన్నవిధముగ సాగుచుండెను. ఇటీవల షాంగాయి నుండి జపాను సైన్యము వెడలిపోవలయునని, నానారాష్ట్రసంఘమువారు గోరగ, సైన్యము నటుల ఆజ్ఞాపించుటకు జపాను ప్రభుత్వమునకధికారము లేదనియు, జపాను చక్రవర్తిగారి కట్టి యధికారమున్నను, నానారాష్ట్రసంఘమువారి యాజ్ఞలను శిరసా వహించుట చక్రవర్తి కవమానమగుననియు, ప్రభుత్వమువారు సూచించిరి. తుద కెట్టులేని, జపానుప్రభుత్వమువారు తమ సైన్యములను షాంగాయినుండి దొలగించుటకు సమ్మతించిరి. కాని, ఇట్టినిర్ణయమే జపాను సైన్యమునందు అసంతృప్తి గలిగించియుండునని యూహింప నవకాశముగలదు. జపాను సైన్యమున కలిగినయసంతృప్తి, సైనికులలో సామాన్యముగ వ్యాపించియుండును.

18

1 ఇదియే ప్రధానమంత్రి హత్యకు హేతువై యుండును. ఇది జరిగినవెంటనే మంత్రివర్గము రాజీనామా నిచ్చియుండెను, నూతనయుద్ధమంత్రిని మాత్రము, సైన్యము ముందుగ పేర్కొని యుండుటయు జూడ, జపానునందు వ్యాపించియున్న సైనికప్రాబల్యమున కిది నిదర్శనమని యెంచవచ్చును. నేటివార్తల ప్రకారము, సైన్యాధికారులు జాతీయప్రభుత్వము నేర్పరుపవలయు నని, అంత్యసందేశము బంపినటుల దెలియుచున్నది. పక్షప్రభుత్వ మేర్పడునెడల, తాము యుద్ధమంత్రిని పేర్కొన మని, సైనికనాయకులుసూచించిరట. కావున జాతీయప్రభుత్వ మేర్పడవలయు నను కోర్కె గూడ సైన్యము నుండియే వెలువడెనని యిపుడు స్పష్టమగుచున్నది. యుద్ధమంత్రి, సైనికోద్యోగి గ నుండవలయునను నియమము గలదు. ఇంగ్లండు మున్నగు దేశములలో యుద్ధమంత్రి సైన్యాధికారిగ నుండ నక్కరలేదు. సామాన్య పరిస్థితులలో రాజకీయ వ్యవహారములలో ప్రాముఖ్యము వహించినవారే, యుద్ధమంత్రిగ నియమింపబడుదురు. యుద్ధమంత్రి యుద్ధ వ్యవహారముల గూర్చి సైన్యాధికారులతో సంప్రతించినను, సైన్యము విషయమున వీరిదే అంత్యాధికారముగ నుండును. జపానులో నటుల గాదు. యుద్ధమంత్రి సైనికోద్యోగిగ నుండవలయును. వీరిని నియమించు బాధ్యత సైన్యముపై నిలిచియుండును.

ఇందులకు సైన్యము అంగీకరింపనిచో, యుద్ధమంత్రినియామకము జరుగజాలదు. యుద్ధమంత్రినియామకము జరుగని యెడల, మంత్రివర్గ మేర్పడుట అసంభవమగును. ఆ కారణముచే, సైనికనాయకులు గోరినవిధమున మంత్రివర్గ మేర్పడి తీరవలయును. పక్షాతీత మగు జాతీయ ప్రభుత్వము నేర్పరుపవలయు నని, సైన్యము కోరుటచే, అట్టిప్రభుత్వ మేర్పడి తీరవలయును. లేనియెడల యుద్ధమంత్రి నియామకము జరుగజాలదు. ఆకారణముచే, సైన్యపు యంగీకారము లేని ది, మంత్రివర్గము నేర్పరచుట యసంభవమని, రూటరువార్తలు దెలుపుచున్నవి. ఇట్టి సందర్భములు, ఇతరదేశములరాజ్యాంగ విధానముబట్టిజూచిన, విపరీతముగ దోచినను, జపానువిధానముబట్టి జూచిన, దీనియందు విపరీత మేమియు గనిపింపదు. జాతీయప్రభుత్వము నేర్పరచుట నిశ్చయమని తేలుచున్నది. దీనిని మిలిటరీప్రభుత్వ మని పిలుచుట ఎక్కుడు సమంజసముగ నుండును. సైన్యమువారి యిష్టము ననుసరించి ఏర్పడెడి ప్రభుత్వము, సైన్యమెటులజెప్పిన నటుల నడువకతప్పదు. ఇట్టి విపరీతిస్థితి, జపాను గౌరవప్రతిష్ఠలను కాపాడునా యను సందియ మేర్పడుచున్నది. జపాను నాగరికప్రపంచమున ఉన్నతస్థానము నాక్రమించు చున్నది. అన్నిజాతులవారును, యుద్ధబహిష్కారమును, ప్రపంచశాంతిని కోరుచున్నారు. జపానుగూడ ఇట్టి యాశయముల నామోదించుచున్నది. కాని ఇవి ఫలోన్ముఖమునకు రావలె ననిన, మార్గమొక్కటే కలదు. సైనికప్రాబల్యము తగ్గవలెను. సివిలు అధికారుల యుత్తరువుల ననుసరించి, సైనికోద్యోగులు మెలగు స్థితి చేకూర వలయును. అందులకు ప్రభుత్వవిధానమునందు మార్పుజరుగుట యవసరమయినను, దేశగౌరవము ననుసరించియు, దేశశ్రేయము ననుసరించియు, ఇట్టి మార్పును జపాను చేసికొనక తప్పదు. లేనియెడల, జపాను సైన్యమెటుల గోరిన, జపాను ప్రభుత్వ మటుల నడుచుకొనవలసివచ్చును. ఇట్టి స్థితి నిలిచియుండునంతవరకు, జపాను ప్రపంచశాంతికిగాని, యుద్ధబహిష్కారమునకు గాని, ఫలప్రదముగ తోడ్పడగలుగు నని దోపదు.

స్వదేశ సంస్థానాధీశులు: ఫెడరేషను

బొంబాయిలో జరిగిన సంస్థానసమావేశపు కార్యక్రమముగూర్చి కార్యదర్శి గావించినప్రకటనము జూచిన, సంస్థానాధీశులిట్టి షరతుల ననుసరించి ఫెడరేషనులో ప్రవేశించుటవలన, బ్రిటీషు ఇండియాకు తీరని నష్టము గలుగునని యూహింప నవకాశము గలదు. సంస్థానాధీశులు ఫెడరేషనులో జేరుటకు హిరణ్యాక్షవరములను కోరుచున్నారు. ఢిల్లీ తీర్మానములకు బొంబాయి తీర్మానములు అనుబంధము లని దెలుపబడినను, మొదటివానికన్నను నివి తీవ్రముగనున్నవని గుర్తింపవచ్చును. ఫెడరల్ విధానము నందు సంస్థానాధీశులహక్కులకు ఇసుమంతయు భంగముకలుగగూడదట. ఇక ముందయినను, భంగము కలుగుట కవకాశ ముండగూడదట. సంస్థానముల ఆంతరంగిక పరిపాలనాధికారము చెక్కుచెదరక నిలిచియుండవలయునట. నూతన రాజ్యాంగ విధానమునకు సమ్మతించుటకు పూర్వము, నరేంద్రమండలివారు దీని నంతను పరిశీలించి, రాయబారముల నలుపుటకు హక్కుగలిగియుందురట. నరేంద్రమండలివారే గాక, ప్రతి సంస్థానమును గూడ దీని నామోదించిన గాని, నిది యమలులోనికి రాదట. ఉన్నత ఫెడరల్ శాసనసభలో, ఫెడరల్ కమిటీవారు ఎనుబదిస్థానములను ప్రత్యేకింప గోరిరి. కాని ఇవి యేమాత్రము చాలవనియు, 125 స్థానములను సంస్థానములకు ప్రత్యేకించితీరవలయుననియు బొంబాయి సమావేశము గోరియుండెను. ఎన్ని సంస్థానములు జేరిన పిమ్మట ఫెడరేషనును ప్రారంభింపవచ్చునో, చర్చింపబడెనట. స్వల్పసంస్థానములకు గూడ అర్హప్రాతినిధ్య ముండునటుల గోరబడెను. మొత్తముమీద, సంస్థానములు తమ అధికారములకును, హక్కులకును ఏమాత్రము భంగము కలుగకుండ కాపాడుకొనుచు, ఫెడరేషనులో చేరి, బ్రిటీషు ఇండియా స్వాతంత్ర్యమునకు మాత్రము అడ్డుగ నిలిచియుందు రని యూహింప వచ్చును. ఫెడరల్ విధానమునందు జేరువారందరును, తమ అధికారములను హక్కులను కొంతవరకు కోల్పోయి, సామాన్యశ్రేయముకొరకు పాటుపడ నవసరము గలదు. కాని, సంస్థానాధీశులు సూచించెడి ఫెడరల్ ఏర్పాటు ప్రకారము, సంస్థానములు తమ నిరంకుశాధికారము నేమాత్రము గోల్పోవ నక్కరలేదు. వీని నేమాత్రము విడువ నక్కరలేదు. నష్ట మంతయు బ్రిటీషు ఇండియాకును, లాభము సంస్థానములకును చేకూరగలదు. ఇట్టి ఏర్పాటు ఎన్నటికిని ఫెడరేషను అనిపించుకొనదు. సంస్థానాధీశులు ఫెడరేషను విషయమై తమ యుత్సాహము నేమాత్రము తగ్గించుకొనలేదనుటజూడ, సంస్థానాధీశులు నూతన విధానములో చేరుటకు కారణము, ఎక్కువ హక్కులను సంపాదించి, బ్రిటీషు ఇండియాను అధోగతికి దెచ్చుటకా యని శంకింపవలసియున్నది. ఇంతియ గాక, సంస్థాన ప్రజలు, బ్రిటీషు ఇండియాప్రజలతో బాటు బాధ్యతను కోరుచున్నారు. ఇట్టి బాధ్యతను ప్రసాదింపవలసిన విధి వారుకోరిన ఏర్పాటు ప్రకారము సంస్థానములపై నుండజాలదు. మీదు మిక్కిలి సంస్థానముల ఆంతరంగిక పరిపాలనము చెక్కుచెదరకుండ నిలిచి యుండునట్లు జేయవలసిన బాధ్యత సార్వభౌమునిపై నిలిచియుండును. సంస్థానప్రజల యభిప్రాయము లీ సంస్కరణముల గూర్చి కనుగొనబడకపోవుటచే, ప్రస్తుత దుస్థితి యుదయించినది. సంస్థానప్రజలు, సంస్థానాధీశుల యభిప్రాయముతో నేకీభవింపరనియు, నేడుగాకున్న రేపయినను, వారి కోర్కెను సఫలపరుపక తప్పదనియు, యూహింపవచ్చును. సంస్థానములు రాజోపు ఫెడరల్ ప్రభుత్వమువారి యధికారమునకు లోబడియుండవలెను గాని, మూడవవారికి గాదని, సంస్థానప్రజ లభిప్రాయపడుచున్నారు. ఇంకను బ్రిటీషు ప్రభుత్వ సహాయము గోరుచు, సంస్థానములు తమ ప్రాతమార్గముల ననుసరింప జూచుట, ఫెడరేషను యుద్దేశ్యమునకు భిన్నముగ నుండును. బొంబాయి సమావేశ తీర్మానములు ఫలించునెడల, ఫెడరల్ విధానము కేంద్రప్రభుత్వబాధ్యతను, తద్వారా హిందూదేశ స్వేచ్ఛనుగూడ అడ్డగించుటకు బనికివచ్చును గాని, హిందూదేశాభివృద్ధికి తోడ్పడుననునాశ కవకాశముండజాలదు.

అట్టావాసమావేశము :

ఖయిటానుగారి అభిప్రాయము

హైందవ వాణిక్ప్రముఖుడును కోటీశ్వరుడు నగు డి. వి. ఖయిటానుగారు అట్టావాసమావేశముగూర్చి యొసగిన యభిప్రాయము, గమనింపబడదగియున్నది. అట్టావాసమావేశమువలన, హిందూదేశమునకు నష్టము గలుగునని, వీరు భావించుచున్నారు. ఇండియాప్రభుత్వము వారికి, ప్రత్యేకార్థికవిధానమేమియు లేదు. అందుచే హైందవప్రతినిధు లే యభిప్రాయమును దెలుపవలయునో సూచించుటకు, ఇండియాప్రభుత్వమువారికి సామర్థ్యము గనుపింపదు. బ్రిటీషు వారెటుల గోరిన, ఇండియాప్రతినిధులును అటులనే తలయూపుట దప్ప వేరొకవిధమున సంచరింపజాలరు. ఇంతవరకు, ప్రజాభిప్రాయమునకును, ఇండియాప్రభుత్వాభిప్రాయమునకును అనేక విషయములలో భేదభావము లేర్పడియున్నవి. ఈకారణముచే ఇండియాప్రభుత్వము వారు పంపెడి ప్రతినిధులు ప్రజాభిప్రాయమును వ్యక్తపరుపగల రని నమ్ముట కవకాశము గనుపింపదు. భారతశాసనసభవా రయినను, ఇండియాప్రతినిధు లనుసరింప వలసిన మార్గమును నిర్ణయించుటకు వీలు లేకపోయెను. రాజ్యాంగవిధాన మేర్పడి, ప్రజలకు ప్రభుత్వము బాధ్యత నహించు స్థితి ఏర్పడువరకు, అట్టావాసమావేశమునందు హిందూదేశము పాల్గొనుటవలన, ఇసుమంతయు ప్రయోజన ముండదు. సమావేశములకు వెడలెడి ఇతర ప్రతినిధులు తమ తమప్రజల యభిప్రాయమును దెలుపగలరు. హిందూదేశ ప్రతినిధుల కట్టి యోగ్యత ఏర్పడలేదు. అందుచే, రాజ్యాంగ విధాన ము నిర్ణయముగాకముందు, హిందూదేశముపై ఇంపీరియల్ ప్రిఫరెన్సును జొప్పింప జేయుట ఎంత హానికరమో యూహించుట సులభసాధ్యము. హిందూదేశము ప్రస్తుత సమయమున తన ఆర్థికవిధానమును తాను నిర్ణయించుకొనగలస్థితిలో లేదు. అట్టిస్థితి ఏర్పడులోపల, సామ్రాజ్య వాణిజ్యాభిమాన పద్ధతికి, హిందూదేశము నిపుడే కట్టుబడచేయుచో, రాజకీయ స్వేచ్ఛ లభించిన పిమ్మట, హిందూదేశము తన కిచ్ఛవచ్చినరీతిని ఆర్థికవిధానమును ఏర్పరచు కొనుటకు శక్తిని పొందజాలదు. ఈకారణముచే, అట్టావాసమావేశమునలనను, ఇంపీరియల్ ప్రిఫరెన్సు పద్ధతిమూలమును, హిందూదేశము విశేషముగ నష్టపడును గాని ఎట్టి లాభమును పొందజాలదని, ఖయిటానుబోలు వణిక్సంగవులు అభిప్రాయ పడుటలో విరుద్ధమేదియు గానిపింపదు.

ఇండియా : ఐర్లెండు

ఇండియా ఐర్లెండులకు సామ్యమును జూపుచు, మాంచెస్టరు గార్డియనుపత్రిక వ్రాసినవ్యాసము, బ్రిటీషువారి కన్నులజెరచుట కెంతయు చాలి యుండును. కాంగ్రెసుపక్షమువారిని కారాగృహములందుంచి, రాజ్యాంగవిధానమును తయారుజేసి, ప్రస్తుతోపద్రవమును నివారింపవచ్చు నని, రాజప్రతినిధిగారు తలచినను, త్వరలో నీసమస్య విషమరూపము జాల్చునని, మాంచెస్టరుగార్డియనుపత్రిక దెలుపుచు, ఐర్లెండులో డివెలిరాగారి మూలమున జనించిన సమస్యను నిదర్శనముగ జూపుచున్నది. నిర్బంధవిధానము మూలమున నూతన రాజ్యాంగవిధానమును చిరకాలము సాగించుటకు వీలుండదనియు, గాంధిమహాత్ముడు మున్నగునాయకులతో సమాధానపడి ప్రజాశయములను సఫలపరచుటచేతనే అనుకూలఫల మేర్పడు ననియు, మాంచెస్టరు గార్డియనుపత్రిక హిత వొసగుచున్నది. ఇండియాప్రభుత్వకర్తవ్య మేదియో గ్రహించుట సులభసాధ్య మగును. గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారుగూడ, సర్ సప్రూగారి మార్గము ననుసరించి, స్వల్ప సంస్కరణములను ముందుగ ప్రవేశపెట్టి ప్రజలను తృప్తిపరచుట యసంభవమని, చాటుచున్నారు. మితవాదాభిప్రాయము గూడ, స్వల్పసంస్కరణములతో తృప్తి జెందుట యసంభవ మని, విదిత మగుచున్నది. డాక్టరు టాగూరుగారు ఇంగ్లండుకు బంపిన సందేశము, సఖ్యసమాధానావశ్యకతను సూచించుచున్నది. దీనిని ప్రాజ్ఞులగు బ్రిటీషుప్రముఖులు కొందరు ఆమోదించుచున్నారు. పరిపాలన బాధ్యతను వహించెడి జాతీయ ప్రభుత్వమువారు గూడ ఈ సంగతిని గ్రహించుచో, అనుకూలపరిష్కారము త్వరలో గుదురగలదు. కాని, హైందవ సమస్య యొక్క అంతరార్థమును వీరు గ్రహించినటుల దోపదు. ఈ విషయమై వీరు కాలయాపన జేసినకొలదియు, హైందవ సమస్యా పరిష్కారము దూరమై, హిందూదేశముకన్న ఇంగ్లండుకు ఎక్కువ నష్టమును గలిగించు నని, కరతలామలక మగుచున్నది.

లోథియను కమిటీ శేషము

లోథియను కమిటీవారు తమ పనులను ముగించి, రిపోర్టును పూర్తిచేసినను, దీనికి గాను నియమింపబడిన ఉద్యోగవర్గ మింకను సిమ్లాలో నిలిచియేయున్నదట. ఇంకను మూడుమాసములవరకు ఇది నిలిచియేయుండునట. ప్రస్తుత కార్యములు ముగిసినపిమ్మట, లోథియను కమిటీ నిర్ణయముల ననుసరించి, ఇంకను అన్వేషణ జరుపుటకు, కొంతభాగము నిలిచియుండునట. లోథియనుకమిటీకన్న చిన్నదగు సంఘమొకటి నిలిచియుండి, కమిటీవారి సూచనలనన్నిటిని రూపము దాల్పజేయుటకు బూనుకొనునని, అస్సోసియేటెడు ప్రెస్సు సిమ్లావార్తలు దెలుపుచున్నవి. కాంగ్రెసుపక్షమువారితో సంప్రతింపనికారణముచే లోథియనుకమిటీవారి కార్యక్రమమే నిరర్థక మగుచుండ, లోథియను ప్రభువుగారు ఈ సంగతిని గ్రహించియుండ, దీనినుండి యుద్భవించెడి స్వల్పసంఘపు విచారణవలన, విశేషోపయోగ ముండు నని తలచుట వ్యర్థమనుటకు సందియములేదు.

ప్రాతపాట:

హిందూదేశమునందు సాంఘిక కలహము లుదయింపగనే, బ్రిటీషు పత్రికలును అందు ముఖ్యముగ కన్సర్వేటీవు పత్రికలును, భారతీయులు తక్షణ స్వపరిపాలనార్హులుగారని, దెలుపుటకు ప్రారంభించును. ఇట్టిపాట ప్రాతపాట యగుటచే, ఆశ్చర్యము గలిగింపజాలదు. న్యూసు క్రానికలు పత్రిక, బొంబాయి అల్లరులగూర్చి వ్రాయుచు, హిందూదేశమునకు స్వపరిపాలనమును ప్రసాదింపగోరువారి కీ దృశ్యము మిగుల ఆశాభంగము కలిగించు ననియు, నిరంకుశపరిపాలనమును కొనసాగింపవలసినయావశ్యకత నిది సూచించుననియు, దెలుపుచున్నది. డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక దీనిని గూర్చి వ్రాయుచు, బ్రిటీషు ఇండియా ప్రజలింకను నాగరికమునందు చాల వెనుకబడియున్నారనియు, రాజకీయ సమస్యను పరిష్కరించినను సాంఘికకలహము లడుగంట వనియు, చాటుచున్నది. బ్రిటీషు పత్రికల సిద్ధాంతములు నిజ మని ఎంచినను, బొంబాయి అల్లరులు స్వపరిపాలనము లభించినపిమ్మట జరిగినవి గావు. హిందూదేశము నిరంకుశాధికారము క్రిందట నుండగనే ఇట్టి అల్లరులు జరుగుచున్నవి. ఇంకకుపూర్వము జరిగిన అల్లరులు గూడ నిరంకుశాధికారము నిలిచియుండగనే జరిగియుండెను. ప్రస్తుత పరిపాలన విధానము సాగినకొలదియు, అంతర్వైషమ్యములు పెచ్చుపెరిగి, పోరాటము లతిశయించుచున్నవిగాని, తగ్గుట లేదు. ఇట్టి స్థితిలో ప్రస్తుత పరిపాలనా విధానము అపజయముగాంచెనని తెలుపుట కీనిదర్శనములు పనికివచ్చును. స్వపరిపాలనావశ్యకత నిది చాటుచున్నదీ. పరిపాలనావిధానము వెంటనే మార్పు జెందినగాని, అంతఃకలహములు తగ్గవని విదితమగుచున్నది. బ్రిటీషు పత్రికల ప్రాతపాట, ప్రాజ్ఞు లెవ్వరిలో విశ్వాసము గలిగించునని దోపదు.

హిందూస్థాన్ బ్యాంకు :

కోయంబత్తూరుశాఖ

హిందూస్థాన్ బ్యాంకునకు కోయంబత్తూరులో శాఖ ప్రారంభింపబడె నని వినుట కెంతయు సంతసించెదము. బ్యాంకు మేనేజింగు డైరెక్టరగు విద్యాసాగర పాండ్యాగారు, హిందూస్థాన్ బ్యాంకును కడునిపుణతతో నిర్వహించుచు, రాజధానియందలి పలుతావుల బ్యాంకుయొక్క యుపయోగమును వ్యాపింప జేయుట, శ్లాఘాపాత్రము. కోయంబత్తూరుబ్యాంకును రామదాసు పంతులుగారు ప్రారంభించుట యోగ్యముగ నున్నది. రామదాసుగారు బ్యాంకింగు విచారణసంఘములో సభ్యులుగ నుండి బ్యాంకింగు సమస్యను చక్కగ గ్రహించియుండుటయ గాక, బ్యాంకింగు నిర్వహణముగూర్చి స్వానుభవమును గడించియుండిరి. కోయంబత్తూరుశాఖను ప్రారంభించుచు, హైందవ వాణిజ్యాభివృద్ధికై, హైందవ బ్యాంకింగు సంస్థలను ఎల్లెడలను ఏర్పడుట యవసర మని, పంతులుగారు చాటిరి. ఇంపీరియల్ బ్యాంకు, హైందవవాణిజ్యమునకు తగినంతగ తోడ్పడుటలేదను మొర ఎల్లెడల ప్రతిధ్వనించుచుండుటచే, దేశీయపు బ్యాంకు లిక్కార్యమును నిర్వహించుట కవసరముగలదు. కోయంబత్తూరులో, వ్యవసాయమునకును ప్రత్తి ఉత్పత్తికిని తోడ్పడుటకు, హిందూస్థాను బ్యాంకు ఎంతయు నుపయోగింపగలదు. రామదాసుగారు రాశీర్వదించినటుల, కోయంబత్తూరుశాఖ ప్రారంభదశనుండియు లాభముతో పనిజేయు నని యూహింపవచ్చును.

స్టాకు బాంకుల నధికముగ స్థాపించి, పల్లెలందును, పట్టణములందును గూడ, బ్యాంకింగు సౌకర్యములను వ్యాపింపజేయవలయు నని, రామదాసుపంతులుగారు హెచ్చరించిరి. రామదాసుపంతులుగారి కోర్కె నెరవేరుగాక యనియు, హిందూస్థాన్ బ్యాంకుయొక్క కోయంబత్తూరు శాఖ దినదినాభివృద్ధి గాంచి, అక్కడిప్రజలకు విశేషముగ నుపయోగించుగాక యనియు, గోరెదము.

మాల్టా వ్యవహారములు

మాల్టాలో బ్రిటీషువారిపట్ల ప్రతికూలాభిప్రాయము విశేషముగ వ్యాపించుచున్న దని, వార్తలు దెలుపుచున్నవి. ప్రభుత్వమువారు సభలను నిషేధించుటవలన, ప్రజలలో అశాంతి మిక్కుటమయ్యెను. మాల్టా ఆర్చిబిషప్పుగారు తమ ఆందోళనమును మరల ప్రారంభించిరి. ప్రస్తుత బ్రిటీషు పరిపాలనమున కనుకూలముగ ఎన్నికలలో వోట్ల నీయవలదని, వీరు రోమను క్యాతలిక్కులను గోరిరి. రాజ్యాంగ వ్యవహారములలో మతాధికారి జోక్యము కలుగజేసికొనుటపాడి గాదని, ప్రభుత్వమువారు దెలుపుచున్నారు. తమ కటుల జోక్యము కలుగజేసికొనుటకు హక్కు గలదని, మాల్టా ఆర్చిబిషప్పుగారు తెలుపుచున్నారు. ఇటులజరుగుచో, క్యాతలిక్కులు మాల్టాలోని బ్రిటీషు పరిపాలన విధానమునకు వ్యతిరేకముగ వోటు జేయుటకు వీలేర్పడును. అట్టిస్థితిలో ఎన్నికలనసలే ఆపవలసి వచ్చును. ఇంతకు పూర్వము జరిగినచరిత్రయే, మరల జరుగు నని యూహింపవచ్చును. ముందేమి జరుగునో చూడవలయును.

కేరళ సభాధ్యక్షులకు శిక్ష

18 నెలలు కఠినశిక్ష

కాలికటు, మే 17:—

కె. హష్మింగారు, పబ్లిడివిజనలు మేజస్ట్రేటుగారు నిన్నను కేరళసభాధ్యక్షులగు శామ్యూలు హరూను మున్నగువారికి శిక్షలు విధించిరి.

శామ్యూలు హరూనుగారు, వారి పత్ని, కున్హి శంకరమీనన, కైమాల, శంకరవర్మ రాజాగార్లు మరి ఆర్గురు, కేరళరాష్ట్రసభ జరిపినందుకు 143, 188 సెక్షనులు, క్రి. లా. స. చట్టము 17 (1) ప్రకారమును చెరి 6 నెలలు మొత్తము 18 నెలలు కఠినశిక్ష విధించిరి.

కున్హి శంకరమీనన, శంకరవర్మ రాజాగార్లకు 17 (2) సెక్షనుల ప్రకారము యింకొక ఆరునెలలు శిక్ష విధింపబడిరి. వీరు మొత్తము 2 ఏండ్లు శిక్ష ననుభవింతురు.

శామ్యూలు హరూనుగారు పత్ని, శంకరవర్మరాజాగార్లకు ఎ. తరగతియు, కున్హి శంకర మీనన, కైమలు రామనుమీనన, డాక్టరు గణేశపాయి గార్లకు బి. తరగతియు, యితరులకు సి. తరగతియు ఒసంగిరి. అందరు కన్నూరు పంపబడిరి. (ఫ్రీ ప్రె)

బొంబాయిలో వైమానిక క్రీడాసమాజము

బొంబాయి గవర్నరుదంపతులు సందర్శించిరి

బొంబాయి, మే 14:—

బొంబాయిలోని వైమానిక సమాజమును బొంబాయి గవర్నరు దంపతులు సందర్శించిరి. ఆ సమయమందు వైమానికులు విమానములను చిత్రవిచిత్రముగా ఆకాశమున విహరింపజేసిరి.

సదరు సామాజికులు వైస్రాయిగారు జరిపిన వైమానిక విహారపు పోటీపందెములలో గెల్చినవారి గడించిన బహుమానములను రజతపాత్రలను గవర్నరు దంపతులు సందర్శించిరి.

బొంబాయి గవర్నరుగారు "ట్రివన్స" అను విమానము మీద బొంబాయి నగరముపై ఆకాశ విహారము సల్పిరి. (అ. ప్రె.)

అలహాబాదులో అరెస్టులు

ప్రారంభింపనున్న కార్యక్రమములు

అలహాబాదు, మే 17:—

నేడు పోలీసులు ఎమర్జెన్సీ పవర్సు ఆర్డినెన్సు క్రింద గాబోలు యస్. నందీ రాజేశమ్ పఠక్, చేరీలాల్, బైజ్‌నాథకపూరు, ఓంకారనాథ మిశ్రాగార్లను అరెస్టుచేసిరి. రేపు ప్రారంభింపబడబలసియున్న కాంగ్రెసు కార్యక్రమమునకై ఈ అరెస్టులు చేయబడినవని తెలియుచున్నది. (అ. ప్రె.)

ఆటావా సామ్రాజ్య ఆర్థిక సభ

తీర్మానములు

భారతదేశమునకు నష్టదాయకములుగా నుండును

ఖైయిటన్‌గారి ప్రకటనము

బొంబాయి, మే 18:—

రాబోవు ఆటావా సామ్రాజ్య ఆర్థికసమావేశమునుగూర్చి యభిప్రాయ మడగగా డి. పి. ఖైయిటన్‌గారు ఈక్రింది ప్రకటనము గావించినారు.

ఆటావాసభయొక్క ఫలితములు భారతదేశమునకు ఆపద్ధకరములుగా పరిణమించవచ్చునని వాదియము. మొదటిది భారతప్రభుత్వమువారికి జాతీయపరు ఆర్థికపద్ధతి యానదికి ఒకటిలేదు. కావున దేశమునకు లాభకరమేదో నష్టకరమేదోయని సభా ప్రతినిధులకు తెలుపుటకు ఒక పద్ధతి యేదియును లేదు. ఇంతవరకు జరిగిన విషయములవలన ప్రభుత్వమువారి కార్యములు ప్రజలకోర్కెలకు విరుద్ధముగా పరిణమించినవి జాతీయపరు ఆర్థికపద్ధతి మొకటి లేకపోవుటయేటుండి భారతప్రభుత్వమువారి యాజ్ఞల చొప్పున వర్తించు ప్రతినిధులు దేశక్షేమమును విచారించి చేయజాలరు.

ఇదిగాక, రాజ్యాంగ సంస్కరణలు ప్రక్షేపెట్టబడనున్నవి. కనుక స్థిరమైన నిర్ధారణ లేవియు చేయబడరాదు.

సామ్రాజ్యాభిమాన పద్ధతివలన భారతదేశమునకు నష్టమేగాని, లాభ మేమియులేదని నాదృఢాభిప్రాయమై యున్నది. (ఫ్రీ ప్రె.)

కేప్‌టౌనులో భారతప్రభుత్వమువారి ఏజెంటు

జూన్ ఆఖరువరకు ఆఫ్రికాస్థితిగతులను తెలిసికొనుచుండును

సిమ్లా, మే 17:—

కేప్‌టౌనులో భారతప్రభుత్వమువారి ఏజంటుగా నియమింపబడిన కున్వర్ మహారాజా సింగుగారు జూన్ ఆఖరులోగా ఆదేశమునకు బయలుదేరుట అసంభవమని యిప్పుడు వచ్చిన వార్తల వలన తెలియుచున్నది. ఈమధ్యవారు కేప్‌టౌనులో చేయవలసిన విషయముల నన్నిటిని తెలిసికొనుచుందురు. (అ. ప్రె.)

మైసూరులో మోటారు రైలుబండ్లు

మైసూరు, మే 16:—

మైసూరునుండి నంజనగూడునకు రైలుపట్టాలమీదనే మోటారు బస్సువంటి శకటమొకటి నేటినుండి నడిపింపబడుచున్నది. మామూలు రైలుబండి చక్రములనే కలిగియుండును. పెద్ద మోటారుబస్సువలె శకట ముండును. దీనిపేరు "ఫోర్డు రైలు మోటారు" దీనిలో 40 ప్రయాణికులు కూర్చుండవచ్చును.

ఈ బండి రాత్రిని బొగ్గుతో గాక పెట్రోలు చమురువల్ల నడిపింపబడును. వేగముగా ప్రయాణికులకు రాకపోకల సౌకర్యము నేర్పాటుచేయుటకై యీ రీతిగా రైలుపట్టాలమీద మోటారు బస్సు నడిపింపబడుచున్నది. (అ. ప్రె)

సరిహద్దురాష్ట్ర శాసనసభ

మే 18 తారీఖున ప్రారంభ మగును

అబిత్తాబాదు, మే 17:—

రేపు యిచ్చట ప్రారంభమగు సంవత్సర రాష్ట్రీయ శాసనసభా కార్యక్రమమునందలి ముఖ్య విషయము ఆదాయవ్యయపట్టికా నిషేదనము. 24, 25, 26 తారీఖులలో గ్రాంట్లపై వోట్లుపుచ్చుకొనబడును. 26, 27 తారీఖులలో అనధికార తీర్మానములు, బిల్లులు ప్రతిపాదింపబడును. (అ. ప్రె.)

కాశ్మీరు అరెస్టులు

హర్తాళ్ యింకను జరుగుచున్నది

12, 13 డిక్టేటరుల అరెస్టు

శ్రీనగరు, మే 17—

నిన్నను నాల్గు బహిరంగసభలు జరిగినవి. 12వ డిక్టేటరు శాస్త్రి గుర్తుగారు మాత్రము అరెస్టుచేయబడిరి. హిందూదుకాణముల హర్తాళ్ జరుగుచునే యున్నవి.

నేడు రెండు బహిరంగసభలు జరిగినవి. 13 వ డిక్టేటరు పాంబునాదుగారును మరి యొందరును అరెస్టు జేయబడిరి.

సెంట్రలు జైయిలులోని హిందూ రాజకీయ ఖైదీలు జమూనకు మార్చబడిరి. హిందువుల ఉద్యమముగూర్చి పోలీసువారు మరికొన్నియిండ్లు సోదాలు గావించిరి.

మెహరం శాంతముగ జరిగిపోయినది సున్నీ తెగవారుగూడ మెహరం ఉత్సవములో పాల్గొనిరి. (అ. ప్రె.)

బొంబాయి అల్లరులు

100 మంది హతులైరి, 1101 మంది గాయపడిరి

హిందువులకు అపారమైన ప్రాణనష్టము, ధననష్టము

మొహరంపండుగనాడు 32 మంది హతులైరి

బొంబాయి, మే 17:—

ఈదినం రాత్రి 2 గంటలవరకు హతులైనవారి సంఖ్య 32 గాయపడినవారిసంఖ్య 228; 500 వోట్లు లూటీ జరిగెను. 24 ఇండ్లు తగులబెట్టబడెను. 140 మంది అరెస్టుచేయబడిరి. శనివారం మొదలు ఇప్పటికి 100 మంది హతులైనారు. 001 మంది గాయపడిరి. 225 యిండ్లు దోచబడెను. 80 ఇండ్లు దహనము యైన. 190 మంది అరెస్టు చేయబడిరి. 5 వోట్ల దేవాలయములు మసీదులు చుట్టుముట్టబడెను. (ఫ్రీ ప్రె.)

బొంబాయి, మే 17:—

భేండీబజారులో దుకాణములను లూటీచేయుచు తగులబెట్టుచున్న ముసల్మాను జనము వెళ్లిపోనందున మిలిటరీవారు నుపాకులు ప్రేల్చిరి.

గవర్నరు సంచారము

బొంబాయి గవర్నరుగారు కార్యవర్గమును సమావేశపఱచి, తదనంతరము ఆఫిస్యు లందరితోను పోలీసుకమీషనరుతోను అల్లరిరద్దులందు మోటారుకారులో సంచరించి, అల్లరులవలన జరిగిన నష్టమును తిలకించి వచ్చిరి.

ఒక పోలీసుసార్జెంటు భార్య ట్విన్సు యంగు అనునామెడ భేండీబజారులో మిద్దెపై నుండగా నొక పఠాను లాఠీతో వెంటబడెను. ఆవిడ త్వరత్వరగా వెనుకకు పారిపోవుచుండగా వీథిలో పోవుచున్న సాయుధపోలీసుదళము చూచి, పఠానువానిని వెన్నంటెను. ఒక పోలీసు ఉద్యోగి ఆ పఠానువానిని కాల్చి పట్టుకొనెను.

అల్లరుల సమయమున హత్యలకు పాల్పడిన వారిని ఒక డజను పఠానులను పోలీసులు అరెస్టు చేసిరి. వారి చుట్టును ఐరిషు సోల్జర్లు కాపలా యున్నారు. పఠానులు పారిపోజూచిరి. కాని ప్రయోజనము లేకపోయెను. పఠానులు నల్గురు నుపాకుల మోతలపైబడి గాయపడిరి.

ఇపుడు నిషేధాజ్ఞ అమలులో నున్నది. అందువలన చీకటిపడిన తరువాత అల్లరి కొంత శాంతి చెందినది. (ఫ్రీ ప్రె.)

ఈదివం అల్లరులలో బారియా భవనములందు గల జవేరి సోదరుల వెండి బంగారు దుకాణము దోచబడెను. ఆఒక్క దుకాణములోనే ముసల్మానులవలన రెండు లక్షల రూపాయలకు నష్టము కలిగెను.

కార్మికు లెక్కువగాగల చోట మసీదుప్రక్కనున్న నొక దేవాలయముపై ముసల్మానులజనం డెత్తిరి. దీనితో హిందువులకు ముసల్మానులకు తీవ్రమైన కలహము మాయెను. చివరకు పోలీసులు వచ్చి జనసంకులముపై కాల్చిరి.

సాయంత్రము 4 గంటలలోగా పోలీసులు పదిసారులు కాల్చిరి. మిలిటరీవా రొక్కమారు కాల్చిరి. (ఫ్రీ ప్రె.)

మే 17:—

గవర్నరుగారు హిందూవర్తకులైన సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసు, మురార్జీ గోవర్ధనదాసు, మధురదాసురాపంతీ, శాంతదాసు ఆస్కారన్‌గార్లను పిలిపించి అల్లరులను గూర్చి ఆలోచించెను. వారందరు గూడ ప్రభుత్వము మందముగా వర్తించె ననియు వెంటనే నిషేధాజ్ఞను ప్రకటింపకపోవుట లోప మనియు దుర్ణయుల నందరిని నట్టుపెట్టక ఆలసించుటవలన ప్రమాదమెక్కువాయె ననియు తెలిపిరి.

గవర్నరుపోయి స్వయముగా చూచి హిందువులకు గల్గిన అపారధనసష్టమును ప్రాణనష్టమును తిలకింప వచ్చు ననియు చెప్పిరి. ముసల్మానుల వీధులలో నున్న హిందువులను సంరక్షించి భద్రమైన స్థానములకు జేర్చుటకు హిందూసంఘములకు పోలీసులు సాయపడవలెననియు విజ్ఞాపించిరి. రెండు రోజులుగా హిందువులు పార్సీల సహాయముతో హిందువులను ముసల్మాను వీధులనుండి రక్షించుచున్నారు.

పోలీసు సహాయ మపేక్షించువారి కనుకూలముగా కార్పొరేషను మేయరు అధ్యక్షతను ముసల్మానులు నుగ్గురు, హిందువులు ముగ్గురును గల కమిటీ నేర్పఱచవలెనని గవర్నరు తలంచుచున్నట్లు తెలియుచున్నది. పోలీసు సహాయము గోరువారెల్లరు వీరికి వార్త పంపి, వీరి నుండా సహాయము పొందవచ్చును.

ఇప్పటికిని ప్రభుత్వము తగిన చర్య గైకొనుచుండుట లేదని చెప్పి వేయుటకు సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసుగారు గవర్నరు యొద్దకు రెండవసారి వెళ్లియున్నారు. (హిందు.)

కనడా మంత్రివర్గమువారికి అధికార మివ్వబడు చట్టము

ఆటావా, మే 17—

రాబోవు ఆర్థికబిల్లులను సర్దుబాటు చేయుటకై తగు తీర్మానాలను గావించుటకు కనడామంత్రివర్గమువారికి అధికారమివ్వ చట్టము పార్లమెంటు సమావేశమున ప్రవేశపెట్టబడు ననియు, అత్యవసరపు తీర్పాటు వలయు సంప్రదింపులో వెంటనే అమలులో పెట్టబడునని ప్రధానామాత్యుడు ప్రకటన గావించెననియు తెలియుచున్నది. (యూనైటెడ్ ప్రెస్)

మొహరంపండుగనాడు కలకత్తాలో మొహరం

పోలీసులు కాల్పవలసివచ్చుట

కలకత్తా, మే 17:—

మొహరం సమాప్తించుతోపల చిన్న అల్లరి జరిగెను ఉత్తరవిభాగములో నొకప్రదేశములో మొహరం ఊరేగింపు పోవుచుండగా హిందువుల డాబామీదినుండి ఖర్రవా దెవడో ఒక రాయి పడవేసెనట అంగుమీదట ముసల్మాను లాగ్రహపరచబడి ఇంటిని దొమ్మిచేయ నుద్యమించిరి. పోలీసులు వెంటనే అడ్డముగుచ్చి నుపాకులు కాల్చిరి. 9 మంది కుండ్లు తగిలెను. 20 మందికి అల్లరివలన చిన్నచిన్న దెబ్బలు తగిలెను ప్రీముకమీషనరు హార్లీగారి కొక రాయి గుడ్డపెడి తగిలెను. అతడు ఆసుపత్రి చేరెను.

"ఇదేదో ఆకస్మాత్తుగా జరిగిన చిన్నవిషయము దీనికి జంకుగొన వలసరములేదు" అని పోలీసు కమీషనరు కాల్పునుగారు తెలిపిరి. ఆవీధిలో ఇంకను పోలీసు గస్తులకలదు. అల్లరి కారణ మింకను కాల్పనుగారు నిశ్చయముగా జెప్పజాలకున్నారు. కాల్పల విషయమున నిట్లు తెలియుచున్నది. రాయిదెబ్బతిన్న ఒక కనిస్టీబు స్వయంరక్షణార్థమై ఆరుగుండ్లు కాల్చెను. ఇతని రక్షించుటకై మరొక కనిస్టీబు ఇంకొకసారి కాల్చెను. దెబ్బలు తిని ఆసుపత్రిచేరిన 20 మందిలో ఇద్దరికి తుపాకి గుండ్ల గాయము గలదు ఎవ్వరికిని ప్రమాదము లేదు.

పోలీసు మార్యు దొడ్డ మహమ్మదీయులలో రెండు కక్షులకు కలహము జరిగెను. నల్గురు గాయపడి ఆసుపత్రిచేరిరి. ఇపు డంతయు శాంతముగా నున్నది. (అ. ప్రె.)

అల్లరి కారణం

కలకత్తా, మే 18:—

నిన్న మధ్యాహ్నము జరిగిన అల్లరికారణం హిందూ కుర్రవాడు చేసిన రాయిగాదట ఒక బీడీ దుకాణమువాడు పన్న అడుగబచ్చినవానిపై నొక రాయి విసరెనట. అది గురితప్పి మొహరం ఊరేగింపుపై పడగా, ముసల్మానులది ప్రక్కనున్న హిందువుల యింటినుండి పడెనని తలచి, హిందువులయిండ్లపై రాళ్లురువ్వ నారంభించిరి. పోలీసులు తట్టుకొనజాలక మఱికొంత సేపుబందిని రప్పించి, అల్లరిని అణచివేసిరి. (ఫ్రీ ప్రె)

పునహాలో మొహరం

శాంతముగా గడచిపోవుట

పునహా, మే 17:—

బొంబాయిలో అల్లరులవలన పునహాలో ఇట్టి ఆందోళనము గలుగలేదు. ఈ దినం పీర్ల ఊరేగింపున చాలామంది హిందువులు తిలకించిరి. పోలీసులు సర్వసన్నాహము జేసియుండిరి. (అ. ప్రె.)

అలహాబాదు

అలహాబాదు, మే 17:—

రెండుముసల్మానుకక్షులకు జరిగిన చిన్నఅల్లరి తప్ప మొహరంసందర్భమున మఱెట్టి ఆందోళనము జరుగలేదు. (అ. ప్రె.)

లాహోరు

లాహోరు, మే 17:—

లాహోరులో మొహరం శాంతముగా గడచిపోయెను. పీర్ల ఉద్వాసన ఊరేగింపుల సమయమున పోలీసులు అప్రమత్తులై యుండిరి. (ఫ్రీ ప్రె.)

మైసూరు మహారాజాగారును దివాను మీర్జా ఇస్మాయిల్‌గారును

మైసూరు, మే 16:—

మైసూరు మహారాజాగారు తమ ఆంతరంగిక కార్యదర్శి యగు రాజప్రభాభూషణ టి. తంబుచెట్టిగారితో సహా ఒక నెలదినము నుండియు కీమె నొండిలో మకాముచేసి యుండిరి. నేటి యుదయము మైసూరునకు తిరిగివచ్చిరి.

రెండుతేలిబు పలహాసంఘసభ ప్రస్తుతము కొంతకాలము వరకును నిలిపివేయ బడుటవల్ల దివాను మీర్జా ఇస్మాయిల్‌గారు బెంగుళూరు నుండి మైసూరునకు విచ్చేసిరి. సిమ్లా ప్రయాణము నిలిపివేయబడెను. (అ. ప్రె.)

సర్దార్ రణజిత్‌సింగువై నోటీసు

ఆర్డినెన్సు వెళ్లువరకు విస్తరింపబడుట

లాహోరు, మే 17:—

కాంగ్రెసు కార్యక్రమమందు పాల్గొనకూడదని సర్దార్ రణజిత్‌సింగుగారిపై యివ్వబడిన నోటీసు ఆర్డినెన్సులు వెళ్లిపోవువరకు విస్తరింప [illegible]

మదరాసులో అరెస్టులు

మదరాసు, మే 18:—

నిన్నమధ్యాహ్నము పరిగ 5 గంటలకు, పరపువారము బస్సు నూడలిడనుండి శ్రీయుతులు యస్. బంగారురాజు, కె. సుబ్బారావుగార్లు నాయకత్వమునక్రింద కె. అప్పలస్వామి, విశ్వనాథరాజు, పి. నారాయణస్వామి, ఎస్. పెరుమాళ్లరాజు, జి. పళ్కిరిస్వామి, రామస్వామిరాజు, పి సుబ్బరాజుగార్లు ఉత్సవమును ప్రారంభించిరి. జాతీయపతాక నెగర జేయుచు జాతీయగీతములను యెలుగెత్తి పాడుచూనుచు వేపేరి పోస్టాఫీసువరకును ఉత్సవము సాగినది. దారిపొడవునను కాంగ్రెస్ ప్రచారకరపత్రములు విరివిగ పంచిపెట్టబడుచుండుటచే దారియంతయును కిటకిట లాడిపోయెను. తిరిగి ఉత్సవము జయజయధ్వానములతో మరలునందగ వేపేరిపోలీసుస్టేషనుపట్ల ఇన్‌స్పెక్టరు కొంతమంది పోలీసునిబ్బందితో వచ్చి ఉత్సవమును సాగించుచు ండినవారిని నొట్టుముట్టెను. ఊరేగింపు నాయకత్వమును వహించి యున్నవారికిని పోలీసు ఇన్‌స్పెక్టరునకును హాస్యాయతమగు కొంత సంభాషణ జరిగిన యనంతరము నాలంటీర్లందరును అరెస్టుచేయబడిరి. అనంతరము పతాక పోలీసువశము చేయబడియెను. పిమ్మట వాలంటీర్లను కాలినడకను వేపేరి పోలీసుస్టేషనుకు తీసికొనివెళ్లి రాత్రి 9-30 గంటల కందరిని విడిచివైచిరి.

చూళ సారాదుకాణము పికెటింగు

యస్. సుబ్బరాయన్, పి. రామస్వామి, కె. బోరయ్య, యస్. వరదరాజనుగార్లు నిన్నటి సాయంత్రము చూళ పోస్టాఫీసు సమీపమున గల సారాయిదుకాణముకడ పికెటింగ్ ప్రారంభించిరి. ఇంతలోననే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు కొంతమంది పోలీసులతో వచ్చియుండెను. వందలకొలది జనులు ఆవరిసరముల గుమిగూడిరి. ఇంతలో సారాయి దుకాణము మూయబడియెను. అనంతరము ఆ నలువురును దేవరాజమొదలివీథికి వెళ్లి ఒక గంటసేపు విదేశవస్త్రాలయములను పికెట్ చేసి చీకటిపడినతరువాత తిరిగివచ్చిరి.

స్త్రీలు-పికెటింగు

నిన్న సాయంకాలము ముగ్గురు స్త్రీలు రటను బజారులో విదేశవస్త్ర దుకాణములవద్ద పికెటింగు చేసిరి. పోలీసువారు వారిని అరెస్టుచేసి కమీషనరు కార్యాలయమునకు గొంపోయి, పిదప విడుదల చేసిరి.

గాంధి పత్రికా సంపాదకుని ఆరోగ్యము

జ్వరము నయముగా నుండుట

కడలూరు, మే 16:—

కడలూరు చెరసాలలో 6 నెలల శిక్ష ననుభవించుచున్న 'గాంధి' పత్రికా సంపాదకుడు శ్రీ చొక్కలింగమ్ పిళ్లగారు గత నాలుగురోజుల నుండి జ్వరముచే బాధపడుచుండిరి. జ్వర మిప్పుడు తగ్గినది. (ఫ్రీ. ప్రె.)

తపాలాపెట్టెలు తగులబెట్టుట

పంజాబురాష్ట్రి మంతటికి వ్యాపించుట

లాహోరు, మే 17:—

ఉత్తరములు తగులబెట్టుట పంజాబున కంతటికిని వ్యాపించినది. ద్రావకములు పోయుటవలన నూఢియానా, లూధియానా పట్టణములలో తపాలాపెట్టెలు పాడయిపోయినవి. (ఫ్రీ ప్రె.)

మచిలీపట్నము

(స్వకీయవిలేఖరి)

పోలీసువారు కాంగ్రెసు డబ్బును స్వాధీనము చేసికొనుట

మచిలీపట్నము, మే 15:—

నిన్నటిరోజున పోలీసువారు భారత లక్ష్మీ బ్యాంకులో ఎం. దూరి బాపనయ్యగారి పేర అక్కౌంటులో నిలవయున్న 1200 రూపాయిలు కాంగ్రెసు డబ్బని అనుమానముమీద స్వాధీనము చేసికొనిరి. ఎండూరి బాపనయ్యగారు సదరు బ్యాంకునకు అధ్యక్షులు.

ఫిల్ములీగ్

ఫిల్ములీగ్‌వారి కార్యనిర్వాహక సంఘసభ నిన్నటిదినము అనగా ది 17-5-1932 తేదీని లీగ్ ఉపాధ్యక్షులను డాక్టరు ఆచారీవారి యధ్యక్షతను 14 వ నెంబరు మాంటురోడ్డు భవనములో జరిగెను.

కార్యదర్శి, వీరంకి రామారావుగారి ఉపన్యాసపై, ఈ దినమునదహరింపబడిన తీర్మానములు ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

1. కార్పొరేషన్ బాలబడాది కారియగు ఎస్. యమ్. ఎ. సామద్ సాహేబుగారు, ఎస్. కృష్ణమూర్తి బి. ఎ. గార్లను కార్యనిర్వాహక సంఘసభ్యులుగ చేర్చవలెను.

2. ఫిల్ములసంబంధమైన, విషయములను చర్చించుటకుగాను, ఫిల్ములీగ్‌వారి యాజమాన్యమున కూటమి (Stud cirele meetings) రాబోవు [illegible]

వ్యాయామ క్రీడలు

క్రికెట్టు

భారతీయులకును గ్లామర్గన్ జట్టుకును జరిగినపోటీ డ్రా యగుట

వజీరుఆలీగారు అవుటు కాకుండ 108 పరుగులు గావించుట

లండన్, మే 17—

గత శనివారము కార్డిఫునందు అఖిలభారత క్రికెట్టు జట్టుకును గ్లామర్గన్ జట్టుకును ప్రాంతమైన పోటీ డ్రాతో ముగిసెను. గ్లామర్గన్ జట్టు మొదటి ఇన్నింగులలో 253 పరుగులను 2 వ ఇన్నింగులలో ఇరువురకు 197 పరుగులును గావించి, ఇన్నింగును మానుకొనిరి. గ్లామర్గన్ జట్టువారి రెండవ ఇన్నింగులలో తారన్‌బుల్‌గారు 72 పరుగులను, డైసన్‌గారు 100 పరుగులను గావించిరి. అఖిలభారతజట్టు మొదటి ఇన్నింగులో 194 పరుగులను రెండవ ఇన్నింగులలో నలుగురికి 184 పరుగులను గావించిరి. భారతీయుల రెండవ ఇన్నింగులో వజీరుఆలీగారు అత్యద్భుతముగ ఆడి అవుటు కాకుండా 108 పరుగులను గావించిరి. పాలియ్యగారు 45 పరుగులు గావించిరి. గ్లామర్గన్‌గారు 71 పరుగులకు మువ్వురిని అవుటు గావించిరి. (రూటరు)

* * *

పాలకొల్లు

(ఒకవిలేఖరి)

పాలకొల్లు, మే 17:—

15-5-32 తేదీ ఆదివారమున పాలకొల్లు గ్రామమున మధ్యాహ్నము 12 గంటలకు ముగ్గురు వాలంటీర్లు స్వదేశి జెండా కరపత్రములు పుచ్చుకొని బజారువీథిని బయలుదేరగ, లాఠీచార్జికి లోనయిరి.

తరువాత సాయంత్రము 4-30 నిమిషములకు, పోడూరు వెంకటరత్నము చేబ్రోలు సుబ్బారావుగార్లు అనునిద్దరు వాలంటీర్లు గోపురముదగ్గరనుంచి కరపత్రములతోను జెండాలతోను బజారులదేగి. రెండుమూడువందలజనము పోగుపడిరి. పిమ్మట పోలీసువారు లాఠీచార్జిచేయగ పైవారికి బలమయిన దెబ్బలు తగిలెను.

ఏలూరు

(స్వకీయవిలేఖరి)

కరపత్రములను పంచిపెట్టుట

ఏలూరు మే 12—

దత్తి సీతారామయ్య, తోట నారాయణరావు పురుషోత్తం లక్ష్మయ్య అను మువ్వురు కాంగ్రెసు వలంటీర్లు మొన్న శనివారమునాడు కాంగ్రెసుకరపత్రములను పంచిపెట్టుచు పవళుపేట కాలువ రోడ్డుగుండా పోవుచుండగా వారిపద్దనుండి జేబ్రెస్సులోనున్న కనిస్టేబు జెండాలను, కరపత్రములను లాగికొనెను.

అల్లూరి సత్యనారాయణరాజుగారికి శిక్ష

నరసాపురం జాయింటు మేజిస్ట్రేటు ప్రిచార్డుగారు నిన్నటి దినమున అల్లూరి సత్యనారాయణరాజుగారిపై ఇండియను ప్రెసు ఎమర్జెన్సీపవర్సు ఆక్టు సెక్షను 18 (1) క్రింద పెట్టబడిన కేసునువిచారించి ముద్దాయికి ఆరునెలల కఠినశిక్ష, రూ 200 లు జరిమానా, చెల్లించనియెడల మరి ఆరువారముల ఖైదు విధించిరి.

తోటవిందు

ఈ నెల 15 తేదీని అద్దేపల్లి రైసు మిల్లుయజమానులు అద్దేపల్లి సూర్యప్రకాశరావుపాయుడుగారు అందు బియ్యపు వర్తకులను కలసి తూతా వారి తోటలో విందు చేసిరి. విందునకు ఈ పురమందు గల వర్తకశిఖామణులు, పెద్దలు చాలమంది హాజరైరి.

అల్పాహారపు విందు

నూతనముగా ఈ పురపాలక సంఘమునకు వయసు చేర్మనుగా నెన్నుకొనబడిన శ్రీయుత దామరాజు వెంకటరావు పంతులుగారి గౌరవార్థము ఈ నెల 13 తేదీని డి. డి. ఎస్. ప్రసాదరావుగార్లు పదైరాలు అల్పాహారవిందు గావించిరి. విందునకు పురపాలక సంఘ సభ్యులు, చేర్మనుగారు, మరికొందరు ప్రముఖులు హాజరైరి.

గుంటూరు స్వదేశి ప్రదర్శనము:—

పై ప్రదర్శనము కార్యదర్శి యిటుల వ్రాయుచున్నారు. గుంటూరులో అఖిలభారత స్వదేశి ప్రదర్శనమును జరుపు ఏర్పాటులు పూర్తియైనవి. అంగళ్లు సిద్ధమైనవి. విద్యుద్దీపములు అమర్చబడుట పూర్తియైనది. ప్రదర్శనము జరుగుకాలమున ప్రతిరోజునను సాయంకాలము స్వదేశి గూర్చియు ఆరోగ్యనివారణములను గూర్చియు, మాజిక లాంతరు ఉపన్యాసములు జరుపబడును. రేడియో యంత్రముకూడా అమర్చబడియున్నది. నాయకులచే స్వదేశి ప్రచారమునకు సంబంధించిన ఉపన్యాసము లొసగబడును.

శ్రీయుత స్వామి వెంకటాచలం చెట్టి యం. యల్. సి. గారు రాబోవు 22 వ తేదీని సాయం 6 గం. స్వదేశి ప్రదర్శనము ప్రారంభోత్సవమును సలిపెదరు. 22 తేదీ ఉదయము గొప్ప ఊరేగింపు పురముయొక్క ముఖ్యవీథులలో మేళతాళములతో ఊరేగును. ఆంధ్రులెల్లరు యీ ప్రదర్శనము

ကုန်ကြမ်း

ခြင်္သေ့ပြောင်းလဲခြင်း

ကမ္ဘာ့ကျောက်မီးသွေးဈေးကွက်တွင် ဇူလိုင်လ ကမ္ဘာ့ကုန်သည်များ ကြုံတွေ့ခဲ့ရသော ကုန်ကျစရိတ်ကြီးမားမှုကို ကုန်ကြမ်းကုန်သွယ်ရေးဌာနက ထုတ်ပြန်ခဲ့ပြီး ဖြစ်သည်။

ကုန်အမျိုးအမည်	ကုန်ကျစရိတ် (ဒေါ်လာ)	ပြောင်းလဲမှု (%)
ကျောက်မီးသွေး	၁၂၄.၅	+၁.၂
ကြေးနီ	၈၆.၀	−၀.၄
ပိုးသီး	၃၁.၇	+၂.၈

ကုန်ကြမ်းကုန်သွယ်ရေးဌာနမှ ဒုတိယကုန်းပေါ်ရေကူးတံတားကို ဇန်နဝါရီ ၁၂ ရက်နေ့ ပြန်လည်ဖွင့်လှစ်ခဲ့ပြီး ယာယီကားလမ်းကို ပိတ်သိမ်းခဲ့ကြောင်း ကုန်ကြမ်းကုန်သွယ်ရေးဌာနမှ ကြေညာချက်ထုတ်ပြန်ခဲ့ပြီး ဖြစ်သည်။ ကားများ ဖြတ်သန်းခွင့်ပြုချိန်ကို ညနေ ၄ နာရီ ၁၅ မိနစ်ခန့်ကာလ ကန့်သတ်ထားပြီး ကားတန်းရှည်ကြီးများ ဖြစ်ပေါ်ခဲ့ကြောင်း ကားမောင်းသူ ဦးမြင့်ဆွေ ပြောကြားခဲ့ပြီး ဖြစ်သည်။

ဘဏ္ဍာရေး

ကုန်ကျစရိတ်ကြီးမားမှုကြောင့် ကုန်ကြမ်းတင်ပို့ခ ကျဆင်း

ကုန်ကြမ်းကုန်သွယ်ရေးဌာနမှ ဇူလိုင်လ ကုန်ကြမ်းတင်ပို့ခ ကုန်ကျစရိတ်ကြီးမားမှုကြောင့် ကျဆင်းခဲ့ကြောင်း ကုန်ကြမ်းကုန်သွယ်ရေးဌာနမှ ကြေညာချက်ထုတ်ပြန်ခဲ့ပြီး ဖြစ်သည်။

- ကျောက်မီးသွေး ၁.၂ သန်း
- ကြေးနီ ၄၅,၀၀၀ တန်
- ပိုးသီး ၃,၄၀၀ တန်

ကုန်ကြမ်းကုန်သွယ်ရေးဌာနမှ ကုန်ကျစရိတ်ကြီးမားမှုကို ကုန်ကြမ်းတင်ပို့ခ ကျဆင်းခြင်းအတွက် ရှေ့ဆက်ကုန်ကြမ်းပို့ဆောင်ရေးလုပ်ငန်းများ ကိုယ်တိုင်ကိုင်တွယ်ခြင်း ကုန်ကျစရိတ်

సహకార సంఘములు రిజిస్ట్రేషను ఫీజు

గవర్నమెంటువారి క్రొత్తప్రకటన

(అడవి రామారావుగారు బి. ఏ., బి. యల్.,)

ఏలూరు ఇట్లు వ్రాయుచున్నారు—

ఈ వారము ప్రకటింపబడిన అనగా 3-5-32 తేదీ గల ఫోర్టుసెంటు జార్జి గెజెటులో భూమి తనఖా బ్యాంకులకు సంబంధించిన ముఖ్యమైన గవర్నమెంటు ప్రకటన ఒకటి గలదు. అది యీ ప్రకారము ఉన్నది:—

కో-ఆపరేటివ్ సొసైటీల ఆక్టు 28 శెక్షను ప్రకారం తమ కివ్వబడిన అధికారమునుబట్టిన్నీ ఇదివరలో 20-10-31 తేదీగల ఫోర్టుసెంటుజార్జి గెజెటులో ప్రకటింపబడిన ప్రకటనను కొంతవరకు సవరించుచున్న గవర్నరుగారు మంత్రుల సలహాతో యీ తేదినుండి మూడుసంవత్సరముల వరకు

ఎ. చెన్నపట్నంలో వుండె సెంట్రల్ భూమి తనఖాబ్యాంకుకాని యితరచోట్లవుండే ప్రైమరి భూమితనఖా బ్యాంకులు గాని

బి. సెంట్రల్ భూమి తనఖాబ్యాంకులకుగాని ప్రయిమరి భూమి తనఖా బ్యాంకులకుగాని చెందిన మెంబర్లుగాని ఆఫీసర్లుగాని సదరు బ్యాంకుల వ్యాపారమునకు సంబంధించిన పత్రముల తాము బ్యాంకుల తరపున వ్రాసి యిచ్చినప్పుడు గాని రిజిస్ట్రేషను ఫీజు ఏమిన్నీ యివ్వనక్కరలేదు."

(2) సహకారసంఘములకు సంబంధించిన పత్రములు రిజిస్ట్రేషను చేయుటకు యిదివరలో చాలా సంవత్సరములు ఫీజు ఏమిన్నీ లేకుండానే జరుగుచుండెడిది. దానికి కారణములు సదరు సంఘములు సహకారమును అభివృద్ధినొందించుట కేర్పరుపబడిన పల్లికు బాడీలకటయు యితరులకు అప్పులు యిచ్చునపుడు ఎంకంబరెన్సు సర్టిఫికేట్లు మరియు రిజిస్ట్రారు ఆఫీసులనుండి సాధారణముగా కావలసియుండుటయు మొదలైనవి యున్నవి. పూర్వమునుండి వున్న సహకారసంఘములే గాక యీ మధ్య భూమి తనఖాబ్యాంకులను క్రొత్త మైన్తరు సహకారసంఘములు కూడ అభివృద్ధిలోనికి వచ్చినవి. ఈ బ్యాంకులకు తనఖాపత్రములు రిజిస్ట్రేషను చేయించుకొనుటకును ఎంకంబరెన్సు సర్టిఫికేటులు మొదలైనవి సమకూర్చుకొనుటకును రిజిస్ట్రేషను శాఖవారితో ఎక్కువ అవధర ముండెడిది.

ఇట్లుండగా సహకారసంఘముల నుండిగాక ఇతరులకైన రిజిస్ట్రేషను ఫీజు వసూలుచేసిన మొదలు గవర్నమెంటుకు చాలా రాబడివస్తున్నదని సూచింపబడుటచే గవర్నమెంటువారు 20-10-31 తేదిగల పోర్టుసెంటు జార్జిగెజెటులో సహకార సంఘములుగాక తమ వ్యాపారములలో మామూలు రిజిస్ట్రేషనుఫీజులో సగముఫీజు మాత్రమే తీసికొనవలెనని ప్రకటించి. అందుమీద రాజధానిలో వుండే చాలా సహకారసంఘములును భూమి తనఖాబ్యాంకులును తమవద్ద రిజిస్ట్రేషుఫీజు పుచ్చుకొనుట అన్యాయమనియు సహకారోద్యమము నకును క్రొత్తగావచ్చిన భూమితనఖాబ్యాంకులకును దానివలన చాలనష్టము కలుగుననియు తీర్మానములు గావించి కోఆపరేటివ్ రిజిస్ట్రారుగారికిని గవర్నమెంటువారికిని మహజరులు పంపిరి.

ఆ ఆందోళనకు ఫలితముగనే యిప్పుడు ప్రకటించబడిన గవర్నమెంటు నోటిఫికేషను వచ్చినది. కాని యీ ప్రకటనను పరిశీలించినయెడల అది ఆభూమి తనఖా బ్యాంకులకు మాత్రమే క్రొంతకాలమునకు పుపకారముగ నుండుననిన్నీ, ఆ సమయ పకారముగూడ 8 సంవత్సరములవరకుమా త్రమే వుండుననిన్నీ విశదముకాగలదు. మామూలు సహకారసంఘములకు అనగా కో ఆపరేటివ్ క్రెడిటు సొసైటీలకును, సెంట్రల్ బ్యాంకులకును గవర్నమెంటువారు ఏమిన్నీ యీప్రకటనవల్ల సహాయము చేసియుండలేదు. వాటికి 20-10-31 తేదిగల ప్రకటన వర్తించును. అందుచేత యిప్పటి వలెనే అవి సగము రిజిస్ట్రేషను ఫీజు యిచ్చుకొనవలసియుండును.

భూమి తనఖాబ్యాంకులకూడ కో-ఆపరేటివు సొసైటీల ఆక్టుక్రిందనే రిజిష్టరు కాబడుచున్నవి. అందుచేత వాటికిన్ని సాధారణ సహకార సంఘములకును గవర్నమెంటువారు ఛేదము చూపించవలసిన అగత్యము కనుపించదు. ప్రస్తుతపు ఆర్థిక పరిస్థితులల్లనే సహకారోద్యమము నకు చాల చిక్కులు గలుగుచున్నవి. అందులో రిజిస్ట్రేషనుఫీజు కూడ యిచ్చుకొనవలసినదని జ్ఞాయపడిన యెడల పుద్యమమునకును దానికి సంబంధించినవారికిని చాల నష్టము కలుగగలదు.

కాబట్టి గవర్నమెంటువారు పైనచెప్పిన ప్రకారము భూమి తనఖాబ్యాంకులకు మాత్రము 8 సంవత్సరములు కాలమే రిజిస్ట్రేషను ఫీజు లేకుండ చేయుటకు బదులు పూర్వమువలెనే అన్ని సహకారసంఘములకును ఏకరీతిగ రిజిస్ట్రేషను ఫీజున్ను లేకుండ చేయుటకు రాజధానిలోని సహకారసంఘములన్నియు సత్రమందోళన జరుపకలెను. గవర్నమెంటువారును సంగతులన్నియు పరిశీలించి సహకారసంఘములయొక్క కోరిక సహేతుకమైనదని గ్రహించి రిజిస్ట్రేషను ఫీజు పూర్తిగా అన్ని సహకార సంఘములమీదను తీసివేసెదరు గాక యని కోరుచున్నాను.

మానవజీవితము—భగవద్గీత

(5)

కర్మయోగాభ్యాసమువలన ఫలమేమి?

కర్మయోగ మభ్యసించుచు మానవుడు జీవయాత్ర గడుపవలసినదిగా శ్రీకృష్ణపరమాత్మ గీతాశాస్త్రమునందు శాసించెనని లోగడ తెలిపియుంటిని. ఈ కర్మయోగ మభ్యసించుటవలన యేమి ప్రయోజనము? ఈయోగము ఒకజన్మలో పూర్తి చేసుకొనుటకు వీలగునా? కర్మయోగాభ్యాసము చేయుచుండగా శరీరము విడువ వలసివచ్చినచో చేసిన పనియంతయు వృథాపోవునా లేక ఏమైనా లాభించునా యను విషయములు మనము తెలుసుకొనవలసియున్నది. గీతాశాస్త్రమం దీవిషయములను పరమాత్మ యెట్లు తేల్చినదియు నీవ్యాసమునందు విచారించుచున్నాను.

ఈ కర్మయోగమార్గమునందు ఒకసారి ఆరంభింపబడిన కర్మకు నాశనము సంభవించదు. విఘ్నములు రానేరవు. ఈ ధర్మము కొంచమైనను ఆచరించినచో గొప్ప భయమునుండి రక్షించును.

"నేహాభిక్రమనాశోస్తి ప్రత్యవాయో నవిద్యతే
స్వల్పమప్యస్యధర్మస్య త్రాయతే మహతో భయాత్."
(గీ. 2-40.)

ఒక జన్మయందు సిద్ధింపకపోయినను చేసిన కర్మ వృథాపోక మరుసటి జన్మయందు పయోగించును. అట్టి పురుషు డెప్పుడును వినాశమొందడు మంచికర్మలు చేయువాడు యెన్నడు దుర్గతిం పొందడు. యోగభ్రష్టుడైనవాడు పుణ్యకర్మలు చేయువారికి లభించు స్వర్గాదిలోకములు పొంది అచ్చోచాలాకాలము నివసించి అనంతరము పరిశుద్ధులకు శ్రీమంతులగు మనుజుల జన్మించును కాకున్నచో బుద్ధిమంతులైన కర్మయోగుల కులమందే జన్మించును. యిట్టి జన్మ మిక్కిలి దుర్లభమైనది.

"పూర్వదేహజబుద్ధిసంయోగం లభతే తత్రయతతే చభూయః సంసిద్ధౌ కురునందన"
"పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోపిసః"
(గీ. 6-43, 44)

కర్మయోగమును తెలుసుకొనవలయును యిచ్ఛ కలిగినను వాడు శబ్దబ్రహ్మంకంటె పరమును దానిని జేరును. ఒక్కసారి యీ జిజ్ఞాస కలిగినదేని యీ జన్మయందు కాకపోయినను అందే జన్మలో నైన పూర్ణమైన సిద్ధిని సంపాదించుకొనగలడు.

"జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతి వర్తతే."
(గీ 6-44)

శబ్దబ్రహ్మ మనగా వైదిక మగు ఆజ్ఞయాగాది కామ్యకర్మ లని అర్థము. శబ్దబ్రహ్మము పరమైనది నిర్గుణ బ్రహ్మము.

కర్మయోగి యోగ మభ్యసించుచు ప్రయత్నముచేయుచు వుండగా పాపములనుండి విముక్తుడై అనేక జన్మములనొంది సంసిద్ధుడై చివరకు ఉత్తమగతిని పొందును, అనగా మోక్షప్రాప్తియగును.

"ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంసిద్ధ కిల్బిషః
అనేకజన్మ సంసిద్ధ స్తతోయాంతి పరాంగతిం."
(గీ 6-45)

"బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్మాంప్రపద్యతే వాసుదేవస్సర్వమితి సమహాత్మా సుదుర్లభః"
(గీ 7-19)

ఏమని కర్మయోగ యుక్తుడగునో అతడు బ్రహ్మమునొందుటకు ఆవశ్యకుండ దని 5 వ అధ్యాయము 6 వ శ్లోకములో భగవంతుడు తెలిపియున్నాడు. "యోగ యుక్తోమునిర్బ్రహ్మ నచిరేణాధి గచ్ఛతి."

గుహ్యము లన్నింటిలోను గుహ్యమగు శాస్త్రము తనచే చెప్పబడియె ననియు దానిని తెలుసుకొనుటచే మనుష్యుడు బుద్ధిమంతుడై కృతకృత్యుడగు నని 15 వ అధ్యాయము 20 శ్లోకములో పరమాత్మ వివరించినాడు.

"ఇతి గుహ్యతమం శాస్త్రమిదముక్తం మయానఘ ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్ కృతకృత్యశ్చ భారత" ఎవడు గీతాశాస్త్రవిధిని వదలితన యిచ్ఛచొప్పున చేయుచున్నాడో వానికి సిద్ధి లభింపదు. సుఖములేదు. ఉత్తమగతియు లభింపదు. కావున శాస్త్రప్రమాణముగ కర్మలం జేయుట యీ లోకమున మనకు కర్తవ్యము.

"యఃశాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః
నసిద్ధిమవాప్నోతి నసుఖం నపరాంగతిం"
"తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తేకార్యాకార్యవ్యవస్థితౌ
జ్ఞాత్వాశాస్త్రవిధానోక్తంకర్మకర్తుమిహార్హసి"
(గీ 16-23-24)

కావున గీతాశాస్త్ర మందలి ఉపదేశానుసారముగ దోషములు పెంచుచు కాలక్షేపము చేయక శ్రద్ధతో కర్మల నాచరించువారు కర్మబంధములనుండి ముక్తులగుదురు. అనూయపరులై యీగీతామతము ననుసరించనివారు సర్వజ్ఞాన విమూఢులై అవివేకులై చెడిపోవుదురు.

"యేమేమతమిదం నిత్య మనుతిష్ఠంతి మానవాః శ్రద్ధావంతో నసూయంతో ముచ్యంతే తేపికర్మభిః
"యేత్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మేమతం సర్వజ్ఞాన విమూఢాం స్తాన్విద్ధి నష్టానచేతసః" [తం
గీ. 3-31, 32.)

ఈ పైవివరములవల్ల తేలిన దేమనగా, శ్రీకృష్ణపరమాత్మమతములో కర్మయోగాభ్యాసమే మోక్షమార్గ మనియు దానినవలంబించినచో యీ జన్మలో కాకున్నను మరియొక జన్మలోనైనను పూర్ణసిద్ధిని పొందవచ్చునని యు, కర్మయోగిచేసిన పత్కర్మకు జన్మ మారిపోయినను నష్టమురావదనియును, జిజ్ఞాసయితము కల్యాణకారకమనియు, కర్మయోగియోగమునకు భ్రష్టత్వముకలుగునేమో నని భయపడవలసిన నవసరము లేదనియు దృఢముగా నిరూపింపబడినది. కర్మయోగి యేవిధముగను అధైర్యము చింతపడనవసరములేదు. ఈ కర్మాయోగాభ్యాసములోని వివరములన్నియు రాబోవు వ్యాసములలో నిరూపించెదను.

దిట్టకవి రామకృష్ణయ్య,
గుడివాడ

భీమవరం

మాగ్రామపు, యు. యల్. సి. మిషన్ హైస్కూలు హెడ్ మాష్టరు మ॥ రా॥ శ్రీ ఎ. పేరుపట్టాన్, బి. ఎ. యల్. టిగారికి గుంటూరు కాలేజి హైస్కూలునకు బదిలీకాబడిన సందర్భములో సదరు హైస్కూలు ప్రాతవిద్యార్థి సంఘము వారు వారిని ఈనెల 14 వ తేదీని మ॥ రా॥ శ్రీ వేపా కామేశంపంతులు బి. ఏ. గారి అధిపత్యమున ఆంధ్రాంగ్లముల పీడోక్కలుపత్రముల నొసంగి, స్వల్పాహారములతో సత్కరించి, ఆసందర్భములో ప్రాతవిద్యార్థులయిన మ॥ రా॥ శ్రీ కూనసెడ్డి కృష్ణంరాజు, మ॥ రా॥ శ్రీ కస్తూరి గణపతి, మ॥ రా॥ శ్రీ కలిదిండి వెంకటనరసింహరాజుగార్లు పేరుపట్టాన్‌గారి అతీతమయిన బోధనాకౌశల్యము నుగురించి మాటలాడుచు వారిబదిలీ భీమవరం పురవాసుల కందరకు చాలవిచారకర మయిన సంగతి యనియు వారివలె వివిధతరగతులకు, వివిధపాఠములను, కాలమనియు, అశాలమనియు, గణింపక బోధించు నుపాధ్యాయు డుండబోడనియు మాట్లాడుచు వారివిచారమును వెలబుచ్చిరి. పిదప ఈ స్కూలులోనే ఉపాధ్యాయులయిన మ॥ రా॥ శ్రీ పోదూరి జోగయ్యగారు మాటలాడుచు సదరు పేరుపట్టాన్‌గారు పెక్కు ఉపాధ్యాయులవలెగాక పుట్టుకతోనే వీరుపాధ్యాయు లనుమాటలను వ్యక్తీకరించిరి. తరువాత మ॥రా॥శ్రీ గంధం వెంకయ్యనాయుడు బి. ఎ. బి. యల్. గారున్నూ, డాక్టరు చెన్నాప్రగడ సుబ్బారావు యల్. యమ్. యస్. గారున్నూ, పేరుపట్టాన్‌గారి ఆత్యద్భుత బోధనాగరిమను గురించి మాటాడుచు వారి నిరాడంబరజీవితమును, వారికి విద్యార్థులందున్న అతీతమైన ప్రేమనుగురించియు కొన్నిదినములతో సభవారి హృదయములు కరగునట్లు మాట్లాడుటయేకాక సదరు పేరుపట్టాన్‌గారి బదిలీవిషయమై విచారించుచున్న పాతవిద్యార్థుల నట్లువిచారించుట సహజమయినను, ఇట్టిమనుడు తన పైపుణ్యమునుగుంటూరువంటిపురమునందు వెదజల్లుట కేగుచున్నతని మనములందెలమ త్రమ కుండ నవసరము లేదనియు చక్కని వాక్యముల బాలురకుద్బోధజేసిరి. పిమ్మట పేరుపట్టాన్‌గారు చక్కని శైలిని మాట్లాడిరి. వారు పాతవిద్యార్థులు పలికిన పలుకులకు కృతజ్ఞత జూపుచు మనపుని శీలమునకు నిరాడంబరత్వమును నిజమయిన జాతీయతయు ముఖ్యమని నుడువుచు వారి స్కూలునుండి వెడలిన ప్రతిబాలుడును తన్నాదర్శనిగా దీసికొని యీ హంకారములను గ్రహింతురు గాక అని కోరిరి. పిదప అధ్యక్షులయిన శ్రీ కామేశంపంతులుగారు (తహశీలుదారు, భీమవరం) సహజసుళ పాండిత్యమున మాట్లాడుచు విశాఖపట్నంలో పేరుపట్టాన్‌గారివద్ద విద్య లేను కూడ నభ్యసించితి ననియు, వారి పామర్థ్య మద్భుతమనియు, వారివలె ప్రతి తరగతికి ప్రతిపాఠమును జెప్పగలవా రుండు టరుదనియు, వారి నాంగ్లకవిత్వ మండుయున "వర్డ్స్‌వర్తు"తో సరిపోల్చవచ్చునని మాట్లాడిరి. పిదపఅధ్యక్షునకును, పేరు పట్టాన్‌గారికిన్నీ, పాత విద్యార్థి సంఘము తరపున వందనశతముతో సభముగిసెను. ఈ సందర్భములో పాతవిద్యార్థుల జ్ఞాపకార్థము యీ పేరు పట్టాన్‌గారికి ఒక వెండికంచమున్నూ రెండు వెండిగ్లాసులున్నూ బహుమతిగా నివ్వబడెను. వారి పాతవిద్యార్థియున్నూ యీ తాలూకా బోర్డు ప్రెసిడెంటుగారున్నూ అంటున శ్రీ గన్నా బత్తుల రంగారావుగారి సందర్భమునే యింకొక రజత పాత్రమగూడా నొసంగిరి.

సం॥ శ్రీ॥ ప్రసాదరావు బి. ఎ.
భీమవరం 16-5-32

హిందీ గ్రంథములు

హిందీబాలశిక్ష

తెలుగు తెలిసినవారందరును స్వయముగ హిందీ నేర్చుకొనుటకు అనుకూలించులాగున సంగ్రహించి యున్నారము. వెల 0-6-0

హిందీ మొదటివాచకము 0-6-0

హిందీభాషను ఉచ్చరించువిధములు తెలుగున వివరించియున్నది. తపాలఖర్చులు ప్రత్యేకము.

మేనేజరు, ఆంధ్రపత్రిక, మదరాస్.

శ్రీపాదశంకరుగారు మున్నగు వాలంటీర్ల శిక్షపైని అపీలు

మదరాసు హైకోర్టువారి తీర్పు

మద్రాసు, మే 17:—

శ్రీపాదశంకరు, సంతానం సుబ్బయ్యరుగార్లు క్రిమినలు లా సవరణ చట్టము 17 (1) శెక్షను ప్రకారము శిక్షింపబడిరి. దీనిమీద వీరు హైకోర్టులో పిటిషను దాఖలు చేసిరి. వీరి పక్షమున కె. యస్. జయరామ అయ్యరుగారు వాదించిరి.

"ఈకేసు యీరోజున పూర్తియగునట్లు కనుపించదు. దీనిని తిరిగి వేసవి సెలవులయిన తర్వాత తీసికొనవలసి వచ్చును. అప్పటికి శ్రీపాదశంకరు, సంతానంగార్ల శిక్షయు పూర్తియగును. అప్పుడు శిక్షలో మార్పులు చేసినను ఫలితమేమియు నుండదు. జామీను యివ్వబడిన సుబ్బయ్యరుగారి శిక్షలో యిటుపైని అతడు అనుభవించవలసిన శిక్షను మీరు రద్దుపరచినచో యీరివిజను పిటిషనును నేను వదలుకొందును" అని జయరామ అయ్యరుగారు విన్నవించిరి.

అందులకు గవర్నమెంటు ప్రాసిక్యూటరు సమ్మతించ ఆప్రకారము తీర్పు చెప్పిరి.

అంగలూరు

అగ్ని ప్రమాదము

ఆన 1932 వ సంవత్సరము మేనెల 11వ తారీఖు బుధవారము రాత్రి పదిగంటలకు, అంగలూరు గ్రామములో జనువకాడ గల యొక గడ్డివామికి నిప్పంటుకొనెను. రమారమి యేడెనిమిది వందలు జనులు వచ్చిరి. గాని యీ గడ్డివాము గ్రామమున కాలు ఫర్లాంగుల దూరములో నుండుటచేతను సమీపమున నీరు లేకపోవుటచేతను వచ్చినవారు చూచుట తప్ప యార్పుటకు వీలులేకపోయెను. నిప్పులపెట్టె వామియొద్దనుండుటచే విరోధి యెవడో పుల్లగీసి యంటించి యుండవచ్చునని తెలియుచున్నది. నష్టము మూడు వందల రూపాయలవరకుండును.

శ్రీ జనార్దన స్వామివారి మష్టమ వార్షికోత్సవము

మేనెల 18 వ తారీఖు సోమవారమునుండి 22-వ తారీఖు అదివారమువరకు విన్నకోటలో వేంచేసియున్న శ్రీ జనార్దనస్వామివారి మష్టమ వార్షికోత్సవము మహావైభవముగా జరుగును. 16 వ తారీఖు సోమవారమున ఉదయము స్వామి వారి శిఖర గరుడప్రతిష్ఠలు జరిగెను. రాత్రి సీతాకళ్యాణము హరికథా రూపముగా జెప్పబడెను.

కోగంటి దుర్గామల్లి కార్జునరావు

తామర తైలము

ఎటువంటి దురదనైనను, ఎన్నిదినములనుండి యుండినను, మూమందును మూడుపూటలు ఉపయోగించినంతనే మటుమాయమగును. యేవిధమగు మంటలు యుండవు. ఉపయోగించువిధము మందు వెంటను పంపెదము. ధర 0-6-0. తపాలఖర్చులు ప్రత్యేకము.

అమృతాంజనండిపో, మద్రాసు.

ఇది మీ రక్తమును
పరిశుభ్రముగా కాపాడును

BURGOYNE'S IODISED SARSAPARILLA

ప్రపంచఖ్యాతి గనినట్టియు, మధురమైనట్టియు, రక్తమును శుభ్రపఱచునట్టియు, నీయౌషధము, కురుపులు, ఎక్జిమ, చర్మవ్యాధులు, వ్రణములు, కాలిపుండ్లు, గండమాల, వాచిన గ్రంథులు మున్నగువాటికి దివ్యమైనచికిత్స. మొదటిమోతాదు వల్లనే గుణము నిశ్చయము. నేడే కొనుడు. స్వచ్ఛమైనదనీ నిర్ధారణకు, సీసామీద బర్గాయిన్సు పేరును గమనింపుడు.

కెమిస్టులు, డీలర్లు అందరివద్దను దొరకును.

BURGOYNE BURBIDGES & CO., Ltd.
Manufacturing Chemists, London, E. 6.
(E) Est. 1741

ఈపాలిష్ చాలకాల ముండుటయేగాక
చక్కగా ప్రకాశించును

కోబ్రా పాదరక్షలను దీర్ఘకాల ముండునట్లు చేయుటయేగాక ప్రకాశింపజేసి, చర్మమును మెత్తగ నుంచును. ప్రతినిత్యము కోబ్రాతో తుడుచుచుండిన పాదరక్షలు చాలకాల ముండును.

Made in Black, Brown and Dark Tan (stain)



COBRA
BOOT POLISH

Agents:
విల్సన్ అండ్ కో., మద్రాసు.

I-CBP 23-51

పాళ్యపు వెంకటాచల పండితులవారి ఆయుర్వేదీయ సిద్ధౌషధములు

పాళ్యపు వెంకటాచల పండితులవారి కష్టాలయాలిప్రక్షు

ఈమాత్రలను ప్రతిదినము తాంబూలముతోగాని, విడివిడిగాగాని 1-2 న్ను ఉపయోగించుచు వచ్చినయెడల, నోరు చాలాసేపు సువాసనగా నుండి, కఠినతరాహారములు జీర్ణమై, అంటువ్యాధులుచేరక, రక్తము దోషరహితమై వృద్ధియగును. పిల్లలుమొదలు ముదుసలివారి వరకును శీతము, జలుబు, దగ్గు, గోరలు, చలిజ్వరము, జ్వరము, అగ్నిమాంద్యము, శీతవాత బాధ, మలబద్ధము మున్నగు ఇంక అనేకవ్యాధులు పరిహరమగును. వ్యాయామము చేయ నవకాశములేని స్త్రీపురుషులకు సంజీవి. 300 మాత్రల సీసా 1-8 4 అ.

మధుమేహ వ్యాధి నివారక తైలము.

ఎండపగుళ్లు విడుపును కాపుసంధుట, తలజేడిమి, కండ్లుమంధుట, నిదుర పట్టనందుట, అకాలమందు తేమట వగైరా దీనిచే నయమగును. 4 డా సీసా అ 3, 8 డా రు. 1. మద్రాసులో ఏజంట్లు:—

వ్యాం & కో, 6 బందరువీధి, మద్రాసు.

ఎ. పి. ఆర్డరులకు విలాసము:- శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు. 3

తాళ్ళపాక తాంబూలపత్రిక బేజవాడ

"ఆయుర్వేద గ్రంథములలో ప్రస్తుతము ఇట్టివి లేవని పొగడబడుచున్న"—ఆయుర్వేదామృత రత్నాకరం రు. 3-0-0 లు—ఆంధ్ర వైద్య రత్నావళి రు. 2-0-0—భస్మ ప్రకాశిక రు. 1-0-0—చికిత్సాస్థానము రు 6-0-0 లు—అనుభవదీపిక రు. 1-0-0. క్లోరోసు ఉచితము. (3)

సాంఘికనముదాయమునందు, కామినియా నూనె నుపయోగించినవా
రెవరునుగూడ మంచిది కాదని చెప్పియుండలేదు.

ఒక వస్తువువిషయమై సహజము లెట్టి యభిప్రాయము గలిగియున్నదియు, ఆవస్తువు వాడుకనుబట్టి యెక్కువగా తెలియగలదు. పూర్ణత్వమునకును, అభిన్నత్వమునకును అనేకసంవత్సరములనుండి పేరుగాంచిన రకమే ఎక్కువ విక్రయమగును.

తలనూనెలలో కెల్ల

కామినియా నూనె (రిజిస్టర్డు)
శ్రేష్ఠమైనది

భారతదేశ సంప్రదాయముల ననుసరించి తయారుచేయబడిన తలనూనెలకెల్ల కామినియానూనె అగ్రస్థాన మలంకరించినది. ఎందువల్లననగా, క్రమమైన తలనూనెయం దేమేమి చేర్చబడవలెనో, అట్టి ఆవశ్యకమైన పదార్థము లన్నిటిని చేర్చి కామినియానూనె యేకాగ్రతతో తయారుచేయబడినది.

గుణములు:—శరీరమునకు పోషణ నిచ్చి బాగుగా, మృదువుగా, అందముగా, ఆరోగ్యముగా పెంచును. వెంట్రుక లూడనీయదు. తలను, మెదడును చల్లబరచి సౌఖ్యమును గలిగించును. సుగంధపరిమళములు, దివ్యమైన ఔషధులను చేర్చబడినవి.

ధరలు:—సీసా 1-కి రు. 1—0—0 వి. పి. చార్జి 8 ప్రత్యేకము.
8 సీసాలకు రు. 2—10—0. వి. పి. చార్జి 12 ప్రత్యేకము.

పుష్పోద్యానవనమును జేబునం దుంచుకొనుడు.

ఓటో దిల్‌బహార్ (రిజిస్టర్డు)
చిన్నసీసాల నెప్పుడైనను చూచితిరా?

ఆ సీసానుండి ఒకచిన్నబొట్టును క్రింద వైచినయెడల, పువ్వనమలనుండి తాజాగా తెచ్చిన కొన్నివేలపువ్వుల సువాసన నొసంగును.

మేము చెప్పినమాటలందు మీకు నమ్మకము లేనిచో, రెండణాల స్టాంపులను తపాలాచార్జీకొఱకు కంప్లీనమూనా బుడ్డిని తెప్పించికొని పరీక్షించి చూడుడు. జేబునందు పువ్వనము నుంచుకొని ఆనందింపుడు.

మీకు పీ అగునట్లే వెలల నేర్పరిచినాము

ధరలు:— 1/1 ఔన్సు బుడ్డి 1-కి రు. 2—0—0. 1/2 ఔన్సు బుడ్డి 1-కి రు. 1—4—0
1 డ్రాము ,, ,, రు. 0—12—0. 1/4 డ్రాము ,, ,, రు. 0—8—0
పోస్టేజి, ప్యాకింగ్, చార్జీలు ప్రత్యేకము 6 అణాలు. నమూనాసీసా 1-కి 2 అణాలు.
సోల్ ఏజెంట్సు:— ఓటో దిల్‌బహార్ నమూనాలు ఒక్కొకటి 2 అణాలు.

ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండు కెమికల్ కంపెని,
285, మార్కెట్ తపాలపెట్టె నెం. 2082 బొంబాయి నెం. 2 రు.

గోదావరి పుష్కర నిర్ణయము

మఘానక్షత్రప్రథమకలయందు సింహరాశ్యాదియందు గురుడు ప్రవేశించినట్లు ఏడవయామున భూమండలవాసులకు గనుపించునో ఆసమయమున పుష్కరప్రవేశము. దీనిని తెలియుటకు సూర్యాద్యార్ష పౌరుష సిద్ధాంతములందు గలవు. ఆధునాధునిక సిద్ధాంతములచే చేయబడిన గణితగ్రహములు కాలవశముచే ప్రత్యక్షనిరుద్ధము లగుటచే ప్రాచీనులు దృక్సిద్ధ, గణితాగతగ్రహముల యంతరమును గనుగొని బీజముగా చెప్పిరి. ఈ బీజమును అనేక గ్రంథకర్తలు వారి ప్రత్యక్షతనుబట్టి అనేకవిధములగ జెప్పిరి. అట్టి బీజభేదమునే ప్రాచీనగ్రంథములచే పుష్కరప్రవేశ మనేకవిధము లైనది.

ప్రకృతము వైదేశికులను తమవేళాల అజ్జైవ్టరీలయందు పరిశీలించుచు నాటికపంచాంగము (నాటికల్ ఆల్మనిక్కు)ల రచించుచున్నారు. అట్లు రచించుటకు గణితగ్రంథములను గ్రాయబడినవి. వాటి ననుసరించిన గ్రంథములు మనదేశమునందును గలవు. పూర్వము మనదేశమునందును వేదకాల లుండెడివి. ప్రకృతము అచిన్నములు మాత్రమేగలవు. మనదేశమునందు ప్రాచీన్య నవ్య పద్ధతులచే వేధకాలల నిర్మించి పరిశీలించి భేదమును పరిహరించుకొనుట ముఖ్యావశ్యకము. అట్టిసంఘటన మనువరకును పూర్వాభ్యాసమనుసరించియే నడచుటయా? వైదేశికుల గ్రంథములను గ్రహములను లేక తదనుసారి గ్రంథములను బట్టి సరిచేసుకొనవనునో అనునది యొక ప్రశ్నముగా నున్నది. కాని యిందు స్వల్పవివాదము గలదనుచున్నట్లున్నది. వైదేశికులకు చలసంపాతము (సాయనమేషాది) ఆరంభస్థానము. భారతీయులకు అశ్వినీనక్షత్రరూపనిరయనమేషాది. ఈ రెండిటికిని గల యంతర మయనాంశము. ఇది తెలిసిన గాని వైదేశికగ్రంథము లుపయోగింపవు. మనవేళాలను నిర్మించినను వీటి యవేక్షు గలదు. కావున నీ వివాదమునకు భయపడి వైదేశిక గ్రంథములను విడువ నక్కరలేదు. మన కెవుడైన నిరయనమేషాది నెరుంగుట ముఖ్యావశ్యకము. అట్లుకాక పోయిన భారతీయపద్ధతిచే వైదేశిక గ్రంథములగాని గ్రహములగాని మార్చినను వీటితో సరిపడుటకై ప్రాచీన సిద్ధాంతము లందు బీజసంస్కారమును కల్పించినను ఫలభేదము లేదు. గాన పరిగ్రాహ్యమగును. మనప్రాచీనగ్రంథములలో గ్రహనక్షత్రసమాగమందు కెట్లు సరిపడునో అట్లుబీజకల్పన చేయవలయునని గలదు. గాని సిద్ధాంతోక్త నక్షత్రస్థితియా గ్రహసంచారమును అంతయు భిన్నమగుటవలన వయదేశిక సహాయ మేమాత్రమక్కరలేకుండ గ్రహస్థ సమాగమాదులచే బీజాదికము నిశ్చయించుట ప్రయాససాధ్యము. చిరకాలికనేయమునై యున్నది. కావున వైదేశికుల గ్రంథములనో గ్రహములనో గ్రహించి భారతీయ పద్ధతినమనరించి పూర్వోక్తబీజములలో నద్దానిచే సరిపడునో అట్లు బీజముల గ్రహించి తత్తత్సిద్ధాంతములం దేయేవిషయములు ప్రకృతిపరిస్థితి విషయములతో సరిపడునో ఆయావిషయములనున్న గ్రహించి వ్యవహారమును సాగించుకొనుట ముఖ్యకర్తవ్యము. సవరింపబడని ప్రాచీన గ్రంథములచే నక్షత్రప్రయోగములు సరిపడక పోవుటయు సవరింపబడినవాటిచే సరిపడుటయు అనుభవసిద్ధమగు విషయము.

భారతీయ పద్ధతియందు ప్రధానమగు నిరయన మేషాది నెరుంగుటకై యయనాంశము లాకసాధనము. తత్తత్కాలమునందు నిరయన మేషాదినుండి వసంతవిషువత్సంపాతమువరకు గల యంతర మప్పటి యయనాంశములు. మనప్రాచీనులలోను కొందరు వైదేశికులవలె తత్కాల విషువసంపాత మారంభస్థాన మనినవారును గలరు. కాని నిరయన మేషాదియే సర్వసమ్మతము. ఆయనాంశానయనము బహు గ్రంథములందు బహువిధములగ నున్నది. నిరయన మేషాదినుండి సంపాతము 24 భాగలవరకు అని కొన్నిటియందును 27 భాగలవరకు కొన్నిటియందు ప్రాక్పశ్చిమములకు నడచి మళ్లునని యును నితరపాతలవలె సహజముగ ప్రత్యక్ష్యకారణముచే పూర్ణభగణమునే చేయుననియు బహుమతములు గలవు. వార్షికాయన గతియు 9 విలిప్తలు మొదలు 174 విలిప్తలవరకు నానావిధములుగ చెప్పబడియున్నది. ఈ విషయమునుగూర్చి భాస్కరాచార్యులు "సాంప్రతి కోపలబ్ధ్యనుసారిణీ కాపి గతి రంగీకర్తవ్యా" "యేవాకేవా భగణా భవన్తు యదా యేంశ నిపుణై రుపలభ్యన్తే తదాత ఏవ గ్రాహ్యా" అనియు నయనగత్యయనాంశములను ప్రత్యక్షానుసారము గ్రహింపవలయునని చెప్పిరి. ఆసురాజశర్మ ఖండఖాద్య వాసనావార్తికమున "ప్రత్యక్షోపలబ్ధి రేవాయనాంశోత్పత్తౌ శ్రేయసీ" అని వ్రాసియుండెను. కావునను సూర్యసిద్ధాంతమునం దయనభగణ శ్లోకములలోని ప్రకృతిపాతమువలన నైన యయనాంశములు ప్రత్యక్షనిరుద్ధము లగుచుండుటచే వాటిప్రామాణ్యము తగ్గినది. ఆయనాంశల ప్రత్యక్షసిద్ధిని గూర్చియు మతభేదములు గలవు.

ప్రాయికముగ ప్రాచీనగ్రంథములయందు సాయనసూర్యునిలో సిద్ధాంతసూర్యునితీసివేయ నయనాంశ లగునని చెప్పబడియున్నది. సూర్యసిద్ధాంతమునందును నట్లున్నది. ఇనియ గ్రాహ్యములనియు గలదు. ప్రకృత భగణపాత శ్లోకాయనాంశలను వీటితో తుల్యముగ నుండుటచేతనే యల్లయాదులు ప్రమాణముగ గ్రహించిరి. కాని ప్రాచీనులందరు సూర్యసిద్ధాంతసూర్యుడు దృక్సిద్ధుడనియు నిందు బీజమక్కర లేదనియు నభిప్రాయపడిరి. ప్రకృతపరిశోధనమువలన అందును భేదము గలయట్లు నవీనులు నిశ్చయించిరి. కావునే ప్రాచీన నవీన సౌరవర్ష మానములకును ఋవాపరములకును భేదము ప్రాచీనసిద్ధాంతములందును రవిసావనదినములు పరస్పరభిన్నము లగుటచే రవియందు బీజమక్కర లేదను వాదము నిరాధార మగుచున్నది. ఈకారణముచే నీ పౌరసావన నక్షత్రప్రమాణముల యంతరము చాదాపు 9 విలిప్తలును రవ్యంతరాయనాంశలయందు మిశ్రితి మగుచున్నది. సూర్యసిద్ధాంతీయ సూర్యుడు పరిగ్రహపుడు అసూర్యుడు పరిణతను మేషాది నుండియే గలుగుచున్నదేమి నిశ్చయము? ప్రకృతము సౌరవర్షమానము తగ్గుచున్నట్లున్న ఆయనగతి హెచ్చుచున్నట్లున్న నవీనులు చెప్పుచున్నారు. రవియందు సూర్యునలు గుచుండుట నిశ్చయము. సూర్యునియందు సూర్యుడు చేసినను చేయకపోయినను అన్నిగ్రహములపను మేషాదియొక్కటియే యగును గాన సూర్యుడే మేషాదినుండి గ్రహింపబడునో ఆ మేషాదినుండియే గ్రహములన్నిటిని గ్రహించుట కర్తవ్యము గాన రవ్యయనాంశములే గ్రాహ్యము లైనట్లు తోచెను. ప్రకృత మిదియే యాదరణములో నున్నది. ప్రకృతము రవియందు బీజము గూడదను వాదధికము. ఈఅయనాంశలయందును స్పష్టరవ్యంతరమా? ఏస్పష్టరవ్యంతరము? మధ్యరవ్యంతరమా? అనునవి వాదములచే స్వల్ప భేదములు గలుగుచున్నవి. దీనింబట్టి మధ్యగ్రహమునందే గాక మందఫలమునందును నైమ్యము గలదని తెలియుచున్నది.

రవ్యంతరాయనాంశలకంటె భిన్నాయనాంశల గ్రహింపుచో సూర్యసిద్ధాంతీయ సూర్యుని యందును బీజసంస్కారము చేయవగి యుండును. అట్లు చేయుట కంగీకరించినచో పరిశుద్ధ ప్రత్యక్షోపయోగగతిగల యయనాంశల గ్రహింపవలయును. కాని సంకీర్ణాయనగతి గల యయనాంశల గ్రహించుట అసంగతము. కావునే సూర్యసిద్ధాంతమునందలి ప్రకృతభగణ పాతాయనాంశల గ్రహించినచో రవియందు బీజము చేయుటకును అది సరిపడకపోవుటయు సంకీర్ణాయనగతినే గ్రహించుటయు తటస్థించి పూర్వాచారప్రత్యక్షములకు రెండిటికిని దూరములగుట తటస్థించును. కావున శ్రేష్ఠాయనగతిగల యయనాంశములనే గ్రహింపవలయును. శ్రేష్ఠతాయనగతి తత్కాలపాతమునుండి ఒకానొక క్రాంతివృత్తీయ నక్షత్రభోగము నొకమారు గనుగొని తిరిగ సౌరవర్షమున కొకసారి గనుగొని యా భోగద్వయమున కంతరము చేయుటచే నగుచున్నది. నక్షత్రగతి సంవత్సరమునకు శూన్యప్రాయ మగుటచే నిదేమియు సంకీర్ణత గలుగదు.

ఇట్లు ఆయనగతి విషయమై నక్షత్రములు సాధనము లగునట్లు ఆయనాంశలవిషయమై నిస్సందిగ్ధముగ నిర్ణయమునకు సాధనము లగుట కష్టము. అయనాంశాభావకాలమున వేధింపబడిన క్రాంతివృత్తీయ నక్షత్రధ్రువములను పూర్వాచార్యులు చెప్పినచో వాటివలన నయనాంశల సుళువుగ తెలియ నగును. అయనాంశాభావకాలము ఇది యని నిస్సందిగ్ధముగ ప్రాచీనులు నుర్తించుట సంభవించినట్లు గానరాదు. నక్షత్రములకును బహుకాలమునకు గతి గలిగినను అయనాంశశూన్యకాలము మొదలింతవరకు విశేషవ్యత్యయము గలుగు నవకాశము లేదు. అయనాంశశూన్యకాలము పిమ్మటను కొంతవరకును కాలమునందలి గ్రంథకర్తలు అయనాంశాభావకాలముగనే భావించినట్లు గానవచ్చెడిని. కావుననే వారు చెప్పిన నక్షత్రధ్రువములు భిన్నములగ నున్నవి. అందు స్వల్పకాలములో చిరకాలమునకు గాని గలుగని యంతరములు గలిగినట్లు గనుపట్టును. ఇది యసంభవమగుటచే వారి వేధయందలి శైథిల్యముచేతనో తత్పూర్వులు వేధించిన ధ్రువములగొన్నిటిని తాము వేధించిన ధ్రువములగొన్నిటిని చెప్పుటచేతనో లేక గొన్నిటికి యోగతారా వైషమ్యముచేతనో గలిగినట్లు చెప్పవలసి వచ్చుచున్నది. కావున 2-3 శతాబ్దముల వరకును అయనాంశాభావకాల మిది యని ప్రాచీనులు నుర్తించినట్లు గానరాదు. సిద్ధాంతీయ నక్షత్రధ్రువములు లిందులకు సాధనములగుచున్నవి. అర్షసిద్ధాంతములను ఇట్లుగనే యున్నవి. ఈ కారణముచే సర్వపురాతనములని చెప్పబడెడి కృతులతో టిదియను వేదాంగజ్యోతిషమునందు గల వ్యవహారమునుబట్టి అశ్వినీయారంభమును నిశ్చయించుట కర్తవ్యముగా నున్నది. ఈ విషయమునకు అర్షపారమసిద్ధాంతములను తోడగుచున్నది ఈ కృతి సమ్మతాశ్వినీయారంభమునకు తోడుగ కొన్ని నక్షత్రధ్రువములను వారు భావించిన అశ్వినీయారంభమునకు సాధనముగ కొన్ని నక్షత్రధ్రువములను గన్పట్టుచున్నవి. సిద్ధాంతీయ నక్షత్రధ్రువములను సాయనధ్రువములలో తీసివేయగా నగు నయనాంశములు ఇతరవిధములగ గూడ గలిగినను పై రెండు విధములైన యయనాంశలకును అనుకూల్యము గలిగినవి అతిశయముగా నున్నవి. (1) అందు రేవతీయోగతార (రేఖుటాపిసియస్) మేషాదియం దున్నట్లు గ్రహించి దానివలన నైన యయనాంశములు. ఇవి దాదాపు 19 భాగములు అగుచున్నవి.

(2) వేదాంగజ్యోతిషమునందున్న నక్షత్రవ్యవహారమును బట్టి అశ్వినీయారంభము వలనను పంచసిద్ధాంతి కాంతర్గతశుంగపూర్వ సూర్యసిద్ధాంతమునే చిత్రాశుభవలనను ప్రకృతసూర్యసిద్ధాంతమునే చిత్రవలనను దాదాపు 23 భాగలు అయనాంశలు.

(3) ప్రాచీనగ్రంథకర్తల యభిప్రాయమునను సరించియు పూర్వాచారమును బట్టియు రవ్యయనాంశములు దాదాపు 23 భాగలు.

పై (1-2) పక్షములలో సౌర రవి చంద్రులయందును మధ్యగతియందు బీజ బీజగతులు గలవును. అందు (1) పక్షమున ఇదివరలోనే అధిక బీజము (2) పక్షమున ఇంతటినుండి బీజప్రవృత్తి గలుగును. (3) పక్షమున రవియందు బీజము లేదు. చంద్రునియందు స్వల్పమగు బీజము రవిచంద్రేతర గ్రహములం దన్నిపక్షములయందును బీజము గలదు. అది సర్వసమ్మతము.

(1) పక్షముచే జ్యేష్ఠ శు 13 గురువారమున పుష్కరారంభము.

(2-3) పక్షములచే ఆషాఢ శు 5 కు మున పుష్కరారంభము.

ప్రాచీన గ్రంథములు దృష్టల్యతాపాదకము లగుటలేదను కారణముచే నంగులకై నవిన లనేకులు గ్రంథముల రచించిరి. కొందరు మార్గనిర్ణయము చేసిరి. అన్నియు నీ 2(-3) పక్షముల ననుసరించియే యున్నవి. (1) పక్షము ననుసరించువారును అతిస్వల్పముగలరు (భరతదేశమున 1 పంచాంగముగలదు) గాని ఆంధ్రదేశమున వేరు. ఈ దేశమున ప్రాయికముగ పంచాంగకర్త లందరును 3 పక్షము ననుసరించి అయనాంశములనే గ్రహింతురు. మరియొకపద్ధతిగ వాదించువారైన నొకప్పుడైన వీటిని గ్రహింతురు. కావున పూర్వాచారసమ్మతాయనాంశలచేతను కృతిసమ్మతాయనాంశల చేతను ఆషాఢ శుక్లపంచమి పుష్కరారంభము ప్రాచీన గ్రంథములలో శ్రీ శంకరభారతీంద్ర స్వాములవారిచే చేయబడిన ఖచరదర్పణముచే నిదియు ప్రవేశము. పంచసిద్ధాంతికలోని పరాహమిహిరోక్తబీజముచే మధ్యగ్రహము పై (2-3) పక్షముల ననుసరించి యున్నది. ప్రకృతదృక్సిద్ధ బ్రహ్మసిద్ధాంతీయ మిదుగీర్ఘఫలముల సంస్కరింప నిదియు ప్రవేశము. కాశ్యాదిప్రసిద్ధ మకరందమునే దీని కాపన్నముగ ఆషాఢశుక్ల తదియ నాడైనది.

ప్రాచీనకరణగ్రంథములలో యల్లయార్యుడు పౌరసురుమధ్యగ్రహమునందు చెప్పిన బీజమును సంస్కరించి సూర్యసిద్ధాంతమునే స్పష్టీకరింప జ్యేష్ఠబ 13 కు మున పుష్కరారంభము. సూర్యసిద్ధాంతీయ ప్రకృతాయనభగణపాత శ్లోకములచే నైన మధ్యమసూర్యాయనాంశలచే జ్యేష్ఠబహుళ ద్వాదశి పుష్కరారంభము.

ఈరెండింటికి స్వల్పాంతర మగుటచే బహుళత్రయోదశి పుష్కరారంభదిన మనువారు మనదేశములో నున్నారు. ఈ భగణాయనాంశల గూర్చి యిదివరలో తెలుపబడెను. అదిగాక ఇందు పాతభేద ముండుటచే నేది నిశ్చిత ప్రమాణమో తెలియదు. ఇందలి అయనాంశపరమావధిని మించి కృతులయం (మైత్ర్యుపనిషత్తు అప్రపా)దు 30 వరకు నయనాంశ లుండినట్లు చెప్పబడినది. ఇందు 27 కంటె నధికముగావు. కల్యాదియం దనుకొను భారతమునందు మాఘమాసమున నుత్తరాయణమైన ట్లుండుటచే కల్యాదియందు కృత్తికయందు సంపాత మున్నట్లు చెప్పవలయును. దీనిచే కల్యాదియం దయనాంశములు శూన్యము లగును.

యల్లయార్యబీజము ననుసరించి పూర్వము చెప్పబడిన పద్ధతులతో సరిపడక పోవుటయే గాక యల్లయార్యుడు ఎండులకు బీజమును గల్పించెనో యందులకు ఈబీజము ప్రకృతము సరిపడుట లేదు. సాయన గ్రహములలో యల్లయార్యగ్రహముల తీసివేయగా ననేకాంతరములు ప్రకృతము గలుగుచున్నవి. ఇది గొప్పదోషము. సాయన గ్రహముల పరస్పరాంతరము కంటె భిన్నముగ యల్లయార్య గ్రహములందు పరస్పరాంతరము గలుగుచున్నది. ఇదియొక దోషము. యల్లయార్య బీజముచే గ్రహసమాగమాదు లెంతమాత్రము సరిపడుటలేదు. కావున నీయల్లయార్యబీజము భగణాయనాంశలను ప్రమాణములు గావు. పూర్వులైనవసుములభమగుటచే యల్లయార్యపద్ధతి నవలంబించినను పుష్కరమునట్ల విడచిపెట్టువారు భగణాయనాంశలను తిథిసాధనముగ చారమకొరకు గ్రహించుచున్నారు. కాని అదియు నసంగతము అగుటచేతనే ఆ ఆయనప్రవేశములు అతివిరుద్ధములుగనే యగుచున్నవి. దినమానమునందు స్వల్పాంతరమువలన గనుపించుట లేదు.

ముఖ్యముగ నీవాదమునందలి దోషములు

(1) ఆయనగత్యయనాంశములు వేధసిద్ధములైన గావలయును. రవి సజాతీయతనైన గలుగవలయును. ఇవి అట్లు గావు. (2) రవిసజాతీయతకై చంద్రునిలో బీజముచేయుచు గురునియందు మరియొక బీజమును గ్రహింతురనుట. (3) మధ్యగ్రహమునందు బీజమును చేయుచు స్పష్టగ్రహసామ్యమును చూపుట. (4) వారు చూపిన నష్టగ్రహసామ్యమైన నంతటను సరిపడదు. (5) అదియైన దినశ్యాత్యాసముతో గూడినది. (6) వారి పంచాంగమున నితరవిషయములు దీనితో సంబంధింపవు. ఇవి మొదలగునవి గలవు.

దీనింగూర్చి మా ఆంగీరస సం॥ పంచాంగమునందును మాపెద్దన్నగారగు బ్రహ్మ పిడపర్తి కల్యాణ వీరభద్రశాస్త్రిగారిచే ప్రకటింపబడిన గంటలపంచాంగమునందును విపులముగ వ్రాసియుంటిమి.

ఇట్లు సద్భక్తవిధేయుడు,

పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి,

29-4-32 పాడగట్లపల్లి, తూర్పుగోదావరిజిల్లా.

దంతచూర్ణము

పండ్లను మృత్యములవలె నుంచును. దుర్గంధములను పారద్రోలి, నెత్తురు కారుటను ఆపి, పండ్లను గట్టిపరచును. బజారులో రెండోన్నో విధములగు పండ్ల పొడులు బయలుదేరినవి. మాది అటువంటివి కావు. చాలరోజుల నుండి అనుభవముతో చేయుచున్నాము. ఒక దఫా ఉపయోగించి చూడగోరదము. వెల 0-2-0 తపాల ఖర్చులు ప్రత్యేకము.

అమృతాంజనము డిపో, మదరాసు.

ఆంధ్రదేశము

కాకినాడ

(స్వకీయ విలేఖరి)

ఇన్టర్‌నేషనల్ ఫెలోషిప్‌వారి సభ

లెవరెండు జే.బి. మెక్లారిన్ దొరవారి యాజమాన్యమున ఇన్టర్‌నేషనల్‌వారి సభ దివ్యజ్ఞానమందిరమున జరుపబడెను. పెక్కుసభ్యులు సభకు వచ్చియుండిరి. జి. ఏ. శాయ్యాలుగారు తమ సాంవత్సరిక నివేదికను సభ్యులకు నివేదించిరి. అధ్యక్షులు ఫెలోషిప్‌యొక్క పనితీరుద్దేశములు గూర్చి కొలదిగ జెప్పిరి. ఈ క్రిందివారు అయాస్థానముల కెన్నుకోబడిరి. ప్రెసిడెంటుగా లెవరెండు మెక్లారిను గారును, శక్రటేర్నుగ బారు గోవిందరావు, జి. ఏ. శాయ్యాలుగార్లును, సభ్యులుగ రావుసాహెబు డాక్టరు వి. రామకృష్ణారావు, డాక్టరు సి. రామానుజయ్య (డి. ఎం. ఓ.) సైయద్దీన్ సాహెబు బహదర్, పెద్దాడ రామస్వామి, ఎం. వి. వి. కే. రంగాచార్యులు, ఎస్. ఏ. పంతులుగార్లును ఎన్నుకోబడిరి. అఖిలభారత ఫెలోషిప్ సంఘసభ్యులుగ లెవరెండు మెక్లారిన్, బారు గోవిందరావుగార్లు ఎన్నుకోబడిరి. అనంతరము పెద్దాడ రామస్వామిగారి ఆధ్యక్షతను జరిగిన సభయందు లెవరెండు మెక్లారిను దొరగారు "గోవులు - పాలు తీయు విధము" అను యంశమునుగూర్చి చెప్పుచు ముఖ్యముగ తమ కనడాదేశమందలి యావు లెట్లు యారోగ్యశాస్త్రానుగుణ్యముగ పెంపబడి పాలు తీయబడుచున్నదియు నట్టి యారోగ్యవంతమగు పాలెట్లు గొప్పపట్టణములకు సరపరాచేయబడుచున్నదియు ప్రభుత్వమును యెట్లు క్రమముగ నీ యావులను పాలను తనఖీచేసి యభివృద్ధి కెట్లు తోడ్పడుచున్నదియు మున్నగు పెక్కుయాంశములు చెప్పిరి. వీరి యుపన్యాసము బోధకరముగ నుంటచే నందరు మెచ్చుకొనిరి. కనడాదేశపు యావులగూర్చిన కొన్ని పటములను చూపబడెను. అంత సభ ముగింపబడెను.

బైయిండియన్ లీగు

బైయిండియన్ లీగువారి ప్రచుర పత్రికలు యీయూరిగోడలపై యతికింపబడినవి. సదరు లీగు సభలో ఈ వత్సరమునకు అధ్యక్షులుగ సోమిని వెంకయ్యగారు ఉపాధ్యక్షులుగ పైండా వెంకటనారాయణ జమీందారుగారును కైకలూరిలంకాకులవరపు శేషగిరిరావుగారు చెన్నూరినారాయణరావుగారును ఎన్నుకోబడిరి. డాక్టరు సుబ్బరాయన్ గారు ఎం. ఎల్. సి. 18 వ తేదిని సదరు లీగు గూర్చి ఉపన్యసింతు రని తెలియుచున్నది.

ఆంధ్రఆయుర్వేద విశ్వవిద్యాలయ కళాశాల

ఈకళాశాల పరీక్షలనంతరము యిప్పుడు వేసంగిశెలవుపై మూయబడెను. తిరిగి జూన్ 15 వ తేదిని తెరువబడునని తెలియుచున్నది. ఇందు యిదివరలో ఆయుర్వేదము పరీక్షలందు కృతార్థులైనవారికి ఫిజియాలజీ, అనాటమీ పర్జలీ మిడ్‌వైఫరీ మున్నగునవి ఒకవత్సరము ప్రత్యక్షముగ తెలగునవి కొత్తనోపనుటకుకూడ యిప్పటినుండి ఏర్పాటుచేయబడుననియు తెలియుచున్నది. ఇందుచే ఆంగ్లభాషరాని వైద్యులకు మిగులసౌకర్యముగ నుండునని యెంచబడుచున్నది.

నరసాపురం

(స్వకీయవిలేఖరి)

సోమయాజులు ఈశ్వరుడుగార్లు జామీనుమీద విడుపబడుట

నరసాపురం, మే 17:—

నిన్నటిదినమున నర్సాపురం బైయిండియన్ కేసులలో మాసబు మేజస్ట్రేటుగారు శ్రీయుతులు పాన్నపల్లి వీరరాఘవ సోమయాజులు, భాస్కర్ల ఈశ్వరుడు, చెరుకూరి నరసింహరాజు గార్లకు ముగ్గిరికి ఆమాసములు కఠినశిక్షయు రెండేసివందల రూపాయలు జరిమానాయు విధింపబడెనని వ్రాసియుంటిని. తీర్పు నిన్న ఒంటిగంటకు చెప్పబడెను. వెంటనే ముగ్గిరిని రెయిలుస్టేషనుకు తీసికొనిపోయిరి. అయితే వకీళ్లు వెంటనే మాజాయింటు మేజస్ట్రేటుగారివద్ద అర్జెంటు దరఖాస్తులను మొదటి ఉభయులపక్షమున దాఖలుచేయగా మరి యుభయులకు జామీను అర్జీలు జారీచేయబడెను. ఇక రెయిలుకదలవేళ అర్జీలు రాగా వారి యుభయులను రెయిలునుండి దింపివేసిరి. మూడవ వారిని రాజమండ్రికి తీసుకొనిపోయిరి. రేపటిదినమున జడ్జిమెంటున్నూ సరియైన అప్పీళ్లున్నూ ఉభయులతరఫున దాఖలు చేయబడును.

వల్లూరి రామారావుగారి కేసులో అప్పీలు

వల్లూరి రామారావుగారి కేసుసందర్భములను మీకిదివరకే బంపియుంటిని. ఇందులో రామారావుగారితరఫున నిన్నటిదినమున మాజాయింటు మేజస్ట్రేటుగారివద్ద అప్పీలు శ్రీయుత కూరెళ్ల సుబ్రహ్మణ్యంగారు దాఖలుచేసియుండిరి. ఈ అప్పీలును యీనెల 23 వ తేదీని మాజాయింటు మేజస్ట్రేటుగారు వింతురు.

పాలకొల్లులో లాఠీచార్జి

మొన్న ఆదివారముతోజున తిరిగి డిల్లికాంగ్రెసు రోజును పాలకొల్లు కాంగ్రెసువలంటీర్లు జరుపగా చాలా గుంపుకూడినదనియు రిజర్వుపోలీసువారువచ్చి చెత్తములతో గొట్టి గుంపును వలంటీర్లను చెదరగొట్టిరనియు తెలిసినది. అనేకమందికి దెబ్బలుతగిలినట్లుగా వినియున్నాను.

ఈ టాయిలెట్ క్రీం శిరోజములను మంచి స్థితిలో కాపాడును.

బాగుగా శిరోజములుగల తలనున్నతస్థితిలో కాపాడదగియున్నది. ఈవన్స్ లైమ్స్ అండు గ్లిసరిన్ టాయిలెట్ క్రీమును ప్రతిదినము నుపయోగించిన మీ శిరోజములు ఆరోగ్యముగాను బాగుగాను పెరుగుట కవకాశము గలదు. భారతదేశ జీవితకాలపరిస్థితులకు తగినటువంటియు, శ్రేష్ఠమైనదగు టాయిలెట్ క్రీమని భారతదేశమంతటను గుర్తింపబడి వాడబడుచున్నది.

ఈవన్స్ లైమ్స్ అండు గ్లిసరిన్ మీశరీరమును పట్టుచలె మృదువుగా చేయును, తలకు చల్లదనమునిచ్చి, చుండును రానీయక కాపాడును. తలలో పొట్టు లేవనీయదు. మిగుల మితవ్యయ మైనది.

ఇచ్చట చిత్రింపబడిన శుద్ధమైన ఈవన్స్ లైమ్స్ అండు గ్లిసరిన్ సీసాలనే కొనుడు. అవి మీకు సంపూర్ణమైన తృప్తి నిచ్చితీరును.



EVANS'
LIMES & GLYCERINE

తంతి విలాసము:—EXCURSION Samalkot.

నిస్సందేహముగా 22-5-32 తేదీని బయలుదేరు యాత్రా స్పెషలు ట్రెయిను

రామేశ్వరము రెండుపర్యాయములు బోయిననేకాని

సవ్యప్రదక్షిణ సంపూర్ణయాత్ర యనిపించుకొనదు గదా

ఆంధ్రులలో అట్టి ఏర్పాట్లుచేసినవారు

శ్రీరామా (డబుల్ ప్రోగ్రామ్) సంపూర్ణయాత్రా స్పెషల్ ట్రెయిన్ సర్వీసు

హెడ్డాఫీసు—చామర్లకోట.

ఈ మేనెల 22 వ తేదీని విజయనగరములో బయలుదేరి, చెన్నపట్నము, కంచి, చిదంబరము, మధుర, రామేశ్వరం, తిరుపతి, పండరీపురము, బొంబాయి, ఆగ్రా, మథురాపురము, హరిద్వారము, అయోధ్య, కాశి, కలకత్తా, పూరీజగన్నాథం, అన్నవరము, ఈలోనగల అన్ని యాత్రాస్థలములను సేవించుకొని సురల రామేశ్వరముబోయి రామలింగేశ్వరుని గంగాజలముతో నభిషేకముచేసికొని తిరిగి 25-7-32 తేదీలోపుగా సౌఖ్యముగా నిండ్లకు చేరుదురు.

సంపూర్ణయాత్ర గావించుటకు ప్రత్యేకము లైటఛార్జీ డిటో	3 వ తరగతికి	రు 185-0-0
	2 వ తరగతికి	రు 285-0-0
భోజనమునకుగాను		రు 40-0-0
టిఫిన్‌కు		రు 15-0-0

మీకు కావలసిన టిక్కెట్లు పూర్తిసొమ్ము వెంటనే పంపించి సీట్లు రిజర్వుచేసుకోవలయును. ఆలసించిన ఆశాభంగము నిశ్చయము. 21-5-32 తేదీతో టిక్కెట్లు అమ్మకము ఆపుచేయబడవచ్చును.

విశాఖపట్టణము

(స్వకీయ విలేఖరి)

13 వత్సరములనుండి అన్నపానము లెరుగని యువతి

విశాఖ పట్టణము మే 16:—

గంగుబూడి గ్రామములో తంతుకారకకులము నకుచెందిన యొకయువతి 18 వత్సరముల నుండి అన్నపానములేక యున్నది. ఈమె 13వత్సరములక్రిందట ఆకస్మికముగ స్మృతిప్పి పడిపోయెను. ఎంతయత్నించినను ఆమెనోరు తెరచుటలేదు. తెలివి కలిగినపిదపకూడ నోరుతెరచుటలేదు. అంతటి ఆమెను విశాఖపట్టణము వైద్యాలయమునకు గొనివచ్చిరి. వైద్యులు పరీక్షింపగా ఆమెకేరమున రోగమేమియు కనుపడుటలేదు. నోరు తెరువజేయుటకు అన్నిసాధనములను ఉపయోగించిరి. నూనులతో గ్రుచ్చిరి. ఫలితము శూన్యమయ్యెను. చేయునదిలేక ఆమెను పంపివేసిరి. స్వగ్రామమునకు బోయెను. ఇట్లుండగా రెండుసంవత్సరములు గడచిన పిమ్మట హఠాత్తుగ ఆమె నోరు తెరచెను. మాట్లాటసాగెను. కాని ఆకలిదప్పు లామెకు లేకుండెను. గ్రుక్కెడు నీళ్లుకాని కబళమన్నముకాని ఆమె యెరుగదు. నాటినుండి నేటివరకు ఆమె ఆకలియున్నది. భర్తతో కాపురము చేయుచున్నది. నలుపురు పిల్లల గనినది. ఆహారము లేకున్నను మలమూత్రముల విసర్జించుచున్నది.

ఇట్లుండగా యిట లోకాంతరజీవులతో సంప్రతించుటలుగూర్చి సాధన చేయుచున్న శ్రీ పుబ్బా లక్ష్మీనారాయణగారి విషయమును విని ఆమెను దోడ్కొని వచ్చి విషయ గ్రహణమునకై యత్నించుచున్నారు. గరిటెకు నీళ్లు ఆమె గొంతులో పోసినచో ఆమెచాల బాధపడిపోవును. నీరు పైకివచ్చియేయును. ఆమెను ఆపహింపజేయగా ఆమెకు ఆవేశముకలిగి తాను సూర్యనారాయణమూర్తినని తన్న పరీక్షించి అవమానపరచుటకు తీసికొనివచ్చిరా అనియు భూతమును చూచినట్లు మాచుచున్నారా అనియు తెల్పెను. అంతట మంత్రప్రయుక్తముగ విప్రునిచే పూజ గావించి ప్రసాదము లొసగగా భక్తితో నొసంగుచున్నందున గ్రహించుచున్నానని ఆవేశములోనే ఆమె వానిని భక్షించెను. తలిచి కలిగినతరువాత ఆమె యేమియు తినలేకుండెను.

లక్ష్మీనారాయణగారు సాధారణముగ భూతముల నావేశింపజేసి విషయముల కనుగొనుటకు ఒక యువతిని ఉంచియున్నారు. ఆమెను ఆపహింపజేసి ప్రశ్నింపగా ఆమె యిట్లు తెల్పెను నేను సూర్యనారాయణమూర్తిని. 13 వత్సరముల నుండి ఆమెను ఆవహించియున్నాను. ఆమె పూర్వజన్మమున క్షత్రియుయువతి నన్ను భక్తితో గొలిచెను. అందులకు ప్రతిఫలముగ ఈ జన్మమున నే నామెను ఆవహించితిని. ఆమె కేమియు హాని కలిగించుటలేదు. నేనుండగా ఆమెకు ఆకలిదప్పు లుండవు. బలహీనతకలుగదు. మీరు మైలగుడ్డలతో ఒసగిన ప్రసాదమును నేను ముట్టను. మీరు ప్రార్థించుటచే భక్తులకోర్కె తీర్చుటకు అని భుజించితిని అని తెల్పెను.

ఈ విషయమును శ్రీ విజయనగరము మహారాజుగారు విని పరీక్షించి పరిశీలించుటకు వైద్యుల నియోగించిరి. ఆ ఆంగ్లవైద్యశిఖామణులు లీడ విత్థముని యేమియు నిర్ణయించలేకపోయిరి. శ్రీ లక్ష్మీనారాయణగారి కంకను ప్రయత్నములు చేయుచునేయున్నారు. శాస్త్రవిజ్ఞానములకు అతీతమగు నీ వింతల పరిశీలించుటకు నూతనపరిశోధకులు జన్మింపవలసియుండును.

శ్రీ జగద్గురు జయంతి

(చీరాల — పేరాల)

శ్రీముదాంగీరస సంవత్సర వైశాఖ శుద్ధపంచమీ మంగళవారము, పేరాల వీరరాఘవచేటియం దలి "వాణీనికేతన" ధర్మపుస్తక భాండాగారమున శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకర భగవత్పాదాచార్యులవారి జయంత్యుత్సవము జరుపబడినది. జగద్గురునిచిత్రపటకము పుష్పమాలాలంకృతము గావింపబడియర్చింపబడెను. అనంతరము బ్రహ్మశ్రీ మూలకుట్ల వీరరాఘవ శాస్త్రులుగారు శం

ఆర్థిక, వ్యాపార విషయములు

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 18 —

పవరను 1 కి (టోళుధర)	17-14-0
,, (చిల్లరధర)	17 15-0
వెండి తు 100 కు	57-8-0
,, తు 1 కి	0-9-6
పింటుబార్ గోల్డు తులము 1-కి	28-2 0
మూసా	27-12 0

బొంబాయి, మే 16:—

వెండి 100 తులములకు తయారు	56-6-0
మొదటి వాయిదా	56-8-0
రెండవవాయిదా	56-12-0
టంకశాల బంగారు తయారు తు 1-కి	28-4-0

మార్కెటు నామకము.

వేరు సెనగలు

చెన్నపురి, మే 18 —

కోరమండల్ పెపిన్ పప్పు ఫ్రెంచి క్యాండి (వోర్చరు డెలివరి)	40-0-0 41-0-0
చేతితో తయారుకాబడిన పప్పు రెడి డిలెవరి	37-0-0 38-0-0
వేలుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 1-కి) మదరాసు గిడ్డంగి. డిలెవరి (ఎక్సుఫెల్లరు రకము)	89-0-0
రేచూరు	92-0-0
గానుగరకము	90 0-0
విరుదునగరు రకము	98-0-0
ఆముదము (మిల్ డిలెవరి) ఫర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది	72-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మే 18 —

జావారెడీ (2 హుండ్రెడ్ వైట్ల బస్తా 1 కి)	28-5-9
,, వాయిదా (మార్చి-ఏప్రిల్)	

బ్రిటిష్ మేలైన బీట్‌దుంపల పంచదార - లేదు.

మద్రాసు స్టీమరువార్తలు

18—5—1932

హార్బరులో నున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	ఇయలుదేరు తేది
సిటి ఆఫ్ లేవిల్	(అమెరికా)	మే --
ఎతియోపియా	(రంగూన్)	20

రాబోవు స్టీమరులు

స్టర్ నోఫేల్స్	(కలకత్తా, కాకినాడ)	19
అసేయ్‌లిరితో	(సైగోన్, పింగపూర్)	20
క్లాన్ మెకీనీస్	(కలకత్తా, చిటగాంగ్)	21
మనిలా	(మార్సేల్సు, లండను, ఆంట్వెర్పు, హాంబర్గు)	22
కాన్‌కీత్	(మార్సేల్సు, లండను, గ్లాస్గో)	22
జలజ్యోతి	(కలకత్తా)	23
మిడియా	(కలకత్తా)	24
కాంపియాంగ్	(మార్సేల్సు)	28
బ్రెడ్ బ్యాంక్	(కలకత్తా)	31

దుర్గామెడికల్ హాల్

గవర్నరుపేట, బెజవాడ.

గనేరియా మిక్చర్

గ్యారంటీగా 3 రోజులలో కుదుర్చును.

(1) ఈ మందు సెగరోగములను నివారించి మాత్రము విడుచుచున్నప్పుడు గలుగు పోటు, మంట, మరుకును యింజక్షనులతోను పిచికారీలతోను నిమిత్తము లేకుండ తప్పక కుదుర్చును

సీసా 1-కి రు. 3-0-0.

ప్రదరారి

(2) స్త్రీలకు తటస్థగు సంభవించెడి శ్వేతరక్త పసుపులను మాన్పును. బహిష్టదోషమును నివారణ చేసి ఋతుస్రావమును సహజస్థితికి తెచ్చి గర్భకోశమునకు ఆరోగ్యము నిచ్చును.

బెల సీసా 1-కి రు 1-8 0.

పోస్టుఖర్చులు ప్రత్యేకము

పొడలకు తైలము

(3) ఈ తైలము తెల్ల పొడలనేగాక యితర విధములైన పొడలను గూడ పోగొట్టును. ఇంకను తామర, గజ్జి, కర్పాణి మొదలు గాగల అన్ని విధములైన చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును మామూలుస్థితికి మార్చును.

డబ్బీ 1-కి రు. 1-0-0.

ఏజెంట్లు కావలెను. 3

వజ్రగుళికలు

ధాతుపుష్టికి అమోఘమగు మందు

ఖరీదు 1—0—0. తపాలాసలవులు వేలు:

అమృతాంజనము డిపో, మద్రాసు.

చెన్నపురి ధరలు

మదరాసు, మే 18 —

మారకము

బి. సి. రేటు తంతి	పె.	17-7/8
బి. సి. రేటు దర్శనము		17-7/8
బ్యాంకు తంతిమారకము		17 29/32
బ్యాంకు దర్శనము		
అమ్ముకము (లండనుకు)		17-29/32
బ్యాంకుదర్శనము, కొనుగోలు		14-
బ్యాంకుల (కొనుగోలు) 3 నెలల వాయిదా		పె. 18-3/32
,, 6 నెలల వాయిదా		పె. 18-7/32
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్ముకము) దర్శనము		670 ఫ్రాంకులు రు 100 కు
జర్మనీ బ్యాంకుల (అమ్ముకము) దర్శనము		105 మార్కులు రు 100 లకు
అమెరికా డాలర్సు బ్యాంకులు (అమ్ముకము) దర్శనము		రు 375 లంను 100 రూపులకు
అమెరికా డాలర్సు బ్యాంకు (కొనుగోలు) దర్శనము		రు 345 లంను 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్ముకము) దర్శనము		రు 156 లం 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) (దర్శనము)		రు 150 లం 100 డాలరులకు
హాంకాంగ్ బ్యాంకు (అమ్ముకము) దర్శనము లేక తంతి		రు 92 లకు 100 డాలరులకు
షాంగాయ్ బ్యాంకులు (అమ్ముకము) ప్రదర్శనము లేక తంతి		రు 120 లం 100 టేల్ సకు
జపాను బ్యాంకులు (అమ్ముకము) దర్శనము లేక తంతి		100 యెన్. 121-0-0
జపాను బ్యాంకులు (కొనుగోలు) 60 దినములకు చూపు పద్ధతి జామకము		
జావా బ్యాంకు (అమ్ముకము) దర్శనము లేక తంతి		రు 100 లకు 66 గిల్డర్లకు
జావా బ్యాంకు కొనుగోలు తంతి జామకము		
పోర్టుగీస్-లండన్ క్రాస్		92-15/16 ఫ్రాంకులు కొను స్టర్లింగులకు
లండన్-న్యూయార్కుకు		3,66¾ డాలర్లు కొను స్టర్లింగులకు

వడ్డీరేటు

ఇంపీరియల్ బ్యాంక్ వడ్డీరేటు	5%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2½%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	3 % (26-2-1932 నుండి)
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు	2½ (3 జనవరి 1931 నుండి)

అత్యవసరమయితే మూడీకి చెన్నపురిలో వడ్డీ 0-10-6

,, రంగూనులో 0-9-0

స్టాకుధరలు

3½% ఇండియా గవర్నమెంటు తూబాయి కాకితము	రు 62-14-0 నుండి 64-6-0
4% లకు మార్పుచేయబడు 1931-36 ఋణపత్రములు	రు 92-10-0 నుండి 94-2-0
4% ఇండియా గవర్నమెంటు ఋణము 1934-37	రు 91-10-0 నుండి 93-2-0
4% ల ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 69-8-0 నుండి 71-0-0
4½% ఇండియా గవర్నమెంటు 1934 పత్రములు	రు 97-8-0 నుండి 98-11-0
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణపత్రములు	రు 79-4-0 నుండి 80-12-0
5% ఇండియా యుద్ధఋణములు	1929-47 రు 93-4-0 నుండి 94-12-0
5% ఇండియా గవర్నమెంటు 1935 బాండ్లు	రు 97-4-0 నుండి 98-12-0
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 94-0-0 నుండి 95-8-0
5% ఇండియా గవర్నమెంటు 1933 ఋణములు	రు 99-8-0 నుండి 101-0-0
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 99-6-0 నుండి 100-14-0
6% ఇండియా గవర్నమెంటు బాండ్లు 1932	రు 99-14-0 నుండి 101-6-0
6% ఇండియా గవర్నమెంటు 1933-36 బాండ్లు	రు 99-10-0 నుండి 101-2-0
6½% గవర్నమెంటు ట్రెజరీబిల్లు 1935	రు 101-11-0 నుండి 103-8-0 వరకు
5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 95-0-0 నుండి 96-0-0
5½% మైసూరు ప్రభుత్వ 1933 ఋణము	రు 100-8-0 నుండి 101-12-0
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 106-8-0 నుండి 107-8-0
మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రములు	4½% 109-0-0 నుండి 110-8-0

మద్రాసు మార్కెట్టు రిపోర్టు

(18-5-1932)

స్వదేశీ మిల్లునూలు ధరలు

40 నెం॥ నూలు (5 పౌనులకట్ట)		రు.అ.పై
	మధుర మిల్సు	8-10-0
,,	టి. స్టీన్సు మిల్సు	
,,	లాయల్ మిల్సు	8-7-0
30 నెం॥ నూలు (5 పౌనుల కట్ట)		
,,	మధుర మిల్సు	6-1-0
,,	లాయల్ మిల్సు	
,,	మినెర్వా మిల్సు	
20 నెం॥ నూలు (10 పౌనులకట్ట)		
,,	మధుర మిల్సు	4--8-0
,,	టి. స్టీన్సు మిల్సు	
,,	లాయల్ మిల్సు	4--7-0
,,	గోకాల్ మిల్సు	4--7-0

ఇత్తడి, రాగి రేకుల ధరలు

ఇత్తడిరేకులకు (బారువ 1-కి)	
,, బి. సి. సి.	160-0-0
,, "డిటోనూకా"	160 0-0
,, "క్రూసార్"	148 0-0
రాగిరేకులు (బారువ 1-కి)	215 0-0

సిమెంటు ధరలు

గిల్లంహాం ("వెయ్యి" బ్రాండు)	
పీపా 1-కి	11 0 0
,, బస్తా 1-కి	8--0
ఇటాలియన్ ("పలోజాలపర్" బ్రాండు)	
,, పీపా 1-కి	9--4-0
,, బస్తా 1-కి	8--8-0
డేనిస్ ("పి. కె." బ్రాండు) పీపా 1-కి	9-7-0

పదునుచేసిన తోళ్ల ధరలు

ఆవుతోలు (8-8½) అప్ కంట్రీస్	రు 0-7-6	టు 0-7 9
,, (తేలిక) ,,	రు 0-8 6	టు 0-9-0
,, (8-8½) బెంగుళూరు	రు 0-7-9	టు 0-8-0
,, (7 7½) ,,	రు 0-8-0	టు 0-8-8
,, (తేలిక) ,,	రు 0-9-0	టు 0-9-8
(7-7½) బెజవాడ	రు 0-8-0	టు 0-8 8
,, (7-7½) విజయనగరం	రు 0-7-9	టు 0-8 0
,, (6-6½) ,,	రు —	—
,, (7-7½) ఏలూరు	రు 0-8-0	టు 0-8 8
,, (5-5½) ,,	—	—
గేదతోలు	రు 0-5 6	టు 0-6-0
కోదూడతోలు	రు 0-10 6	టు 0-11-0
ఆవుదూడతోలు	రు 0-12-0	టు 0-12 6
పదునుచేసిన గొర్రె తోళ్లు మంచి రకం	రు నుంచి	వరకు
పదునుచేసిన గొర్రె తోళ్లు మధ్య రకం	రు నుంచి	వరకు
పదునుచేసిన మేక తోళ్లు మంచి రకం	రు నుంచి	వరకు
పదునుచేసిన మేక తోళ్లు మధ్యరకం	రు నుంచి	వరకు
పదునుచేసిన మధ్య రకం నాసి గొర్రెతోళ్లు	రు నుంచి	వరకు

రైళ్ల రాకపోకలు

(1932 మార్చి 1 వ తేదీనుండి)

మద్రాసు సెంట్రలుస్టేషనునందు

బండ్లపేరు	బయలు దేరువేళ		వచ్చు వేళ	
కలకత్తా మెయిలు	రా.	7 30	ఉ.	9 0
మూళుర్పేట పాసింజరు	ఉ.	7 52	రా.	1 40
వాల్టేరు పాసింజరు	ఉ.	8 20	ఉ.	10 50
వాల్టేరుఫాస్టుపాసింజరు	రా	8 5	రా.	6 0
బొంబాయి మెయిలు	రా.	8 40	ఉ.	5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 0	సా.	3 35
రాయచూరు పాసింజరు	ఉ.	9 20	సా.	4 25
రేణిగుంట పాసింజరు	సా.	6 30	మ.	12
,, పాసింజరు	రా.	—	రా.	9 22
బెంగుళూరు మెయిలు	రా.	9 30	ఉ.	6 15
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ.	11 30	సా.	5 40
బెంగుళూరు పాసింజరు	సా.	5 30	ఉ.	10 25
బెంగుళూరు పాసింజరు	ఉ.	6 45	రా.	8 55
తోళూర్పేట పాసింజరు	మ.	12 40		—
అరక్కోణం పాసింజరు	సా.	6 0	ఉ.	9 45
యస్.వి.ఆర్. మెయిలు	రా.	7 45	ఉ.	7 15
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	9 15	ఉ.	6 35
గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రె	ఉ.	7 45	రా.	7 50

మదరాసు ఎగ్మూరుస్టేషనునందు

ఇండోసిలోను మెయిలు	రా.	9 0	ఉ.	6 40
రామేశ్వరం ఎక్స్‌ప్రెస్	ఉ.	11 30	మ.	2 25
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	సా.	6 45	ఉ.	7 35
మెయోట్ట పాసింజరు	ఉ.	6 10	రా.	7 45
తిరుచునాపల్లి ఫ్యాసింజరు	సా.	5 0	మ.	12 50
తిరువేంద్రం పాసింజరు	రా.	9 30	ఉ.	6 0
పొర్నాల్ పాసింజరు	రా.	10 40	ఉ.	5 30

చెన్నపురి బజారుధరలు

1932 నం॥ మేనెల 18-వ తేది

బుధవారము

ధాన్యములు		
బియ్యములన్నాలు		
కుసుమ తెలాలివి	తు 43 కి	రు 7 4 0 7 8 0
నెల్లూరువి	తు 43	రు 9 0 0
ఫిల్లీ పాతివి	తు 42	రు 9 8 0
రాగులు 1వ రకం	1-కి తు 85	రు 6 0 0
నువ్వులు 17.		16 4 0
ధాన్యము పప్పులు		
కందులు బి॥	1 కి రు 205	రు 11 0 0 11 8 0
పెసలు డిటో		రు 8 0 0 8 8 0
మినుములు డిటో		రు 12 0 0 18 0 0
శనలు డిటో	195	రు 5 4 0 6 8 0
సెనగపొట్టు బస్తా	28 సేర్లు	లేక 56
పప్పులు		రు 2 2 0
నూనెవస్తువులు		
ఆముదము బా	1-కి	రు 72 0 0
నువ్వులనూనె బా	1-కి	రు 105 0 0
నెయ్యి మణుగు	1-కి	రు 20 0 0 24 0 0
కొబ్బరినూనె		రు 100 0 0
కొబ్బరాయిలు వెయ్యి		రు 45 వెం 70
,, నీళ్లోనె ,,		రు 100 0 5
చిల్లర వస్తువులు		
బూడుదపప్పు బా	1-కి	59 8 0
శుద్ధపప్పు ,,		42 0 0 45 0 0
పిట్టీయాలు బా	1-కి	రు 11 0 0 12 0 0
ఉప్పులు బా	1-కి	రు 88 0 0
కొత్తిమీరికాయలు బా	1-కి	రు 45 8 0
నీటో పొత్తడి		రు 88 8 0
పంచదారకాయలు (గుంటూరు)		
కొత్తది బా	1-కి	రు 63 0 0
ధనియాలు ,, బా	1-కి	రు 35 0 0
పెల్లము	బా 1 కి	రు 25 0 0 31 8 0
అసాఫ్‌చక్కెర బకి	1 కి	రు 28 6 9
లాటు		రు
జాబుచక్కెర బాకి	1-కి	రు 34 0 0 38 0 0
చింకతుందు	బా 1-కి	రు 33 8|0 21 0 0
చింతతుందు కొత్తది		రు 24 0|0 38 8 0
ఇనుము		
పట్టారకం బా	1-కి	రు 26 8 0
చదరం ,,		
రవుండు స్క్వాయర్		
పాతిక పాతికకాని		రు 22 0 0
పాతిక వరకు		
నూలు		
నెం 20½ సింపాం		రు 4 12 0
నెం 20 జెన్నీ సింపాం ఎంగ్లీ		4 12 0
నెం 6 ,, కటారి		2 14 6
నెం 5½ ,,		3 2 6
నెం 10½ ,,		4 0 0
నెం 14½ ,,		4 8 0
నెం 40 రాణీ		6 14 0
నెం 4 జెన్నీ పసీరు		2 3 0
నెం 20½ జామ్మరు		4 11 0
నెం 40 జామ్మరు		7 0 0
పోలాపూర్	నెం 24	5 4 0
,,	నెం 12½	4 0 0
,,	నెం 6½	3- 0 0
,,	నెం 22	5 0 0
,,	నెం 40	7 0 0
రెండు జింకలు	నెం 20	4 11 0
,,	నెం 24½	5 2 0
,,	నెం 40	6 8 0

శ్రీ భగవద్గీత

(సంస్కృతము, తెలుగులిపి)

శ్రీ బెల్లంకొండ రామారావుగారి భాస్కర్క-ప్రకాశవ్యాఖ్యానముతో, నాలుగుసంపుటలు, దాదాపు 1420 పుటలు, రాయలుసైజు, చక్కని కాగితములు, ముచ్చటలుమార్పు అచ్చు, అందమైన అట్టబైండు. వెల సంపుటము 1-కి రూ. 1-8-0

ఉపనిషత్తుల సారము భగవద్గీతలు. వీనికి పలువురు వ్యాఖ్యానముల గావించియున్నారు. అందు శంకరావతారులు శంకరాచార్యుల వ్యాఖ్యానము త్తమమైనది. శంకరభాష్యమునకు ఖండనరూపమైనది రామానుజభాష్యము. ఆరామానుజభాష్యమునుపయోగించుకొనుచు విమర్శించుచో శంకరభాష్యమపమాన మగుననితలచి గుంటూరు మండలములో పమిడిపాడు గ్రామవాసులు శ్రీయుతులు కీ. శే. బెల్లంకొండ రామరావుగా రీభాష్యార్క-ప్రకాశమును వ్యాఖ్యానము వ్రాసియున్నారు. ఈభాష్యార్క ప్రకాశము శంకరభాష్యమునకు మెరుగు పెట్టునదై యున్నది. వీరు, శంకరాచార్యులు వ్యాఖ్యానము చేయకపదలివేసిన భాగమునకు వ్యాఖ్యానమును, వారు వ్యాఖ్యానముచేసిన భాగమునకు పదాన్వయమును గావించిరి. సంస్కృతమున కొంచెము ప్రవేశముగలవారు గూడ సులభముగ నర్థము చేసికొనదగినంత సులభశైలిలో నీవ్యాఖ్యానము వ్రాయబడియున్నది. అందరును ఈగ్రంథమును జదివి గీతల పరమార్థమును దెలిసికొని యానందింతురుగాక !

పుస్తకముల కీ క్రింది విలాసమునకు వ్రాయవలయును—మేనేజరు,

ఆంధ్రపత్రిక, తపాలు పెట్టె212, మద్రాసు

బెంగుళూరు

(స్వకీయవిలేఖిని)

కార్మికపరిశ్రమాభివృద్ధిసంఘము

బెంగుళూరు, మే 15:—

పైసంఘపు ప్రారంభోత్సవము ప్రత్తిపేటలోనున్న కార్మికకార్యాలయమునందు జరిగెను. బెంగుళూరు సుప్రసిద్ధ న్యాయవాదులగు శ్రీ బేలూరు శ్రీనివాసఅయ్యంగారు చక్కని ప్రసంగముతో నూతనసంఘపు అవశ్యకతనుగురించి ఉపన్యసించిరి. ఉత్సవమునకు చందలగొలది కార్మికులు వచ్చియుండిరి. ఇతరసభ్యులతో యీక్రింది వారు దయచేసియుండిరి శ్రీయుతులు కె. బి. భాష్యం, బి. హెచ్. చంద్రశేఖరరావు, విద్యాభూషణ సంజీవరావు, ఎస్. ఆర్. ఎస్. రాఘవాచార్లు. ప్రథమమున భాష్యంగారు ఉపన్యసించుచు, బెంగుళూరునుండి పెద్దపట్టణములో నివసించు పేదలొలది పనివాండ్రకు కష్టములను ఆలకించి సాధ్యమైనంతవరకు వాటిని తొలగించు ప్రయత్నములను నాయకులు చేయవలయునని చెప్పిరి. ఇట్టి సేవకు కార్మిక పరిశ్రమాభివృద్ధిసంఘము అవశ్యమనిరి. పెక్కండ్రు తమ అభిప్రాయములను సభలో వెల్లడించిన పిమ్మట సభ్యులు వీడ్కోలు గైకొనిరి. సభ ముగింపబడెను.

గొప్పవారింటి వివాహము

మైసూరు ప్రజాహిత శాఖలో అసిస్టెంటు, ఇంజనియర్‌గా నున్న శ్రీ యం. ఎల్. నరసింహం బి. ఎ. బి. ఇ గారు తమ ఏకైక పుత్రిక శ్రీమతి శాంతమ్మగారిని, శ్రీ సీతారామ అయ్యంగారి కిచ్చి పాణిగ్రహణ మహోత్సవమును బహదనుడి 4-వ క్రాసులోనున్న తమస్వగృహమునందు అతివైభవముగ జరిపిరించిరి. వరుడు, ఇంజనిరింగ్ పట్టభద్రుడు సుప్రసిద్ధ మైసూరు పుర ప్రముఖులగు శ్రీ ఎస్.ఆర్. శేషాద్రిఅయ్యంగారి పుత్రుడు. ఇతడు కద్దరు తప్ప మరియొక బట్టను ప్రోత్సహింపడు. వివాహములో కూడ, అన్నియూ స్వదేశీవస్తువులనే స్వీకరించు తోడ్పడినవాడు. వధువు ఆంగ్ల కన్నడభాషయందు పూర్ణ విద్యాభ్యాసము గాంచిన పతివ్రతలకము. నేటి పాయంత్రము, వివాహసంగర్భమున గొప్ప తోట విందు జరిగెను. విందుకు ప్రభుత్వోద్యోగులు రప్రముఖులు మున్నగువారు వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించిరి. సంగీతముతో సభ విరమింపబడెను.

గౌ॥ శ్రీనివాసశాస్త్రులవారు

రైటు ఆనరబుల్, శ్రీనివాసశాస్త్రులవారు వేసవికాలమును గడుపుటకు బెంగుళూరు వచ్చియున్నారు. బసవనగుడిలో నున్న తమ స్వంత భవనమునందు బస గావించియున్నారు జూన్ నెలాఖరువరకు యిచ్చటనే నివసించుదు రని తెలియుచున్నది.

మైసూరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రత్యేక పనిమీదుగ సిమ్లానగరమునకు వెళ్లుచున్న శ్రీ న్యాయపతి మాధవరావుగారి స్థానమునకు బెంగుళూరుజిల్లా కమీషనరగు శ్రీ కె. వి. అనంతరామంగారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమింపబడి రని తెలియుచున్నది.

కీ॥ శే॥ ప్రెసిడెంటు డూమార్ గారు

పారిస్‌లో మరణించిన ప్రెసిడెంటు డూమార్ గారికి సంతాపమును చెలిబుచ్చుటకు నిన్న ప్రభుత్వ పతాకము దివాను ఆఫీసుమీద పగలంతా ఎగురుచుండెను.

బెంగుళూరు మునిసిపాలిటి

జేనిడ్ సక్ కమిటి స్వాగతమునకు వినియోగించిన సొమ్ముపై చర్చ

బెంగుళూరు, మే 16:—

బెంగుళూరు పురపాలకసంఘపు సాధారణసభ, సభాభవనమునందు నిన్న మధ్యాహ్నము 12 గంటలకు జరిగెను. అధ్యక్షులగు శ్రీ పామిడి సుబ్బరామశెట్టిగారు తమ స్వంతపనిలో నున్నందున అధికసంఖ్యాకుల సమ్మతిపై శ్రీ బండింగనపలి కె. గరుడాచార్యులవారు, అధ్యక్షతను వహించిరి.

ప్రప్రథమమున మ్యూనిసిపాలిటివారు గతఫిబ్రవరి మాసములో జేనిడ్ సక్ కమిటిసభ్యుల స్వాగతార్థము వినియోగించిన 58/-రూపాయలపై చర్చ ప్రారంభించిరి. జనవరి అంత్యములో కమీషనరుగారు మార్కెట్టు పరిసరములో ప్రత్యేక పందిరి నిర్మాణమునకు పురపాలకసంఘమువారి సమ్మతి లేకనే 58 రూపాయలు వెచ్చించిరనియు, ఇందుకుగాను, ప్రస్తుతము వినియోగింపబడిన సొమ్ముకు కౌన్సిలువారి సాంక్షను అగత్యమని అధ్యక్షులు చెప్పిరి. అంతట శ్రీ బేలూరు శ్రీనివాసఅయ్యంగారులవారు లేచి పై వ్యయమును సంఘమువారు సమ్మతింపవలెనని సలహా నొసంగిరి.

శ్రీ బి. ఎల్. బైయణ్ణగారు, శ్రీ శ్రీనివాసఅయ్యంగారులవారి సలహాను బలపరుచుచు పై వినియోగమునకు కౌన్సిల్ వారి సమ్మతి అత్యవసరమని దెల్పిరి.

శ్రీ ఎం. సి. సోమశేఖరరావుగారు, కమీషనర్ గారి వైఖరిని దీర్ఘముగా ఖండించుచు, జేనిడ్ సక్ కమిటి సభ్యులకు స్వాగతమొసగి తద్వారా సభవారి అనుమతి లేకనే సొమ్మును వ్యయపరచుటయు అన్యాయమనియు, శాస్త్రవిరుద్ధమనియూ, అందుచేత వినియోగించిన సొమ్మును కాంక్షన్ చేయకూడదని చెప్పిరి.

వీరి అభిప్రాయములను శ్రీయుతులు భాష్యం, వెంకటరంగం, నరసింగరావుగార్లు నిరసనభావములతో ఆమోదించిరి.

శ్రీ ఎస్.కె. వెంకటరంగంగారు మాట్లాడుచు మ్యూనిసిపాలిటివారొనర్చిన స్వాగతము, సెక్కుమంచి సభ్యులకు తెలియ దనియు, ఇట్టి అశాస్త్రీయ ప్రవర్తనలు, స్థానికసంస్థల తత్వము [illegible] సొమ్ము కూడా [illegible] యిచ్చుటకు చెప్పిరి.

శ్రీ కె. టి. భాష్యంగారు ప్రసంగించుచు మ్యూనిసిపల్ రెవ్యులేషన్ క్రింద కమీషనర్‌గారొనర్చు కార్యమునకు సభవారి అనుమతి అవశ్యకమని దెల్పిరి. చివరకు ఓటుకు పెట్టగా శ్రీ బేలూరుగారి సలహా నెగ్గెను.

సర్ పుట్టణ్ణశెట్టిగారి పురమందిరము

బెంగుళూరులో గొప్పపురమందిర నిర్మాణమునకు రాజసభాభూషణ దివాన్ బహదూర్ సర్ కె. పి. పుట్టణ్ణశెట్టిగా రొసగిన 75,000 రూపాయల ద్రవ్యసహాయముతోపాటు పురపాలక సంఘమువారి విరాళమునూడ అవసరమని ప్రభుత్వవారి కోరికపై చర్చ గావింపబడెను.

శ్రీ బేలూరు శ్రీనివాస అయ్యంగారలవారు పై భవన నిర్మాణమునకు బెంగుళూరు మ్యూనిసిపాలిటివారు 25,000 రూపాయల ద్రవ్యసహాయము నొసంగవలెనని సలహానిచ్చిరి.

శ్రీ మహమ్మద్దు హుసేను సాహెబుగారు బలపరిచిరి.

శ్రీ సి. యస్. నరసింగరావుగారు వ్యతిరేకించుచు పురపాలకసంఘములో ఆర్థికపరిస్థితి బాగుగలేదనియూ, మ్యూనిసిపల్ భవనమునకు 1,75,000 రూపాయలు వ్యయమగునని యూ అందుచే 25,000 రూపాయల విరాళము కష్టసాధ్య మని చెప్పిరి.

శ్రీ ఎస్ కె వెంకటరంగంగారు యీక్రింది తీర్మానము నుపపాదించిరి "ప్రస్తుతము సమ్మతించిన మ్యూనిసిపల్ భవనవిర్మాణముతోపాటు మరియొక లక్షరూపాయలును వెచ్చించి పురభవనము, మ్యూనిసిపల్ భవనము ఒక ప్రదేశములోనే ఉండవలనని సూచించిరి.

నేటి తీర్మానముపై చర్చజరిగి తుదకు శ్రీ బేలూరుగారి సలహా అధికసంఖ్యాకులచే ఆమోదింపబడెను.

అంతట సభ ఆపుదల చేయబడెను.

శ్రీమతి పెద్దాడ కామేశ్వరమ్మగారి ఆరోగ్యము

ప్రస్తుతము మైసూరు కృష్ణరాజమ్మణ్ణి క్షయరోగ విశ్రాంతాలయమునందున్న రాజమహేంద్రవరపు కాంగ్రెసుప్రచారకు లగు శ్రీమతి పెద్దాడ కామేశ్వరమ్మగారు ఆరోగ్యముగా నున్నారని వ్రాయుట కెంతయు సంతసించుచున్నాను. వీరిని నేడు సందర్శించుభాగ్యము లభించినది. ఇంకను నీరసంగా నున్నారు. డాక్టరుగారిని విచారింపగా శ్రీమతిగారికి విశ్రాంతి అగత్యమనియు, అక్టోబర్ మాసమువరకు విశ్రాంతి పొందవలెనని చెప్పిరి.

వీరితోపాటు విశ్రాంతి గైకొనుచున్న డాక్టరు చెలికాని రామారావుగారు కొంత చిక్కినట్లు కనబడిరి. నీరసము తగ్గలేదు. త్వరలో వ్యాధి నిమ్మళించునని చికిత్సాలయపు అధికారి అభిప్రాయపడుచున్నారు.

నేషనల్ ఇన్‌స్యూరన్సు కంపెనీ, లిమిటెడ్

నేషనల్ ఇన్‌స్యూరన్సు బిల్డింగు

7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా

(స్థాపితము 1906)

జీవితమును భీమా చేసికొనుట శాశ్వత పెట్టుబడి యగును. స్టాకులు, బాండ్లు-వీటి ఆస్థిరత్వముతో సంబంధమే లేదు.

ఇందులో దేనికైన భీమాచేసికొనుడు మూడు కృద్దాష్యమున భుక్తికి : కనూ రాశి వరకట్న పుత్రుని విద్యాభివృద్ధికి : కుటుంబ పోషణకు ప్రీమియములు చాలతక్కువ-పద్ధతులు సరళమైనవి

భారతీయులచేతనే పాలింపబడెడు

బలపంపన్నమైన కంపెనీ

ఆస్తి మొత్తం : రు. 1,72,00,000 కు పైగా

చెల్లింపబడిన క్లెయిములు మొత్తం : ,, 86,00,000

తృప్తికరమైన బోనసుల నిచ్చుటకు నిశ్చయింపబడినది

ఏజెన్సీ మరతులను తెలిసికొనుడు. దానివలన మీకు లాభము కలుగును.

ఎం. కె. రామారావు,

చీఫ్ ఆర్గనైజరు, బెంగుళూరు సిటీ,

లేక

టి. అనంతాచారి, బి. ఏ.

బ్రాంచి సెక్రటరీ,

113, ఆర్మీనియన్ వీధి, జి. టి. మద్రాసు.

ఆర్. జి. దాస్ అండ్ కో., మేనేజర్లు.

అగ్నివలనను ఆకస్మికముగను, కలిగెడు ప్రమాదములకు

నేషనల్ ఫైర్ అండ్ జనరల్ అన్‌స్యూరన్సు కంపెనీ లిమిటెడ్

నేషనల్ ఇన్‌స్యూరన్సు బిల్డింగ్స్—

7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా

టి. అనంతాచారి బి. ఏ.

బ్రాంచి సెక్రటరీ,

113, ఆర్మీనియన్ వీధి, జి. టి. మద్రాసు.

ఆర్. జి. దాస్ అండ్ కో., మేనేజరు.

జయభేరి

మహౌషధ మెరుగని పూర్వకాలమునందు పైర్యుల కోరిక ఫలించిన దని పేరుబడ్డ గొప్పధరలకు కొన నలవాటు పడ్డ నుండమతు లింకను అరుదుగ గలరు. అనేకుపీహుచలము జయభేరి త్రిశాసు మన్న మాపసంతకునుమాకరము తు 1 కి రు 10 లం. కేట్లాగు పుచికం.

శ్రీరనముద్రం ఆయుర్వేద ఫార్మసీ,

గుమ్మలూరు (వయా) పొలకొల్లు,

పశ్చిమగోదావరిజిల్లా,

గోసంరక్షణము

వల్లూరి సూర్యనారాయణరావుగారికి సమాధానము

"గోరక్షణపథము" అను శీర్షికలో వల్లూరి సూర్యనారాయణరావుగారు మేనెల 16 వ తేది సోమవారము ఆంధ్రపత్రికలో నొక వ్యాసము వ్రాసినారు. దానిని నే జదివినంతకు హిందువుల కెపుడు గోవునెడగల పూజ్యభావమును చెడగొట్టుటయే వారి యుద్దేశ్యముగా దోచెను. ఇది అఖిలవ్యాపకము కాదను నభిప్రాయము గలవాడ ననుటచే నేను యథామతి సమాధానము వ్రాయుచున్నాడను.

(1) గోసంరక్షణమునకు కారణము జీవహింస చేయరాదను భావమే యగుచో గాడిద, గుర్రము, లొట్టిపిట్టలుగూడ పశువులే కదా, వాటి నెందులకు సంరక్షింపరాదని సూర్యనారాయణరావుగారి ప్రశ్న. సంరక్షింపరాదని హిందువులు వాకొనలేదని సమాధానము.

2. స్వప్రయోజనకారి యని గోవును సంరక్షింపవలయునో, అట్లె స్వప్రయోజనకారులైన గాడిద, గుఱ్ఱము, లొట్టిపిట్టలు గలవుగదా, వాటి నెందులకు సంరక్షింపరాదని మరొక ప్రశ్న. స్వప్రయోజనకారులైన జంతువులను సంరక్షింపవలెనని ప్రత్యేకముగా నాదేశింప నవసరము లేదు. మానవు డబోధితముగనే స్వార్థపరుడు.

3. కాగా సూర్యనారాయణరావుగారి ముఖ్యమైన ఆక్షేపణ, గోవున కెందులకై ప్రత్యేక పూజ్యత యుండవలెనని గాబోలు. దీనికి పై వితర్కమంతయు ననవసరము. ఒక జంతువుగాని, ఒకవృక్షముగాని, ఒకస్థలముగాని మఱొక జంతువుకన్న, వృక్షముకన్న, స్థలముకన్న నెందులకు పవిత్రతగలిగి యుండవలెనని యడిగినచో, వారి సందేహము స్పష్టముగా నుండెడిది. పవిత్రత ఆరోగ్యము ఆరోపించునది హృదయము. హృదయము సాంప్రదాయబద్ధము. సాంప్రదాయము చరిత్రజన్యము. చరిత్ర విస్మృతము గావచ్చును. పురాణము అసంబద్ధము గావచ్చును. కాని సాంప్రదాయము నిలుచును.

అన్ని స్థలములను పుణ్యావాసములు, అన్ని జంతువులను ఈశ్వరోద్రేకితములు, అన్ని వృక్షములను పవిత్రనాదరణీయములని హృదయస్థము జీవితబద్ధము జేసికొనువారు అరుదు. అట్టివారి కొక ప్రణామము, సామాన్యులకు భేదబుద్ధి మెండు. ఒకదినమునకు మఱొకదినమునకు భేదము లేకున్నను, వారికి పండుగలు కలయును. ఒక జంతువునకు మఱొక జంతువునకు ఆత్మభేదము లేకున్నను, వారిబుద్ధికి దైహికభేదము దోచును. తులసికిని పల్లేరుమొక్కకును జీవమున్నను, వారికి తులసియే పూజ్యము. దీనికి కారణము మానవప్రకృతిలోనే గలదు. హిందువుల కొక్కరికి బట్టిన చాదస్తము గాదు. రెండుకొయ్యలను అడ్డముగా బెట్టి క్రైస్తవులు దేనికి పూజించవలెను? మసీదునకే బోయి మహమ్మదీయులేల ప్రార్థింపవలెను? ప్రత్యేకముగా నొకదానియందు పూజ్యతనారోపించి, దానిని సమాశ్రయించుటయెల్ల మానవులకు స్వాభావికము.

హిందువులు జంతురాశిలో గోవును ప్రత్యేకించుటలో గాని, పట్టణములలో కాశిని ప్రత్యేకించుటలో గాని వృక్షములలో తులసిని ప్రత్యేకించుటలో గాని ఆశ్చర్యములేదు. ఉదాహరణమాత్రముగా నేను పైజంతు స్థల వృక్షముల వ్యక్తీకరించితిని. ప్రత్యేకించుటకు చారిత్రకమైన కారణ ముండకపోలేదు. వేదకాలమునాటి ఆర్యులకు గోవు సర్వవిధముల పోషకురాలై యుండెనని సూర్యనారాయణరావుగారే చెప్పియున్నారు. ఇదియే గాదు దీనిపూజ్యతకు కారణము. భగవానుడు శ్రీకృష్ణుడు గోపులకాపరియై యుండెను. శ్రీకృష్ణుడు భగవానుడు కాడు, అవతారము లొకవిధ్యుని సూర్యనారాయణరావుగా రందురేమో! దానిని తర్కించుట కిది యదను గాదు. కాని హిందువులందరు సామాన్యముగా కృష్ణుని పరమాత్మయనియే విశ్వసించుచున్నారు. అట్టివారి విషయమే ప్రస్తుతవాదపందర్భము. వారి నమ్మకమును బట్టియే వారి ఆచారమును విచారింపదగును. గోవిందుని పూజ్యత గోవునకు కొంత సంక్రమించుటలో వింతయేమి?

శ్రీరాములవారికి సాయపడినవని గదా వానరములను హిందువులు హింసింపరు.

అట్లే కృష్ణునికి పంచారభూమియని గదా బృందావనము పూజ్యమైనది, తులసి వెంకన్నను స్త్రీలు పూజించుట, తులసీమహాత్మ్యము నే నిట చెప్పనా లేదు.

అంత యెందులకు, రాణాప్రతాపసింహుడు చిత్తూరును స్వవశమొనర్చుకొను వఱకును పర్ణముపై భోజనమును తృణముపై శయ్యను గల్గియుండునని ప్రతినబట్టుటచే గదా యిప్పటికిని ఉదయపూరు మహారాణా తన బంగారు కంచమక్రింద నొక పర్ణముంచుకొనుట, బంగారు మంచముపై నొక తృణము నుంచుకొనుట.

ఇది ఎంతశోభాయమానమైన హృదయభావము! మానవకోటిని పునీత మొనర్చునట్టిసాంప్రదాయము లేగదా?

ఇంతకు గోవునెడ ప్రత్యేకపూజ్యభావముండుటలో దోసము లేదుగదా. మానవప్రకృతివికసన మెంతేనిగలదని పైన వివరించితిని. ఈ పూజ్యభావము ప్రకాశితమగు టెట్లు? గోవును గుటకాయ స్వాహాచేయుచు దానిని పూజించుచున్నామనుట యొప్పిదముగాదోయదు. అన్నము పరబ్రహ్మస్వరూపమని, పూజనీయమని చెప్పుచు మనము తినుచుండలేదా యనవచ్చును. కాని అన్నము తినుట కాధారమగుటవలననే దానికి పరబ్రహ్మత్వము సిద్ధించినదని సమాధానము. గోవు మహోపకారవస్తువగుటవలనగాదు దానికి పూజ్యత సంక్రమించియుండుట. కృష్ణుడు గోపులకాపరిగాని గోభక్షకుడుగాడు. హిందువులును గోవునుపోషించుట చేతనే శ్రేయమవిధిని నెఱవేర్చుకొనినట్లు తలంచెదరు. ఇందాశ్చర్యము లేదు.

ఇతర జంతువులకును నాటివాటికి కాలక్రమమునను స్థిరపడిన పుణ్యభావనులబట్టి పోషణ గల్గుచునే యున్నది. గోవు యెల్ల ప్రదేశముందుండునది గావున దానికి పూజ్యత మఱింత వ్యాప్తిగాలచినది. హిందువులకు ప్రాధాన్యమైనది.

(4) గోవును మనము పునీతముగా భావించుట వలననే హిందువులకు యవనమ్లేచ్ఛులతో కొట్లాటలు గల్గుచున్నవని సూర్యనారాయణరావుగారు వ్రాసినమాట సంపూర్ణముగాదు. గోవును వధించుట పునీతమని మహమ్మదీయులు విశ్వసించుటగూడ దీనికి కారణమని సూర్యనారాయణరావుగా లెఱుగకపోరు. క్రైస్తవులు గోవును పూజింపరు. భక్షించెదరుగూడ. కాని హిందువులకు క్రైస్తవులకిందునిమిత్తము కొట్లాటలు జరిగినట్లు తోపదు.

(5) గాంధిమహాత్ముని తమవ్యాసములో నొకచోట ప్రస్తావించినారు సూర్యనారాయణరావుగారు. "ముసలి దై కఠినరబాధ ననుభవించుచున్న గుర్రమును చంపుటకు అహింసాధర్మము నాచరించు మహాత్ముడొప్పుకొనెనా" అని. కాని గోరక్షణమును గూర్చి వ్రాయువారయ్యును, సూర్యనారాయణరావుగారు మహాత్ముడు గోరక్షణవాది యని తెలుపలైరి. మహాత్ముడు గుర్రమువిషయమున సమర్థించినది హింసానివారణముగాని హింస గాదు.

(6) ముసలియావులకు గడ్డి వేయుచుండుటవలన వయసువానికి గడ్డి తక్కువై పోవును, పశుగణము తక్కువైపోవునని సూర్యనారాయణరావు గారి భీతి. మనుష్యులలో ముసలివారిని పోషించుచుండుటవలన, వారిచికిత్సకై వ్యయమునకు పాల్పడుట వలన మానవకోటి క్షీణించిపోలేదు. ప్రతి పదిసంవత్సరములకు జనాభా యెక్కువ నూపుచున్నదే కాని క్రిందు ముఖమైనట్లు లేదు.

(7) సూర్యనారాయణరావుగారు సర్వజంతువులను భక్షింపదగినవని తలంచుచో, గోరక్షణపథలకు ప్రతికక్షిగా సర్వభక్షకసభను స్థాపింపవచ్చును. లొట్టిపిట్టలుగూడ పూజనీయములు రక్షణీయములని తలంచుచో లొట్టిపిట్టరక్షణసభ నొకదానిని స్థాపింపవచ్చును. లేక, దేనిని తినగోరువారు దానిని తినెదరు, దేనిని త్యక్తముసేయువారు దానిని త్యక్తము చేసెదరను భావమువారయినచో ఊరకుండవచ్చును.

గు. వెం. సుబ్రహ్మణ్యం.

సాలూరు

బీదలశరణాలయము

ఈ గ్రామంలో మహిళాశిరోమణుల కొందరు ఒకసంఘముగా యేర్పడి గ్రుడ్డివారు మూగవారునాట్టవాగ మొదలను అవాధలకు శరణాలయ మొకటి స్థాపించిరి. దాని వృద్ధిబొందించుటకుగాను శ్రీసాలూరు సమస్థానం దివాన్‌గా రయిన మ-రా-రా-శ్రీ దివాన్ బహదూర్ తిక్కాని బాలాజీరావు నాయుడుగారి అధ్యక్షతక్రింద 10-5-32న పూలభాగ్యంను ఒకసభ సమావేశము యైనను, శ్రీ నాయుడుగారు శ్రీ జమీందారువారితో శిఫార్సుజేసి ఉచితముగా యీ శరణాలయమును గట్టుటకు స్థలము దయచేయించెదమని అభయమిచ్చిరని వినుట కెంతయు సంతసము. ప్రస్తుతము యీ శరణాలయము ఒక చిన్న యింటిలో నెలకొల్పబడెను. దీనిని వృద్ధిబొందించుటకు శ్రీ దివాంజీవారు చాల హెచ్చరిక జేయుచున్నారు. నిత్యము 80 మందినిరు పేదలకు ఒక పూట భోజనపదుపాయము చేయుటకు ఈ పురమహిళా సభాసభ్యురాండ్రు దీక్షబూనియున్నారు. ప్రతివారమును గ్రామములో యుదారహృదయుల గృహములకేగి యథాశక్తిని వారలవల్ల వస్తుసామగ్రి సహాయము పొంది దీనిని పోషింపుచున్నారు. ఇట్టి మహాసత్కార్యము జేయుటయందు ధర్మబుద్ధి గలిగిన యీ పురమహిళాసభాసభ్యురాండ్ర యుద్యమమునకు పురప్రముఖు లందరు దోడ్పడి సహాయముజేసి యీ బీదల శరణాలయమువృద్ధిబొంది శాశ్వతమైన కీర్తివహించులాగున భగవంతుడు ఆశీర్వదించునుగాగ.

కే. వి. రమణయ్య

స్వసంఘ పౌరోహిత్య

స్వకులపండిత సన్మానము-కొల్లూరు

బ్రాహ్మణేతర ప్రముఖులను, కమ్మకుల సంఘోద్ధారకులను నగు మ-రా-రా-శ్రీ సూర్యదేవర రాఘవయ్యచౌదరిగారి పుత్ర వివాహము యీనెల 12 వ తేదీ తెనాలి తాలూకా కొల్లూరు గ్రామములో మ-రా-రా-శ్రీ కాపరినేని అంకినీడు గారి స్వగృహమున మహావైభవముగ జరిగినది. వివాహమహోత్సవమును చూచుటకు చాల మంది విచ్చేసిరి. బ్రాహ్మణ మిత్ర బృందము బ్రాహ్మణేతర నాయకులు స్వసంఘప్రముఖులు పెక్కురు విజయముచేసిరి. వివాహము స్వకుల పౌరోహితులు చేయించిరి. శ్రీరాఘవయ్యచౌదరి గారు నూతన ఫక్కిదొక్కి స్వకులమునందు గల పండిత బృందమును వస్త్రములతో సత్కరించుట విశేషము. వారిచ్చిన వస్త్రముల విలువకంటె వారికి స్వసంఘము యెడగల అవ్యాజానురాగము స్వసంఘము నుద్ధరించుటలెను. పట్టుదల స్వసంఘ గౌరవము నిలుపవలెనను ఆసక్తి యెన్నదగిన విషయములు. నూతన వధూవరులకు ఆయురారోగ్య ఐశ్వర్యములుగలుగు గాక యనియు శ్రీరాఘవయ్యచౌదరిగా రింకను ప్రజాహిత కార్యములందు పాల్గొని దేశమునకును సేవచేయుదురుగాక యనియు ఆశించుచున్నారు.

జం. సాంబయ్య,
దుగ్గిరాల, 16-5-32.



(P. P. B)

మదరాసులో మొహరం ఉత్సవము:—మహమ్మదీయులు రొమ్ము బాదుకొనుట.

(C. N.)

భారతీయ క్రికెటు దళమునకు లండనులో సన్మానము.

శ్రీ రామకృష్ణ గోరక్షణసంఘము, రామచంద్రపురము తూర్పు గోదావరి

ఆంధ్ర మహాజనుల కొక విజ్ఞప్తి

పై సంఘమునకు మహారాజశ్రీ శ్రీ రాజా కాకర్ల పూడి వేంకటకృష్ణంరాజు బహద్దరు జమీందారువారున్ను మహారాజశ్రీ శ్రీ రాజా కాకర్ల పూడి చినవేంకట విజయనరసింహరాజు బహద్దరు వారున్ను రామచంద్రపురములో సుమారు 2000 గజములు విస్తీర్ణముకల స్థలములను ఇరువురును చెరియొకటిగా ఇచ్చియున్నారు. పై దాతలకు సంఘమువారు సదా కృతజ్ఞులు.

సంఘమునకు రామచంద్రపురములో ఒకటియును, ఏతపల్లి లో ఒకటియును గోశాలలున్నవి సుమారు 40 పశువులను పోషించుటకు తగినవసతి ఉన్నది. శిశుగండములు గడచి ఇప్పుడు చిరస్థాయి కాజాలిన సౌకర్యములు ఏర్పరచుకొన్నది.

ఇదివరలో కసాయివాని కబళకు కత్తినుండి సంఘమువారిచే రక్షింపబడిన 30 గోవులకు తక్కినవి సవ్యమయిన సుఖమరణము నొందగా ఇప్పుడు 8 మాత్రమే మిగిలియున్నవి. ఆంధ్రదేశమందలి కర్షక సోదరులను ఇతర మహాజనులను తమకు అక్కరకురాని గోవులను కసాయివాని పాలు చేయక మా సంఘమునకు ఒప్పగించినయెడల ఉచితముగ ఆ గోవులను పోషింతుము. ఆంధ్రమహాజనులు ఈవిధముగను మరి యితర విధములను చేతనయినంతవరకు మా యీ యుద్యమమునకు చేయూత ఒసగెదరు గాక అని ప్రార్థించుచున్నాము.

సి. హెచ్. వెంకట్రామయ్య,
రామచంద్రపురము, 14-5-32.

శ్రీ రామావతారతత్త్వము

ఇది పురాణములయందును శ్రీమద్రామాయణమునందును గల రామచరిత్రమును సంగ్రహించి దానివలనఁ దెలియఁదగిన నీతులను స్మృతులతోడ సంబంధమును జూపుచు వ్రాయఁబడును. రామాయణముం గూర్చిన కుత్సితాక్షేపములకు సమాధానము వ్రాయఁబడును. 400 పుటలు గల సంపుటము 1 కి రు 1-4-0. చందాదారులు కాఁగోరువారుముం దొక్కరూపాయ పంపవలయు. అది కడపటిసంపుటమున సరిపెట్టఁబడును. పోష్టులు 10రూ॥ ఈయవలెను 2 సంపుటములు సిద్ధములు.

జనమంచి, శ్రీశేషాద్రిశర్మ కడప.

అనకాపల్లి - హిందీప్రచారము

గత ఫిబ్రవరిమాసములో హిందీపరీక్షలలో ఉత్తీర్ణులయినస్నాతకులకు ప్రమాణ పత్రములు సమర్పించుటకుగాను 15-5-32 సాయంకాలము 6-30 గంటలకు జార్జిక్లబ్బులో సభజరిగెను. విశాఖపట్నములో గత 5 సంవత్సరములనుండి హిందీ ప్రచారము గావించుచున్న శ్రీ॥ వాఁ॥ భానుమూర్తిగారు అధ్యక్షత వహించి హిందీభాషలో ఒక గంటసేపు గంభీరోపన్యాస మొసగిరి. రాష్ట్రభాషా పరీక్షలో ఆంధ్రరాష్ట్రమునకు ప్రథములుగను మదరాసు రాజధానికి తృతీయులుగ నుత్తీర్ణులయిన డాక్టరు గుర్లపల్లి నారాయణమూర్తిగారు స్నాతకులలో నొకరు డాక్టరు నారాయణమూర్తిగారు తమకు వృత్తికిత్యాగ మిగిలినస్వల్పస్థలమధిని హిందీభాషాప్రచారమునందు వినియోగించుచున్నారు. వీరికి తోడుగా శ్రీయుత కోరుమిల్లి భోగారావుగారును హిందీప్రచారమును వినుగులేక చేయుచున్నారు. ప్రమాణపత్రములు సమర్పించిన పిదప అధ్యక్షులకు సభ్యులకు వందనము లొసంగుచు డాక్టరు నారాయణమూర్తిగారు హిందీలో నుపన్యసించిరి. (ఒకవిలేఖరి)

చెంగల్పట్టు

స్వస్తిశ్రీ యాంగీరస నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి రవివారమున ఆంధ్రవాణీ సేవాసంఘము పరమముగా బ్రాతఃకాలము 6-30ఘంటలకు సమూర్తమున నుచితవిద్యను గరపు నుద్దేశముతోనీ తత్సంఘముయొక్క భవనములో బాలికాపాఠశాల యొందు పరస్పర పూజా పూర్వకముగ సక్రమమున బ్రారంభింపక మాయెను. ప్రథమము నచే వచ్చిన బాలికల సంఖ్య పదునెను. క్రమేణ అధిక సంఖ్యాకు లగుదురని యెంతయు నమ్మినారము.

అదే శుభదినము రేయి 6-30 ఘంటలప్పుడుబీద బాలురకును, ఎదిగిన యువకులకును నుతీయుతగిన తరులకొఱకును తద్వత్ బాలుర పాఠశాలలనొక దానిని ప్రారంభము చేయఁదగినది. ప్రస్తుతము రెండును తృప్తికరముగా బనిచేయుచున్నవని. ఇక యుత్తరోత్తర ఆ పరాత్పరుడు గరుణించి పెంపొందించుగాతయని పునః పునః ప్రార్థించుచున్నారము.

గుత్తి నారాయణప్ప
సంఘ కార్యదర్శి.

కఫహారిచూర్ణము

దగ్గు, ఉబ్బసములకు దివ్యౌషధము
డబ్బి 1-కి 0-8-0 తపాలఖర్చులు ప్రత్యేకము.
అమృతాంజనండిపో, మద్రాసు.

పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారిపై కేసు

పునర్విచారణ

పటిలీపట్నం, మే 16:—

పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారిపై కేసు యీనాడు ఉదయం 7 గంటలకు మొదటి తరగతి మేజిస్ట్రేటు యస్. రాజారావుగారివద్దకు పునర్విచారణకై వచ్చెను. ప్రాసిక్యూషన్ తరపున యిద్దరు సాక్షులు విచారింపబడిరి. మునిసిపల్ నోటీసు బోర్డుపై ముద్దాయి కాంగ్రెసు కరపత్రములను అంటించుచుండగా తాను స్వయముగా చూచినట్లు హెడ్ కానిస్టేబిలుగానున్న సుబ్బారావు తనతో చెప్పెనని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. దీక్షితులుగారు సాక్ష్యమిచ్చిరి. మరియు అట్లు అంటింపబడిన కాగితము నొకదానిని కూడ హెడ్ కానిస్టేబిల్ తనకు యిచ్చెనని యీ విషయ ముద్దాయి అల్లు సోదాచేయగా యింటిలో సైక్లోస్టైల్ చేసిన 198 కాంగ్రెసుకరపత్రములు కానవచ్చెననియు సబ్ ఇన్‌స్పెక్టరుగారు సాక్ష్యమిచ్చిరి.

ముద్దాయి కాంగ్రెసుకాగితమును నోటీసు బోర్డుపై అంటించుచుండగా తాను స్వయముగా చూచెననియు సిమ్మట ఆకాగితమును తాను తీసికొని పర్మిట్ యిన్‌స్పెక్టరుగారికి యిచ్చితి ననియు హెడ్ కానిస్టేబిల్ సాక్ష్యమిచ్చెను.

(ఫ్రీ ప్రెస్)

అపలు బంగారునగలకు (8)
వీరకంసి చబిల్‌దాస్ అండు సన్స్
సీమకమలములు, నగలవర్తకులు,
112, 113 వైబాబజారురోడ్, మద్రాసు.

నెహ్రూనివేదిక

ఆంధ్రానువాదము

ఇట్టి యుత్తమ రాజకీయగ్రంథ మిది వరలో వెలువడియుండలేదు. రాజ్యాంగ విధానమును తెలిసికొనగోరు ప్రతి ఆంధ్రుడును చదివి తీరవలెను.

తపాలా ఖర్చులు ప్రత్యేకము

శైలి సులభము

కొలదిప్రతులుమాత్రమే మిగిలియున్నవి.

వెల 1-0-0 మాత్రమే

మేనేజరు, ఆంధ్రపత్రికాకార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 212, మద్రాసు,

తండ్రుల విధ్యుక్తధర్మము

ప్రతిపురుషుడును, స్త్రీయును, తాము మేజరు కాగానే తన అన్నవస్త్రములకు తనవిూదనే యాధారపడవలెనని వాంఛాదార్ఢ్యము. స్త్రీకిగాని, పురుషునికిగాని వివాహము విచ్ఛేదముగ నుండవలెను. ఇప్పటి మన సంఘస్థితిలో స్త్రీకి చిన్నతనములోనే వివాహము చేయుట నిర్బంధముగ నెంచి, వారికి తొంచెము మిడిమిడిజ్ఞానము కలిగించు విద్యనుమాత్రము నేర్పి ఒక పెనిమిటి స్వాధీనములోనికి పంపగానే వారియెడల, తండ్రి జరిగించవలసిన విధాయకకృత్యములు సెరవేరినవని యెంచుచున్నాము. పెనిమిటి అప్రయోజకుడైగాని, మరి యేయితర కారణములను బట్టిగాని ఆమెకు పిల్లలకు ఆధారము కలుగజేయునపుడు, ఆమె గౌరవజీవనము చేయజాలక యితరులకు ఊడిగము చేసి, తనకును తనమైనకు పిల్లలకును తిండి సంపాదించుకొనవలసివచ్చును. కాబట్టి ఆమె తండ్రిసొమ్ము వ్యయముచేసి అల్లుని కొనుక్కొనుట కంటె, తాను అట్టి క్రయధనమును, తనకొమార్తెకును, ఆమెకు కలుగు సంతానమునకును, ఒక ట్రస్టు దస్తావేజుద్వారా చెందుచుండునట్లు చేసిన బాగుగ నుండును. ఇక కొమార్తె విషయమై వారికి వివాహము చేయవలసినవిధి తండ్రి కెంతమాత్రము లేదు! అతను పోషించగలిగినపుడే వివాహము చేసికొని భర్తయని యనిపించుకొనుట కధికారము కలిగియుండును. తండ్రి, తనకున్నయాస్తినిబట్టి తనకొమారుడు మేజరయ్యేవరకు విద్యాబుద్ధులు గఱపి, ఉద్యోగ మిప్పించుటకు ప్రయత్నించవలెను. అతనికి సారస్వతవిద్యగాని, సాంకేతిక విద్యగాని అలవడి, మంచిపనిలోనికి వెళ్లజాలక పోయినను, అతను చేయగలిగిన పనిలో యుండి జీవించవలసినదే గాని తండ్రిమీద నెన్నడు ఆధారపడకూడదు. తండ్రికూడ తనకొమారుని కేమిచ్చినను, అట్టి ధర్మము, అతనిగౌరవమును, తన గౌరవమును కూడ చెడగొట్టును.

మన దురదృష్టమేమోగాని ధనవంతుడను ప్రతి తండ్రియు తానుకష్టపడి సంపాదించిన ద్రవ్యమును ముద్దగాచేసి తాను చనిపోయినపుడు కొమార్లకిచ్చి చచ్చిపోవలె ననికోరును; కొమారుడు తనంతటతాను బాగుగా సంపాదించుకొనుచున్నను అతనిని తనకంటె ధనవంతునిగ చేయుటకు ప్రయత్నించును. పిల్లవాడు అప్రయోజకుడైన పేరుగ చెప్పనేల? ప్రతి కుటుంబములోను ధనవంతులు దరిద్రులు ప్రయోజకులు మారిమారి పుట్టుచున్నారనియు తా నిచ్చుధనము ఒకటి రెండు పురుషాంతరముల కెక్కువగ ఒక కుటుంబములో నుండ దనియు స్పష్టముగా కన్నులార చూచుచు కూడ తన ధనమును తన ధనవంతులు ప్రయోజకులగు కుమార్లకు నుబీదలగు అప్రయోజకులగు కుమార్లకును యిచ్చి చనిపోవును. వీరుభయులకుకూడ తనకష్టార్జితమును తండ్రి యీయకూడదనియే నా యభిప్రాయము ధనవంతుడు లేక తానంతట తాను సంపాదించుకొని తన కాళ్లమీద తాను నిలవగలిగినకొమారునికి బొత్తిగా యీయ నక్కరలేదు. బీదవాడై అప్రయోజకుడైన కుమారునికి వివాహమే కాకూడదు గనుక అతని పొట్టకు కావలసిన సంపాదనము, యేచిన్న యుద్యోగము లేక కూలిపని వలనైనను అర్జించుకొనవలసినదే. గాని తన తండ్రివలె పై అంతస్థులో నుండుట కర్హుడుకాడు. మనకు చిన్నతనమునుండి తండ్రి తనవిద్యకొరకు చేసిన సౌకర్యములను తన తెలివితేటలను చేతనేమి, తన దుర్వ్యసనత వలన నేమి పోగొట్టు కొన్నపుడు, దానిఫలమును తా ననుభవించె వలెనే గాని, తండ్రిని గాని, మరియొకరిని గాని మభ్యపెట్టి జీవించుట తగదు. ధనవంతుడగు తండ్రి తనకన్న కొమార్లు కొమార్తెల యెడల పెంచిపెట్టిన విధ్యుక్త కార్యములనుమాత్రము నడపి తన ధనవంతుడు తన బీద సోదరులకు వృత్తులు కల్పించుటయందే, వినియోగించవలెను. ఇది యెన్నడు ఉచితధర్మముగా పరిగణింపబడకూడదు. వీధిలో పోవుచున్న బిచ్చగాని కూడ ఉచితముగ దర్మముచేయకూడదు. వానికి పని కల్పించి ధర్మమును చేయవలసి యుండుము. అట్టి పనులను కల్పించుట కేరి సారస్వత, సాంకేతిక విద్యాశాలలు బాలురకు యెల్ల యెడలను యేర్పరచవలయును వానిలో చదువుకొని, పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి పనులు కల్పించుటకును అనుప్రతుల యంత్రశాలలు, కోర్టులు, పాఠశాలలు, దేవునిసొత్తు పౌరోహిత్యములు నేత మొదలగు చేతపనులను, వివిధకళలను నేర్చినవారికి వృత్తుల నొసగు సంస్థానములకును ఈ ధనవంతులు తండ్రులు తమ సంపాదనను ఖర్చు పెట్టవలెను. ఇది న్యాయమైన ధర్మమని యనిపించుకొనును. ఈ నగరములో నేను కన్నులార చూచిన యుదాహరణ నిచ్చుచున్నాను. ఘనశస్త్రవైద్యుడగు డాక్టరు రంగాచార్యులుగారు తన స్వార్జితముతో గొప్ప వైద్యశాల నేర్పరచి వందలాది జీతము లిచ్చి పురుష స్త్రీ వైద్యులను అనేకమంది పనివాండ్రకు జీవనము కల్పించుచున్నాడు. వీరి జీవనమంతయు ఆయనయొక్క తెలివి తేటలమీదనే గదా యాధారపడియున్నది. ఆయనకు పిల్లలు లేకపోయినను ఉన్నను తాను అన్నివిధములుగ సౌఖ్యము ననుభవించుచు అనేకమందికి జీవనాధారము కల్పించి ప్రజలకు బాధోపశమనముచేసి వారికలవన వచ్చుధనమంతయు ప్రజలకే వినియోగించుచున్నాడు. ఇదియే నిజమగు ధర్మము. ఇట్టిదియే నిజమైన పరోపకారము ధనహీను డేమి చేయగలడు? ధనవంతుడే తన విధ్యుక్త కార్యములకు తన బీద సోదరుల యెడల తన ధనమును వినియోగించవలెను.

వల్లూరి సూర్యనారాయణరావు.

Printed and Published by C. Seshagiri Rao B.A., at Andhra Patrika Power Press, 6 & 7, Thambu Chetty Street, Madras—Editor C. Seshagiri Rao, B.A.